ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-1-2023 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 357, పేజీలు : 10+4 వెల : 6.50

వేయర్ ఎన్నికపై సుప్రీం కోర్టుకు ఆప్ 5లో

ఛత్తీస్‌గఢ్‌లో నిరుద్యోగులకు భృతి



గురువారం న్యూఢిల్లీలో జరిగిన గణతంత్రవేడుకల్లో పాల్గొన్న ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్ ఫతా అల్ సిసి, రాష్ట్రపతి దౌప్రది ముర్ము, ప్రధాని మోడీ, రక్షణమంత్రి రాజన్‌నాథ్ సింగ్ తదితరులు

## కర్తవ్యపథ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు 2లో

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

వేడుకల్లో పాల్గొన్న ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్‌ఫతా, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, పలువురు కేంద్ర మంత్రులు

# అభివృద్ధి బాటలో గ్రామాలు

రాష్ట్రంలో గ్రామీణ స్వరాజ్యం అమలు

వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా రూ.1.82లక్షల కోట్లు పంపిణీ

అమ్మఒడి ఖాతాల్లో రూ.19,617కోట్లు

విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యం

ఆరోగ్యశ్రీ సేవలు విస్తృతం

గణతంత్ర వేడుకల్లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

గృహ నిర్మాణం, పాఠశాల విద్య, సచివాలయ శకటాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు



గురువారు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ హరిచందన్

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కేవలం 43 నెలల వ్యవధిలో గ్రామీణ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చామని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ స్పష్టం చేసారు.గ్రామాలన్ని అభ్యున్నతి బాటలో నడుస్తున్నాయన్నారు.తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధించిందన్నారు. అన్ని రంగాల్లో సంక్షేమం సమతుల్యంగా అభివృద్ధి చెందుతుందన్నారు.సమగ్ర భూమి సంరక్షణ సర్వే మంచి ఫలితాలను ఇస్తోందన్నారు.పారదర్శక పాలనా విధానాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వచ్చిన సంక్షేమ ఫలాల ఫలితాలు పేద ప్రజలతో పాటు అందరికి అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులకు ఉందన్నారు.ప్రతి ఒక్క లబ్దిదారుడు సంక్షేమపథకాలు అందుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రం అన్ని వర్గాలు అభివృద్ధికి కార్యాచరణను చేపట్టిందన్నారు. గడప,గడపకు కార్యక్రమం ద్వారా నవరత్నాలు అమలు తీరు నేరుగా పర్య వేక్షిస్తున్నామన్నారు.ప్రతి ఒక్కరికి లబ్దిని కల్పిస్తున్నామన్నారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన వాగ్దానాలన్నింటిలో 95శాతం అమలు చేసింది.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో అభివృద్ధి సుస్థిరంగా జరుగుతుందన్నారు,రాష్ట్ర వ్యవసాయరంగంలో దేశంలోనే అ గ్రగామిగా నిలిచిందన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో భారత 74వ గణతంత్ర ఉత్స వాలను రాష్ట్రప్రభుత్వం అత్యంత వేడుకగా నిర్వ హించింది. ఈ కార్యక్రమాలకు ముందస్తుగా హాజరైన సీఎం జగన్‌కు ≫2



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేస్తున్న జనసేనాని పవన్

## వేర్పాటువాదం తీసుకువస్తే నాకంటే తీవ్రవాదిని చూడరు:పవన్

జాతీయ పతాకావిష్కరణ అనంతరం కార్యకర్తలతో సమావేశం

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ దురుద్దేశ్యంతో రాష్ట్రాన్ని విడగొట్టాలని చూస్తే నాకంటే తీవ్రవాదిని మీరు చూసి ఉండరని జనసేనాని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పదవులు కాపాడుకోవడం కోసం రాష్ట్రాన్ని ముక్కలు చేయడానికి ప్రయత్నిస్తే తోలుతీసి విరగ్గొడతానని అన్నారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని పవన్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆవేశంగా మాట్లా ≫2




## భారత్ బయోటెక్ చుక్కల మందు ఇన్‌కొవాక్ విడుదల

**న్యూఢిల్లీ, జనవరి 26:** కొవిడ్ నివారణకు భారత్ బయోటెక్ తయారు చేసిన నాసికా టీకా ఇన్‌కొవాక్‌ను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, కేంద్ర శాస్త్రసాంకేతికశాఖ మంత్రి జితేంద్రసింగ్ గురువారం అధికారికంగా విడుదల చేశారు. ముక్కుద్వారా వేసే ఈ చుక్కల మందును వాషింగ్టన్ యూనివర్సిటీ ≫2

## 'యువగళం' విజయవంతం కావాలి

తిరుమలేశుని ప్రార్థించిన నారా లోకేశ్

సాంప్రదాయ దుస్తుల్లో స్వామివారి దర్శనం



గురువారం ఆలయ క్యూలైన్‌లో వస్తున్న లోకేశ్

**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులను అధ్యయం చేస్తూ, రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా చేపడుతున్న 'యువగళం' పాదయాత్ర విజయవంతం కావాలని ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు టిడిపి జాతీయకార్యదర్శి, ఎమ్మెల్సీ నారా లోకేశ్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం చిత్తూరు జిల్లాలో కుప్పం నియోజకవర్గం నుంచి మొదలయ్యే ఈ పాదయాత్ర 400 రోజులు 4వేల కిలోమీటర్లు సాగుతుందన్నారు. ఈ పాదయాత్ర ప్రారంభానికి ముందు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నాన న్నారు. గురువారం ఉదయం తెలుగుదేశంపార్టీ నాయకులు చిన్న రాజప్ప, బిటెక్ రవి, అనగాని ≫2











గురువారం విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రత్యేక శకటంలో పర్యటిస్తున్న హరిచందన్, గవర్నర్‌కు స్వాగతం చెబుతున్న సీఎం జగన్, ప్రసంగ పాఠాన్ని శ్రద్ధగా చదువుతున్న సీఎం జగన్

# అభివృద్ధి బాటలో గ్రామాలు

>> అధికార యంత్రాంగం ఘనస్వాగతం పలికింది. తరువాత రాజ్‌భవన్ నుంచి నేరుగా ఉత్సవ ప్రాంగణానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు సీఎం జగన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కెవి రాజేంద్రనాథ్, ఇతర ఉన్నతాధికారులు రేవు ముత్యాలరాజు, శంకర బాత్రాబాగి, జిల్లా కలెక్టరు ఢిల్లీరావు. విజయవాడ పోలీసు కమీషనర్ కాంతి రాణా తాతా. ప్రోటో కాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యరెడ్డి పలువురు మంత్రులు, ఇతర ప్రముఖులతో కలిసి ఘన స్వాగతం పలికి గణతంత్ర ఉత్సవ వేదికపైకి తీసుకుని వచ్చారు. గవర్నర్ బిశ్వభూషణ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్ని భారత జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆయనకు సహకారంగా నిలిచారు. ముఖ్యమంత్రి జగన్‌తో సహా జాతీయపతకానికి వందనం తెలిపారు. జాతీయ గీతాలాపన చేసారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఉత్సవాలు జరిగే మైదానంలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన శకటాల ప్రదర్శన జరిగింది. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, విద్యా రంగం, సాంఘిక సంక్షేమం, వైద్యఆరోగ్యశాఖ, కోవిడ్ నియంత్రణ, గృహనిర్మాణం, నవరత్నాలు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ, గ్రామ/ వార్డుసచివాలయ వ్యవస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన, మహిళా, శిశు సంక్షేమశాఖ, పరిశ్రమలు, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, గృహనిర్మాణ శాఖ, సమృద్ధికర వనరులు, పరిశ్రమల అభివృద్ధికి చోదకాలు, అటవిశాఖ, సత్ఫలితాలను ఇస్తున్న పలు అభివృద్ధి అంశాలతో కూడిన వివిధశాఖలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. ప్రత్యేక పుష్పాలంకృత వాహనంలో గవర్నర్ ప్రత్యేక వాహనంలో పోలీసు పెరెడ్‌ను పరిశీలించారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఉద్దేశించి గవర్నర్ బిశ్వభూషణ్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో నవరత్నాలు ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికి అందుతున్నాయన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నేరవేరుస్తున్నామన్నారు. డీబీటీ ద్వారా ఇప్పటి వరకు రూ.1.82లక్షల కోట్లుకు ప్రభుత్వం పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. ఇప్పటి వరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు, రూ.3,177 కోట్ల వ్యయంతో నాలుగు ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం చేపట్టిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది మా సిద్ధాంతమనా న్నరు. ఆ లక్ష్యంతోనే ప్రభుత్వం కొందరు ఉద్దేశపూర్వకంగా సున్నిత పరిస్థితులను సృష్టించినప్పుడు, తక్షణం స్పందించి పరిస్థితులను చక్కదిద్దుతున్నామనా న్నరు. రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లులేని వారి కోసం ఇళ్ళ పట్టాల కార్యక్రమం 31లక్షల మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేసామన్నారు. మొదటి విడుతలో15లక్షలకుపైగా ఇళ్ళు నిర్మించి ఇస్తామన్నారు. రెండో దశలో పేదలకు ఇళ్ళు అందించే కార్యక్రమాలు పూర్తి చేస్తామనా న్నరు. ప్రతి నెలా ఒకటో తేదినే అరువ్వాలందరికి పెన్షన్లు అందిస్తున్నామన్నారు. పేదలకు ఇళ్ళపథకంలో భాగంగా రూ.28,084 కోట్లను ఇళ్ళ నిర్మాణం కోసం వెచ్చించామన్నారు, రూ.23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.లక్ష కోట్లకుపైగా 7కోట్ల మందికి పైగా అందించామర్నారు. విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. విద్యను భవిష్యత్తుకు పాస్‌పోర్టుగా ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇప్పటి వరకు రూ.34,619 కోట్లు వ్యయం చేసిందన్నారు. మనబడి నాడు, నేడు కింద కొత్తగా పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్యను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించామన్నారు.

రాష్ట్రం పెట్టుబడిదారులకు, పర్యాటకులకు అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా ఉండబోతుందన్నారు. భారత రాజ్యాంగకర్త డా.బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం విజయవాడ నగరం నడిబొడ్డున ఏర్పాటు కాబోతుందన్నారు. ఇక్కడ వారి స్మారక ఉద్యానం కుడా వస్తుందన్నారు. రాష్ట్రంలో వివిధ వర్గాల సంక్షేమానికి అమలు చేస్తున్న వైఎస్‌ఆర్ రైతు భరోసా, జగనన్న గోరు ముద్ద, విద్యాకానుక, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, పెన్షన్‌కానుక, కంటివెలుగు, నాడు, నేడు, వైఎస్సార్ చేయూత, ఆసరా, మత్స్యకార భరోసా, వైఎస్సార్ బీమా. జగనన్నతోడు తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరును వివరించారు. గామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు. ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రాష్ట్రం నిలుస్తోందన్నారు. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా సుమారు 46లక్షమందికిపైగా తల్లులకు ప్రయోజనం కలిగించామన్నారు, తద్వారా వారి బిడ్డలు మధ్యలో చదువు నిలిపివేయకుండా ఆయా బిడ్డల అమ్మలు చర్యలు తీసుకుంటారని భావిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో నూరుశాతం సాక్షరతను సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా1 నుంచి ఇంటరు చదువుకునే విద్యార్థులున్న తల్లులకు ఏడాది రూ.15వేల చొప్పున రూ.19,617కోట్లు నేరుగా అమ్మఒడి ఖాతాల్లో వేసామన్నారు. మనబడి., నాడు, నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు, 471 జూనియర్ కళాశాలలు, 151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లువివరించారు. సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి, 55607 అంగన్‌వాడీల అభివృద్ధికి మూడు విడుతల్లో రూ.17,805 కోట్లు కేటాయించామన్నారు. జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు రూ.3700లు ఖరీదు చేసే విద్యాక్విట్‌ను ఇస్తున్నామన్నారు. రైతు భరోసా కార్యక్రమం కింద గతంలో ఎన్నడులేని రీతిలో రైతులకు ఏడాదికి రూ.13,500లు పెట్టుబడి సహాయంగా అందజేయడంతో పాటుగా, ఈ వసతిని కౌలు రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. జలయజ్ఞం కార్యక్రమంలో ద్వారా పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామన్నారు. 7.2లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తామన్నారుభావనపురం, మచిలీపట్టణం, రామయపట్టణం పోర్టుల నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానున్నదని తెలిపారు. స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంచలనాత్మక దిశ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. ఈ చట్టపరిధిలో చోటు చేసుకునే నేరాలను 21రోజుల లోపు విచారించి, దర్యాప్తు చేసి, శిక్షను విధించడం జరుగుతుందన్నారు. ఇక సామాజిక మాధ్యమాల్లో వచ్చే అశ్లీంశాలపైన కేసుల నమోదవుతాయన్నారు. బాలికలపై జరిగే నేరాల విషయంలోనో పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామన్నారు. విభిన్నజాతులు, భాషలు సంస్కృతులు కలిగిన 1.3బిలియనుల మందిని ఐక్యంగా నిలిపిందన్నారు. పటిష్టమైన రాజ్యాంగం, తనదనుగుణంగా సార్వభౌమం ఏర్పడ్డాయన్నారు. ఇంతటి ఆదర్శనీయ ప్రజస్వామిక దేశమైనందునే భారత్ ప్రపంచదేశాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. ప్రతిమనిషి రాజ్యాంగం కల్పించిన పౌరవిధులను, హక్కులను, స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రయ్జోజనానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. పాలనా, అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వం నిర్మాణాతక చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు. ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రాష్ట్రం నిలుస్తోందన్నారు. వైఎస్సార్ నవశకం ద్వారా వలంటీర్లతో నిజమైన లబ్దిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దేశచరిత్రలోనే ఎక్కడా లేని విధంగా విద్యారంగ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మాతృభాషకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. తెలుగుకు పాఠశాల విద్యలో గుణాత్మకంగా మంచి గుర్తింపును ఇస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య పరిరక్షణకు గ్రామ స్థాయిలో 10,032 వైఎస్సార్ క్లినిక్‌లు ఏర్పాటు చేసిందన్నారు. హైదారాబాద్, బెంగుళూరు, చైన్నయిలోని 138 ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ పథకాన్ని అందిస్తున్నామన్నారు. కోవిడ్ నియంత్రణలో భాగంగా ఇప్పటి వరకు 3.2 కోట్ల నిర్ధారణ పరీక్షలు చేసిందన్నారు. రాష్ట్రంలోనే పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. పడకలు, ఐసీయూ సౌకర్యం, ఆక్సిజన్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు. జనవరి21 నాటికి 100శాతం మొదటి డోస్ వ్యాక్సిన్ పూర్తి అయ్యింది. 15- 18 ఏళ్ళ వయస్సు ఉన్నవారికి 93శాతం హామీలను నెరవేరా ్చమన్నారు. వ్యవసాయరంగంలో అనువ్యా అభివృద్ధి చేసామని, ధాన్యం కొనుగోళ్ళు చేపట్టామని తెలిపారు. భారీగా వైద్య ఆరోగ్య సిబ్బందిని నియమించమన్నారు. 104,108 సంచార వాహనాలను అధికంగా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. పెన్షనుర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. దాదాపు 64లక్షల మందికి పెన్షన్ కానుకను ఇస్తున్నామన్నారు.

గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా పలు రంగాల్లో ప్రతిభావంతులకు, ఉద్యోగులకు, పోలీసులకు, ఇతర శాఖ అధికారులకు గవర్నర్ హరిచందన్ సత్కరించారు. ఈ ఉత్సవాల్లో శాసనమండలి స్పీకరు మోసేరాజు, శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్ ,ఎంపీ బాలశౌరి తదితరులు పాల్గొన్నారు, రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ప్రదర్శించిన శకటాల్లో గృహనిర్మాణశాఖ, పాఠశాల విద్యాశాఖ, సచివాలయశాఖ శకటాలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అజయ్‌జైన్, వైశ్రీలక్ష్మి, ప్రవీణ్ ప్రకాశ్‌లు ఈ బహుమతులు గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు.

విద్యాశాఖ శకటం




# వేర్పాటువాదం తీసుకువస్తే నాకంటే తీవ్రవాదిని చూడరు : పవన్

>> డారు. కులాలను, ప్రాంతాలను విభజించి లబ్దిపొందడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కోనసీమలో కులకుంపట్లు రగల్చుతున్నారని ఆయన అన్నారు. స్వంత మంత్రి విశ్వరూప్ ఇంటిని తగులబెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూశారని ఆయన అన్నారు. తగులబెట్టిన వారిపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి ఇప్పటివరకు కోనసీమలో పర్యటించలేదని, బాధితుడైన విశ్వరూప్‌ను ఎందుకు పరామర్శించలేదని పవన్ ప్రశ్నించారు. ప్రధాన మంత్రిని కలిసినప్పుడు తిరుమల వెంకటేశ్వరుడి విగ్రహాలు ప్రసాదాలు ఇస్తున్నారని. ఈసారి తాను ప్రధానిని కలిసినప్పుడే రాష్ట్రంలో హిందూ దేవాలయాలను కూల్చుతున్న విషయంపై ఫిర్యాదు చేస్తానని అన్నారు. ఒక కులంతోనే పాలన సాగుతుందని అధికార పార్టీకి చెందిన మహిళా నేత ప్రకటిస్తే ముఖ్యమంత్రి ఖండించలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. తన పార్టీలో ఎవరైనా కులాలకు సంబంధించి ప్రకటనలు చేస్తే తాను ఖచ్చితంగా చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. యువతలో మార్పు రావాలని, కులాలకు అతీతంగా ముందుకు వచ్చి పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. తెలంగాణ యువత స్ఫూర్తి ఆంధ్రా యువతలో రావాలని ఆయన అన్నారు. తాను ప్రచారరథం వారాహిని కొనుగోలు చేస్తే ఆంధ్రరాష్ట్రంలో తిరగనివ్వమని ప్రగల్భాలు పలికారని, ఇప్పుడు తాను అదేవాహనంలో పర్యటిస్తున్నానని ఏం చేస్తారో చూస్తానని ఆయన అన్నారు. దమ్ముంటే తనతో పెట్టుకోవాలని అప్పుడే తన తడాఖా చూపిస్తానని అన్నారు. వైసీపీ నాయకుడికి ఉన్నది అణగారిన కులాలపై ఆధిపత్యం, అహంకారం మాత్రమే, ఎస్సీ ఎస్టీ నిధులు మళ్లింపు దీనికి ఉదాహరణ అని పవన్ అన్నారు. యువతకు ఎన్నో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తరువాత వారిని నిలువునా మోసం చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకోసం జనసేన పార్టీ రాజకీయ వ్యూహాలు ఉంటాయని, అవి కేవలం అభివృద్ధికి మాత్రమే పరిమితం అయి ఉంటాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల కోసం జీవితాంతం కూలీగా పనిచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, ముఖ్యమంత్రి కావాలని పార్టీని పెట్టలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మనోహర్, ఇతర నాయకులు. జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# 'యువగళం' విజయవంతం కావాలి

>> సత్యప్రసాద్, రామకృష్ణ, ఎంఎస్‌రాజు, రవిచంద్రయాదవ్, అమిలినేని మధు, అనిత, ఎం. సుగుణమ్మ, నరసింహయాదవ్, వట్టికుంట శంకరనారాయణ, సింగంశెట్టి సుబ్బరామయ్య తదితరులుతో కలసి పట్టుపంచ, తెల్లనిచొక్కా, కండువా ధరించి నారాలోకేశ్ ఆలయం వద్దకు చేరుకున్నారు. వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌ద్వారా సామాన్యభక్తుల తరహాలోనే ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన అనంతరం ఆయన ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సర క్యాలండర్, డైరీలను బహుకరించారు. ఆలయం వెలుపలకు వచ్చిన లోకేశ్ భక్తులకు రెండు చేతులెత్తి దన్నం పెడుతూ అభివాదం చేశారు. అక్కడ నుంచి జిఎంఆర్ విశ్రాంతి గృహం చేరుకున్నారు. కొంతసమయం విశ్రాంతి తీసుకుని తిరుమలలోని కర్నాటకసత్రాల్లో జరిగిన మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు కుమారుడు భరత్ వివాహానికి హాజరయ్యారు. నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో తిరుమల నుంచి కుప్పంకు రోడ్డుమార్గంలో పయనమయ్యారు. పోలీసుయంత్రాంగం తిరుమలలో లోకేశ్ పర్యటనలో సాధారణ భద్రత కల్పించారు. తిరుమలలో లోకేశ్‌కు రాష్ట్రపంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు సింగంశెట్టి సుబ్బరామయ్యశ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు.



**ప్రత్యేక ఆకర్షణగా లోకేష్ చిత్రపటం:** తిరుమల పర్యటనలో భాగంగా యువగళంకు ముందు జాతీయకార్యదర్శి నారాలోకేశ్‌కు తిరుపతి నియోజకవర్గ టిడిపి నాయకులు కార్పొరేటర్ ఆర్‌సి ముని కృష్ణ, సదాశివం, ఊట్లసురేంద్రనాయుడు లోకేశ్ ప్రతిమతో అర్టుచేసిన పటాన్ని బహుకరించారు. ఇది ఆయనను ఎంతగానో ఆకట్టుకుంది.

# భారత్ బయోటెక్ చుక్కలమందు ఇన్‌కొవాక్ విడుదల

>> సెయింట్ లూయిస్ సహకారంతో భారత్ బయోటెక్ అభివృద్ధి చేసింది. కరోనాకు ఇది ప్రపంచంలోనే తొలి నాసికా టీకా. 18 ఏళ్ల దాటిన వారికి దీన్ని రెండు ప్రాథమిక డోసులుగా, బూస్టర్ డోసుగాను వినియోగించవచ్చు. ఈ కార్యక్రమంలో భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్ల, సంస్థ జాయింట్ ఎండి సుచిత్ర ఎల్ల, సంస్థ జాయింట్ ఎండి సుచిత్ర ఎల్ల తదితరులు పాల్గొన్నారు. ఇన్‌కొవాక్ ఇప్పటికే కొవిన్ పోర్టల్‌లో అందుబాటులోకి వచ్చింది. ప్రైవేట్‌కు ఒక డోసు ధర రూ.800 కాగా, ప్రభుత్వాలకు రూ.325కు అందించనున్నట్లు భారత్ బయోటెక్ ఇటీవల వెల్లడించింది. ఈ వారం నుంచే ఈ టీకా మార్కెట్లో అందుబాటులోకి వస్తుందని తెలిపింది. ఇన్‌కొవాక్ వల్ల టీకా ఇవ్వడం, రవాణా, నిల్వ ఎంతో సులువవుతుంది. ఈ టీకాను అధికంగా ఉత్పత్తి చేసే అవకాశమూ ఉంటుంది. తద్వారా మహమ్మారిపై పోరాటానికి మరొక పదునైన అస్త్రం లభించినట్లయింది అని డాక్టర్ కృష్ణ ఎల్ల గత వెల్లడించిన విషయం తెలిసిందే.



ఇన్‌కొవాక్ చుక్కల మందును విడుదల చేస్తున్న కేంద్రమంత్రులు మన్సుక్ మాండవీయ, జితేంద్ర, సంస్థ చైర్మన్ కృష్ణా ఎల్లా, జెఎండి సుచిత్ర ఎల్లా

# కర్తవ్యపథ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** దేశ రాజధాని ఢిల్లీలో 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో మొదటిసారి నిర్వహించిన ఈ వేడుకల్లో జాతీయ పతాకాన్ని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆవిష్కరించారు. సైనిక దళాల నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్ సిసీ హాజరయ్యారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఆర్మీకి చెందిన త్రివిధ దళాలు కవాతు నిర్వహించాయి. ఈజిప్ట్ నుంచి వచ్చిన 120మంది సైనికుల ప్రత్యేక బృందం కూడా కవాతులో పాల్గొన్నది. ఉదయం పదిన్నరకు విజయ్‌చౌక్ వద్ద మొదలైన కవాతు ఎర్రకోట వరకూ సాగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగే కవాతుకు ముందు ప్రధాని మోడీ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం డిజిటల్ విజిటర్స్ బుక్‌లో సందేశాన్ని నమోదు చేశారు. వేడుకల కోసం ప్రధాని ప్రత్యేక వస్త్రధారణతో వచ్చారు. తెల్లని కుర్తా, ప్యాంట్, నల్లని కోటు, తలపై రాజస్థానీ తలపాగా ధరించారు. ఈసారి గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఓ ప్రత్యేకత ఉంది. ఆత్మనిర్భర్ కింద పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన యుద్ధ ట్యాంకులను ఈ వేడుకలో ప్రదర్శించారు. కర్తవ్యపథ్ పరేడ్‌లో భారత వైమానిక దళం, నౌకాదళం శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

861 బ్రహ్మోస్ రెజిమెంట్ ఈ కవాతులో పాల్గొన్నది. అర్జున్ ట్యాంకులు, నాగ్ క్షిపణులు, కె..9 వజ్ర టి ట్యాంకులు, 64 అసాల్ట్ ఇంజినీర్ రెజిమెంట్‌కు చెందిన 10 మీటర్ల షార్ట్ స్పాన్ బ్రిడ్జి వాహనాలు, అమృత్‌సర్ ఎయిర్ ఫీల్డ్‌కు చెందిన ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, బిఎంపి..2 వాహనాలను ఈ వేడుకల్లో ప్రదర్శించారు.



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న వారికి అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ



గణతంత్ర వేడుకల్లో బైక్ ర్యాలీ



గురువారం న్యూఢిల్లీలో జరిగిన గణతంత్రవేడుకల్లో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ శకటం



## వారం - వర్జ్యం

**27-1-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం

షష్ఠి మ.03-14; రేవతి రా.12-22

వర్జ్యం మ.12-42 ల 02-16

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. ఆర్థికంగా ఆశించిన ఫలితాలుంటాయి.

**మిథునం:** కుటుంబంలో మనస్పర్థలు. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. ప్రయాణం లాభిస్తుంది.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయం అమలు. ఆర్థిక ఇబ్బందులుంటాయి. గృహ యోగం.

**కన్య:** శుభ కార్యాలకు హాజరవుతారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** రుణాలు మంజూరు. సోదరుల మధ్య ఐకమత్యం లోపిస్తుంది. వాహన యోగం.

**వృశ్చికం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** శత్రువులు మిత్రులవుతారు. తీర్థ యాత్రలు చేస్తారు. విద్యార్థులకు లాభం.

**మకరం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**కుంభం:** సామాన్యంగా ఉంటుంది. శుభ వర్తమానం అందుకుంటారు.

**మీనం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. చిరు వ్యాపారులకు లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఫిబ్రవరిలో ఎస్ఎస్ఎల్వి రాకెట్ ప్రయోగం

కనీసం 10 ప్రయోగాలు

20కి పైగా వివిధ పరీక్షలు

యేడాది మొత్తం గగన్యాన్ పరిశోధనలే

షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్



షార్లో మీడియాతో మాట్లాడుతున్న డైరెక్టర్ రాజరాజన్, గోపీకృష్ణ

**శ్రీహరికోట (తడ), జనవరి 26 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ 2023లో షార్ కేంద్రంగా ఎన్నో విభిన్న ప్రయోగాలు, పరీక్షలు, పరిశోధనలు నిర్వహిస్తుందని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. గురువారం ఆయన శ్రీహరికోటలోని భాస్కర అతిథిగృహంలో మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరి నెలలో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ప్రయోగం ఉంటుందని చెప్పారు. ఎస్ఎస్ఎల్వి-డి2 పేరుతో ఈ రాకెట్ను ప్రయోగిస్తున్నామన్నారు. గత ఏడాది ఆగస్టులో జరిగిన ఎస్ఎస్ఎల్వి డి-1 ప్రయోగం వైఫల్యం చెందడంతో అందుకు గల కారణాలను అన్వేషించి మళ్లీ ఈ తరహా రాకెట్ను సిద్ధం చేసినట్లు చెప్పారు. 2023 మొత్తం ప్రతిష్టాత్మకమైన గగన్యాన్ ప్రయోగానికి సంబంధించి ముందస్తు పరీక్షలు, పరిశోధనలు షార్లోనే జరుగుతాయని రాజరాజన్ చెప్పారు. 2022లో వివిధ రాకెట్లకు సంబంధించి 9 ఘన ఇంధన బూస్టర్ పరీక్షలు షార్లో విజయవంతంగా నిర్వహించామన్నారు. 2023 లోనూ ఈ ఒరవడి కొనసాగుతుందని, ఇందులో ఎక్కువగా గగన్యాన్కుసంబంధించి పరీక్షలు ఉంటాయని చెప్పారు. మానవ రహిత గగన్యాన్ ప్రయోగం కూడా 2023లోనే జరిగే అవకాశం ఉందన్నారు. అన్నీ అనుకూ లిస్తే వచ్చే ఏడాది అసలు సిసలైన మానవ సహిత గగన్యాన్ను షార్ నుంచి జరుపుతామని ఆయన పేర్కొన్నారు.

2023లో ఎస్ఎస్ఎల్వితో పాటు ఐదు పిఎస్ఎల్విలు, రెండు జిఎస్ఎల్వి ఎఫ్2 రాకెట్లు, మరో రెండు ఎల్వి ఎం-3 భారీ రాకెట్లు శ్రీహరికోట నుంచి జరుపుతు న్నట్లు షార్ డైరెక్టర్ వివరించారు. ప్రస్తుతం మొదటి, రెండవ ప్రయోగ వేదికలతో పాటు సరికొత్తగా రాకెట్ అను సంధాన భవనాల వంటివి అందుబాటు లోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ రాకెట్ నిర్మాణ దశలు జరిగే ప్రాంతాలు అందు బాటులోకి వచ్చిన కారణంగా భవిష్యత్ ప్రయోగాలు చకచకా జరుపుకునే అవకాశం దొరికిందన్నారు. పిఎస్ ఎల్వి రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని సూర్య పరిశోధనల కోసం షార్ నుంచి ప్రయోగిస్తామని, చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ఎల్విఎం-3 రాకెట్ ద్వారా ప్రయోగిస్తామన్నారు. ఇవి కాకుండా నావిగేషన్ సేవల కోసం మన స్వదేశీ ఉపగ్రహాన్ని జిఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్ ద్వారా షార్ నుంచి ప్రయోగించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే విభిన్న తరహా రాకెట్లు ప్రయోగించడానికి అనుకూల కేంద్రంగా షార్ విస్తరించిందని, భవిష్యత్లో మరిన్ని సౌకర్యాలు మంజూరు కానున్నాయని పేర్కొన్నారు. ప్రైవేటు రాకెట్ల ప్రయోగం వంటివి 2022లో సాధించిన గొప్ప పరిణామంగా ఆయన చెప్పారు. ఎంఎస్సి గ్రూప్ డైరెక్టర్ వి.గోపీకృష్ణ, రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీజె జస్టిస్ ప్రశాంత్కుమార్ మిశ్రా

## అట్టడుగు వర్గాలకు న్యాయ సేవలో ప్రాధాన్యం

### హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్కుమార్ మిశ్రా

**విజయవాడ, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రపంచంలోనే అత్యంత ప్రమాణాలతో కూడిన న్యాయవ్యవస్థ మనదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా పేర్కొన్నారు.రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ప్రజలకు వేగవంతంగా న్యాయాన్ని అందించేందుకు కృషి చేయడం జరుగుతోందన్నారు.రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం(హైకోర్టు)లో జరిగిన 74వ గణత ంత్ర దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కనించారు.. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ పికె మిశ్రా మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళలు, చిన్నారులు వంటి వారికి న్యాయ సేవలు అందించడం ప్రాధాన్యతగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సామాన్యునికి న్యాయ సేవలను సకాలంలో అందించేందుకు వీలుగా న్యాయ స్థానాలు విశేష చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. న్యాయవ్యవస్థ పేదలకు అండగా ఉంటుందన్నారు.



## జాతీయ జెండా ఆవిష్కరించిన చంద్రబాబు

**మంగళగిరి, జనవరి 26, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలకు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ విజన్-2047తో ప్రణాళికా బద్ధంగా ప్రయాణం సాగించాలి పేదరికం,అసమానతలు లేని సమాజం సాధించడం లక్ష్యం కావాలని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.యువశక్తిని సక్రమంగా వినియోగించుకుంటే ప్రపంచంలో అత్యున్నత స్థాయికి భారత్ చేరుకుంటుందని చెప్పారు.రాష్ట్రంలో రాజ్యాంగ పరిరక్షణకు స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఇప్పుడే విజన్-2047 సిద్ధం చేసుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్ళడం ద్వారా భారత్ ప్రపంచంలోని అగ్రదేశాల్లో 1 లేది 2వ స్థానాలకు చేరుతుందని వివరించారు.ఐటి విప్లవాన్ని అవకాశంగా మార్చుకోవడం ద్వారా తెలుగువారు ప్రపంచస్థాయిలో ఉత్తమ విజయాలు సాధించారని గుర్తుచేశారు.2029నాటికి ఏపిని దేశంలో నెంబర్ 1 రాష్ట్రంగా మార్చేందుకు గత తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో ప్రణాళికాబద్ధంగా పనిచేశామని చెప్పుకొచ్చారు.వైసీపీ ప్రభుత్వం విధ్వంసాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధ,ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనతో రాష్ట్ర భవిష్యత్ ప్రమాదంలో పడిందన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోలేకపోతే ప్రజాస్వామ్య మనుగడే ప్రమాదంలో పడుతుందని వ్యాఖ్యానించారు. తొలుత ఉండవల్లి నివాసంలో నారా చంద్రబాబు నాయుడు గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# వైభవంగా ఆద్యాది శ్రీమహాలక్ష్మి అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవం

**జగ్గయ్యపేట, జనవరి 26, ప్రభాతవార్త :** సద్గురు శ్రీకందుకూరి శివానంద భగవాన్ల ఆనందవన ఆశ్రమంలో కొలువు తీరిన ఆద్యాది శ్రీమహాలక్ష్మి అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవం వైభవంగా జరిగింది. కంచిపీఠాదీశులు జగద్గురు శ్రీశ్రీశ్రీశంకర విజయేంద్రసరస్వతి స్వామివారి చేతుల మీదుగా గురువారం మహాకుంభాభిషేక మహోత్సవం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల, హోమ పూర్ణాహుతులతో శాస్త్రోక్తంగా శోభాయమానం అయ్యింది. కంచిపీఠాదీశులు జగద్గురు శ్రీశ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పూజాది కార్యక్రమాలను నిర్వర్తించి భక్తులకు దివ్యసందేశం ఇచ్చారు. విశాఖపట్నం సమీపంలోని భీమ్లిలోని ఆనందవనం ఆ శ్రమంలో జరిగిన ఈవేడుకకు పలురాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలోని బలుసుపాడు శ్రీగురుధామ్, పరిసర ప్రాంత గ్రామాల గురుకుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో ఈవేడుకకు తరలివెళ్ళారు. వేడుకల్లో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు, సద్గురు మానసపుత్రులు గెంటేల వెంకటరమణ సద్గురు శిష్యునిగా భక్తుల హృదయాలను హత్తుకునే రీతిలో సభలో ప్రసంగించారు. కుంభరాశిలో శనిభగవానుడు, జ్ఞాన కారకుడు గురుడు బలంగావున్నారని నేడు మహాలక్ష్మివారికి కుంభాభిషేకం నిర్వహించటం ద్వారా ఈతి బాధలు, ఆర్థిక సంబంధిత సమస్యలు తొలుగుతాయని, సద్గురు కటాక్షంలో శుభం కలుగుతుందన్నారు. సద్గురు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు రాఘవేంద్ర రావు, సత్యవతి, రాధాకుమారి, జయశ్రీ, ఎల్వి సుబ్రహ్మణ్యం, డాక్టర్ ప్రభాకర్, సుబ్బారావు, గోపాలరెడ్డి, గోపీచంద్, రామయ్య అనేకమంది భక్త సభ్యులందరిని ప్రస్తావిస్తూ సద్గురు మూర్తికి సేవలు అందించిన ధన్యులని పేర్కొంటూ నమస్కరించారు. పేదలకు సేవచెయ్యటం సద్గురు మూర్తికి ఎంతో ఇష్టమైన విషయమని అలాగే కంచి మహాస్వామి శంకర విజయేంద్రసరస్వతి స్వామి వారు కూడా సమాజానికి ఏవిధంగా సేవ చెయ్యాలనే తపన పడుతుంటారన్నారు. కరుణా మూర్తులుగా వారి జీవన గమనం అంతా ప్రజా సంక్షేమ దృష్టితో కూడుకున్నదన్నారు. ఆర్థిక సంపదేకాదు హార్థిక సంపద కూడా అందరికి అందించాలని సద్గురు మూర్తి తపన పడుతుండేవారని, సంస్కృతి మరింతగా విస్తరించే రీతిలో వారి ప్రతికదలిక ఉండేదన్నారు. ధర్మమూర్తుల దర్శనం, స్పర్శనం, స్మరణం కూడా మోక్షదాయకమన్నారు. ఈతిబాధల నుండి తొలుత మోక్షం పొందాలని, కేవలం ధన సంపద కాకుం డా జ్ఞాన సంపద కావాలనేది వారి ఆకాంక్షగా విశదీకరించారు. ఆర్థిక సంపదే కాదు ఆధ్యాత్మిక సంపద కూడా దక్షిణ భారతదేశంలో విస్తరించాలనే వారి సంకల్పం మహోన్నతమైనదన్నారు. అందరి హృదయాల్లో ఈమహాత్ములను నిలుపుకోవటం, వారి బోధను ఆచరించటం కూడా కుంభాభిషేకమన్నారు.


ఆద్యాది శ్రీమహాలక్ష్మి అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవంలో కంచిపీఠాదీశులు జగద్గురు శ్రీశ్రీశ్రీశంకర విజయేంద్రసరస్వతి స్వామి. ప్రసంగిస్తున్న వెంకటరమణ


సీఎం జగన్కు సిరివెన్నెల కుటుంబం కృతజ్ఞత

## సీఎం జగన్కు సిరివెన్నెల కుటుంబం కృతజ్ఞత

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ చలనచిత్ర గీత రచయిత దివంగత సిరివెన్నెల సీతారామశాస్త్రి కుటుంబం సభ్యులు సీఎం జగన్ను ఆయన నివాస గృహంలో కలుసుకున్నారు.సిరివెన్నెల చికిత్సకు అయిన మొత్తం వైద్య ఖర్చును ఏపీ ప్రభుత్వం భరించింది.ఇందుకు కృతజ్ఞతగా ఆయన కుటుంబ సభ్యులు సీఎం జగన్ను కలుసుకుని ధన్యవాదాలు తెలిపారు.విశాఖపట్టణంలో ఇంటి స్దలాన్ని మంజూరు చేసినందుకు సీఎం జగన్కు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున సిరివెన్నెల కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. తన తండ్రిగారితో సిరివెన్నెల సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. సిరివెన్నల సతీమణి పద్మావతి, కుమారులు యోగేశ్వరశర్మ, రాజా, కుమార్తె శ్రీలలితాదేవి సోదరుడు సీఎస్ శాస్త్రి ఉన్నారు.


జిల్లా కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్

## నవరత్నాల అమలులో కమిషనర్ సేవలు భేష్: కలెక్టర్

**శ్రీకాళహస్తి,జనవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల అమలులో శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ బి. బాలాజినాయక్ అత్యుత్తమ సేవలందించి నిరుపేదలకు సహాకరించినందుకు 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి ఉత్తమ సేవా అవార్డును అందించారు.శ్రీకాళహస్తి పురపాలకసంఘ పరిధిలో ముఖ్యమంత్రి అమలు చేసిన నవరత్నాల అమలుకు సంబంధించి కమిషనర్ బాలాజి నాయక్ చొరవ తీసుకున్నారు. ప్రతి ఇంటికి నవరత్నాల్లో లబ్ది పొందే నిరుపేదలకు సహాకరించారు. ముఖ్యంగా పట్టణ పరిధిలో ఇళ్ళు లేని నిరుపేదలను గుర్తించటంలో కీలకంగా వ్యవహారించారు. ప్రతి ఒక్కరికి గూడు సదుపాయంతో పాటు పెన్షన్లు అందని అర్హులకు గుర్తించి సహాకారం అందించారు.ఈ మేరకు గురువారం అవార్డు అందుకున్న మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్ను మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది ఘనంగా సత్కరించారు.జిల్లా కలెక్టర్ వెంకటర మణారెడ్డి ద్వారా కమిషనర్తో పాటు కమ్యూనిటి ఆర్గనైజన్ శ్రీమతి అజీజ్కు అవార్డు లభించగా మున్సిపల్ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మేనేజర్ ఉమామహేశ్వరరావు, డిఇఇ వెంకటరమణ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ మధుసూధన్, వెంకటరమణారెడ్డి ఆర్ఓ నారాయణ రెడ్డి, ఆర్ఐలు రవికాంత్, బాలంచంద్ర, శ్రీనివాసులు తదితరులు సత్కరించి అభినందించారు.


బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రిపబ్లిక్డే ఉత్సవాలు

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రిపబ్లిక్డే ఉత్సవాలు

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద గణతంత్ర ఉత్సవాలు ఘనంగా జరిగాయి.జాతీయ పతాకాన్ని బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు సోము వీర్రాజు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానినరేంద్రమోడీ నేతృత్వంలో దేశం ఎంతో ప్రగతిని సాధించిందన్నారు.దేశాన్ని మరింత అభివృద్ధిచేసే దిశలో కేంద్రం అడుగులు ముందుకు వేస్తోందన్నారు.తమ ప్రభుత్వహయంలో పేదలకు అందిన ప్రయోజనం మరేప్పుడు జరుగలేదన్నారు.పలువురు బిజెపిరాష్ట్ర,జిల్లా నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టిటిడి తీరుపై టిడిపి నేతల ఆగ్రహం

### వైకుంఠం కంపార్టుమెంట్లో 45నిమిషాలు లోకేష్ను కూర్చోబెట్టడంపై మండిపాటు

### ప్రొటోకాల్ మరిచారంటూ అసహనం



**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శన సమయంలో టిటిడి అధికారులు ప్రొటోకాల్ కూడా మరిచారని, భద్రత ఉన్న నాయకుడికి కల్పించాల్సిన కనీసం దర్శన నిబంధనలు కూడా టిటిడి అధికారులు పాటించకుండా, ఏకంగా 45నిమిషాలుపాటు వైకుంఠమ్ 1 కంపార్ట్మెంట్లో కూర్చోబెట్టి నిరీక్షింపజేశారని మండిపడ్డారు. అక్కడ నుంచి బయటకు పంపిన తరువాత కూడా క్యూలైన్లోంచి ఆలయంలోనికి చేరుకోవడానికి మరో 25నిమిషాలు సమయం పట్టిందని ,టిటిడి తీరుపై పలువురు టిడిపి నేతలు అసహనం,ఆగ్రహం వ్యక్తం చేశారు. 27(నేటి)వతేదీ నుంచి చేపట్టనున్న యువగళం పాదయాత్ర సందర్భంగా ముందుగా శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం నారా లోకేష్ బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. గురువారం ఉద యం పలువురు పార్టీ నాయకులతో కలసి విఐపి బ్రేక్ దర్శనాలకు అను మతి తీసుకుని టిక్కెట్లు కొనుగోలు చేశారు. రాష్ట్ర పార్టీ నాయకులతో బాటు తిరు పతికి చెందిన పలువురు పార్టీ నాయకులు కూడా విచ్చేశారు. అందరినీ టిటిడి అధికారులు గురువారం ఉదయం 6.30గంటలకు ఆలయానికి చేరుకోవాలని సమాచారం అందించారు. ఆ సమాచారంతో లోకేష్తో బాటు పార్టీ నాయకులు టిటిడి సాంప్రదాయాన్ని పాటిస్తూ వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ లోనికి ప్రవేశించారు. ఎమ్మెల్సీగా ఆయనకు ప్రొటోకాల్ ప్రాధాన్యతనివ్వాలని, అంతేగాక అత్యంత భద్రత ఉన్న నాయకుడు కూడా కావడంతో ఆలయంలోనికి వైకుంఠమ్ క్యూలైన్లద్వారా నేరుగా అనుమతించాల్సి ఉందని టిడిపి నేతలు పేర్కొన్నారు. అయితే లోకేష్ వెంకన్న దర్శనంలో వైసిపి నేతలు చీఫ్ట్రిక్స్ ప్లే చేసి, టిటిడి అధికారులపై ఒత్తిడి చేసి, కంపార్టుమెంట్లో 45నిమిషాలు కూర్చోబెట్టారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం దిగజారుడు తనానికి నిదర్శనమని బిటెక్ రవి విమర్శించారు. ఓటమి భయంతోనే నారా లోకేష్ పాదయాత్రపై వైసిపి విమర్శలు చేసి, లేనిపోని ఆంక్షలు పెడుతోందని అన్నారు. దీనిపై టిడిపి నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది టిటిడి అధికారులకు మంచిదికాదని, ప్రొటోకాల్ ఉన్న నాయకుడికి ఇలా చేయడం తగదని అసహనం చెందారు.



## శ్రీకాళహస్తీశ్వరాయం, జామియా మస్జిద్ వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తీశ్వరాయం, జామియా మస్జిద్ వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

## ధార్మిక దివ్యక్షేత్రంలో 74వ గణతంత్ర దినోత్సవ ం

**శ్రీకాళహస్తి,జనవరి 26 ప్రభాతవార్త:** ధార్మిక దివ్యక్షేత్రం,పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి గురువారం 74వ గణ తంత్రదినోత్సవ వేడుకలతో కళ కళ లాడింది.వాడ వాడల్లో మువ్వనెల జెండా రెప రెప లాడింది.దేవాలయం, మసీదులు,చర్చిల్లో గణ తంత్ర దినోత్సవ వేడుకల్ని నిర్వహించారు.శ్రీకాళహస్తీశ్వరాలయం పరిపాలనా భవనం వద్ద వేదపండితులు, అర్చకులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయ ఇఓ వికెసాగంబాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేసి భరత మాత చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను వివరించారు. కాగా పట్టణంలోని జామీయా మస్జిద్ వద్ద ముస్లింలు ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ పలు మసీదులకు చెందిన మత గురువులు కలసి జాతీయ జెండాను ఎగురవేసి డాక్టర్ అంబెద్కర్ అందించిన రాజ్యాంగానికి సంబంధించి వివరించారు. శ్రీకాళహస్తి ఖాజీ మున్నా,మసీదు ఉపాధ్యక్షుడుఖలీల్ హుసేని, మౌలానా రేహాన్, మహాబూబ్బాషా, హాఫీజే ఖుర్ ఆన్ ఉస్మాన్, మీర్జా, ఉమర్, అబ్దుల్ కలాం, నాసిర్, ఇస్మాయిల్, షాహి తదితరుల సారధ్యంలో గణతంత్ర దినోత్సవంను కన్నుల పండువగా నిర్వహించారు.మసీదు ఎదురుగా మువ్వనెల జెండాల పందిరి వేసారు.కాగా పట్టణంలోని బేరివారి మండపం వద్ద బిజెపి నాయకుడు రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్కుమార్ సారధ్యంలో జాతీయ జెండాను ఎగురవేసారు. భరతమాత పటానికి పుష్పాంజలి సమర్పించారు.ఔషధ తనిఖీ అధికారి కార్యాలయంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ రుతు సారధ్యంలో జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ కార్యక్రమాలను డ్రగ్ అసోసియేషన్ అధ్యక్షుతు నంద నరసింహులు పాల్గొన్నారు.కాగా శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్ జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేసారు. సిబ్బంది పాల్గొన్నారు.


గంగలకుర్రు అగ్రహారంలో సంబరాలు చేసుకుంటున్న శివకేశవ యూత్ సభ్యులు

### ఢిల్లీ రిపబ్లిక్ డే పెరేడ్లో 'ఏకాదశ రుద్రుల ప్రభ' శకటం ప్రదర్శన

## కోనసీమలో హర్షాతిరేకాలు,సంబరాలు

**అంబాజీపేట,జనవరి 26,ప్రభాతవార్త:** ఢిల్లీలో జరిగిన 74వ జాతీయ గణతంత్ర దినోత్సవంలో ఏపీ రాష్ట్ర శకటంగా జగ్గన్నతోట ఏకాదశరుద్రుల ప్రభల శకటంను ముందుగా ప్రదర్శనలో వచ్చిన దృష్యాన్ని టీవీలలో చూసిన కోనసీమవాసులు హర్షాతిరేకం వ్యక్తం చేసారు.దేశంపైనా,భగవంతునిపైనా భక్తిని చాటుకుంటూ గౌరవ సూచికంగా కూర్చున్నవారు లేచి నిలబడి ఆనందం,భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.ఏకాదశ రుద్రుల ప్రభల విశిష్టతను ఢిల్లీ వరకూ చేరేందుకు ఎంతో కృషి చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారం 'శివ కేశవ యూత్' సభ్యుల ఆద్వర్యంలో స్వగ్రామంలో సంబరాలు చేసుకున్నారు.గంగలకుర్రు అగ్రహారం వీరేశ్వరస్వామి వారి రుద్రప్రభను అలంకరించే ప్రదేశంలో మిఠాయిలు పంచిపెట్టి,బాణాసంచాను కాల్చారు.ఏకాదశ రుద్రుల ప్రభల విశిష్టతను గుర్తించిన భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్ము,దేశ ప్రధాని నరేంద్రమోదీ,మాజీ రాష్ట్రపతి రామ్నాధ్ కోవింద్,కేంద్ర ప్రభుత్వానికి,ఏపీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వానికి శివకేశవ యూత్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శకటం రూపకల్పనకు కోనసీమలో పర్యటించి, ఏకాదశరుద్రులను దర్శించి,ప్రభల తయారీ విదానంను ఆమూలాగ్రం మెళుకువలను తెలుసుకుని,ప్రభ తయారి సామాగ్రిని సేకరించి,శకటం రూపకల్పనలో కీలకపాత్ర వహించిన రాష్ట్ర సమాచార,పౌరసంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ పోతుల కిరణ్కుమార్,ఛీఫ్ ఆర్ట్ డిమానుస్ట్రేషన్ ఘంటా మధు,సంబందిత అధికారులకు, సిబ్బందికి,శకటంను రూపొందించిన కళాకారులకు శివకేశవ యూత్ సభ్యులు,ఏకాదశ రుద్రులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.






గవర్నర్ బిశ్వభూషణ్, సీఎం జగన్,జస్టిస్ ప్రశాంత్కుమార్ మిశ్రా, ఎట్ది హోం కార్యక్రమంలో గవర్నర్ బిశ్వభూషణ, రాజ్భవన్లో సీఎం జగన్తో పివి సింధు

# రాజభవన్లో ఎట్హోమ్ కార్యక్రమం

### హాజరైన సిఎం జగన్,చీఫ్ జస్టిస్ ప్రశాంత్కుమార్ మిశ్రా, షట్లర్ పివి సింధు

**విజయవాడ.జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ సీఎం జగన్తో సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు అల్పాహార,తేనీటి విందును ఇచ్చారు.గురువారం సాయంత్రం రాజభవన్లో ఎట్హోమ్ పేరిట జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజయ్యారు.సతీమణి భారతీరెడ్డితో కలిసి వచ్చిన సీఎం దంపతులకు గవర్నర్ దంపతులు బిశ్వభూషణ్,సుప్రవలు సాధారంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్కుమార్ మిశ్రా,మంత్రి,జోగిరమేష్,,వైకాంగ్రెస్ ఎంఎల్ఏలు వెల్లంపల్లి శ్రీనివాస్మల్లాది విష్ణు మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ,పబ్లిక్ సర్వీసు కమీషన్ చైర్మన్ గౌతమ్ సవాంగ్,సమాచారశాఖ కమీషనర్ టి.విజయకుమార్రెడ్డి,హైకోర్టు న్యాయమూర్తులు,వివిధ హోదాల పోలీసు అధికారులు పలువురు అధికార,అనాధికార ప్రతినిధులు, క్రీడాకారులు కీలకంగా ఒలంపిక్,ప్రపంచ బాడ్మింటిన్ పతకాల విజేత పీపీ సింధు హాజరయ్యారు.ఈ కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి .సీఎం జగన్ దంపతులను,చీఫ్ జస్టిస్ ప్రశాంత్కుమార్ మిశ్రాలతో కొద్ది సేపు ముచ్చటించిన తరువాత గవర్నర్ తేనీటి విందుకు హాజరైన ప్రతి ఒక్కరిని దగ్గరకు వచ్చి పలుకరించారు..అనంతరం సీఎం జగన్,చీఫ్ జస్టిస్ ప్రశాంత్కుమార్ దంపతులతో కలిసి విందుకు ఉపక్రమించారు. జాతీయ గేయాలాపనతో ఆరంభమైన ఎట్హోమ్ కార్యక్రమం జాతీయగీతాలాపనతోనే ముగిసింది.

ఎట్ హోమ్లో సీఎం జగన్, విపక్షనేతలు పరస్పరం పలుకరించుకుంటారని భావించారు.ఈ కార్యక్రమానికి టీడీపీ.జనసేన, బిజెపి, వామపక్షాలకు చెందిన ప్రముఖ నాయకులు ఎవ్వరు రాలేదు. ఈ పర్యాయం కార్యక్రమంలో కొందరు ఉన్నతాధికారులు రాలేదు.

## నరెడ్కో చొరవతో జీవో నెంబర్ 145 రద్దు

### ఊపిరి పీల్చుకున్న రియల్ ఎస్టేట్ రంగం

**విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:** నరెడ్కో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ చొరవతో అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీస్ ద్వారా లేఅవుట్లు అభివృద్ధి చేసేటువంటి ప్రైవేటు డెవలపర్స్ విధిగా అదనపు ఐదు శాతం భూమిని ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వవలసినదిగా గతంలో వచ్చినటువంటి జోవో 145ను ప్రభుత్వం కొత్త జీవో నెంబర్ 13 ద్వారా రద్దు చేయడం ఎంతో హర్షణీయం. ఈ జీవో అమలులో ఉన్న సమయంలో ఐదు శాతం ఉచితంగా ప్రభుత్వానికి ఇవ్వవలసినటువంటి నిబంధన కారణంగా ప్రతి సంవత్సరం సుమారు 100 లేఅవుట్లకు అనుమతి మంజూరు జారీ చేసే విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథార్టీలో గడిచిన 2022 సంవత్సరాలలో కేవలం 9 లేఅవుట్లు అనుమతులకు పరిమితమైనటువంటి ఇబ్బందులను సబ్ రిజిస్టర్ ఆఫీస్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పడిపోతున్నటువంటి ఆదాయాన్ని దృష్టిలోకి తీసుకొని ఈ అన్ని విషయాలపై నరెడ్కో ఆధ్వర్యంలో ఒక సమగ్రమైన రిపోర్ట తయారుచేయడం జరిగింది. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ నరెడ్కో రాష్ట్ర కార్యవర్గం సారధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి పురపాలక శాఖా మంత్రి ఆదిమూలం సురేష్, పురపాలక ప్రిన్సిపల్ సెక్రటరీ వై.లక్ష్మి, డిటిసిపి ముఖ్యులు విద్యుల్లతకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఆ విన్నపాన్ని సహృదయంతో మన్నించి సదరు జీవోను రద్దు చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

వార్త


సముద్రతీరాన్ని దాటిపోయేవారు భిన్న ప్రదేశాలను మారుస్తారే కానీ తమ అభీష్టాన్ని మాత్రం మార్చుకోరు.

–హోరేస్

# స్థానిక భాషల్లోనే తీర్పులు

భారతీయ భాషల్లోనే తీర్పులను అందుబాటులో ఉంచే సేవలకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ గురువారం గణతంత్ర దినోత్సవం నాడు శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎలక్ట్రానిక్ సుప్రీంకోర్టు రిపోర్టులు (ఈఎస్‌సీఆర్) ప్రాజెక్టు గురువారం నుండి మొదలవుతుందని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం షెడ్యూల్ భాషల్లో తీర్పుల అనువాద ప్రతులను అందుబాటులో ఉంచినట్లు ఆయన వెల్లడించారు. భారత్‌లో గుర్తించిన అన్ని ప్రాంతీయ భాషల్లోనూ సుప్రీంకోర్టు తీర్పును అనువదించే కార్యక్రమం కొనసాగుతుందని కూడా ఆయన వెల్లడించారు. ఈఎస్‌సీఆర్ ప్రాజెక్టులో భాగంగా సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ప్రస్తుతం ముప్పైనాలుగువేల తీర్పులు ఉన్నాయని ఇంగ్లీష్‌తోపాటు కోరుకున్నభాషలో అనువాద ప్రతులు కూడా లభించే విధంగా ఏర్పాటు చేసినట్లు సిజెఐ వివరించారు. అంతే కాదు కక్షిదారుల సౌకర్యార్థం అనువాద ప్రతులను అప్‌లోడ్ చేసే కార్యక్రమం కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. స్థానిక భాషల్లోనే దేశ సర్వోన్నతన్యాయస్థానం తీర్పులను అందుబాటులోకి తీసుకురావడం ఎంతో మేలు జరుగుతుందనే దాంట్లో సందేహం లేదు. ప్రస్తుతం న్యాయస్థానాలు వెలువరిస్తున్న తీర్పులు అన్నీ ఇంగ్లీష్‌లోనే ఉంటున్నాయి. ఆ తీర్పులు సామాన్యులు ముఖ్యంగా గ్రామీణులకు ఏమాత్రం అర్థమయ్యే అవకా శాలు లేకుండాపోతున్నాయి. ఎక్కడ లోపం జరిగింది? తీర్పు తమకు వ్యతిరేకంగా ఎందుకు వచ్చిందో తెలుసుకో లేని అయోమయ పరిస్థితులు నెలకొంటున్నాయి. దీంతో వారు మధ్యవర్తులపై ఆధారపడాల్సి వస్తున్నది. స్థానిక భాషల్లో తీర్పులు వస్తే ఒకటి, రెండుసార్లు చదివి అవ గాహన చేసుకునే అవకాశం ఉంటుంది. ఇక న్యాయస్థానా ల నుంచి వెలువడే తీర్పులే కాదు ప్రభుత్వ కార్యాల యాల్లో ప్రజలకు సంబంధించిన కార్యక్రమాలపై జరిగే ఉత్తరప్రత్యుత్తరాలన్నీ స్థానిక భాషల్లోనే జరగాలనే నిర్ణయం ఏనాడో జరిగినా అది కాగితాలకే పరిమితమై పోయింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి 1964 మే 14న తెలుగును అధికార భాషగా గుర్తించారు. అన్ని స్థాయిల్లోనూ తెలుగు అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. ఐదు దశాబ్దాలు దాటినా నేటికీ తెలుగు అధికారభాషగా అమలు కావడంలేదు. తెలుగు భాషాభి వృద్ధికి ఎంతో చేస్తున్నామని మరొకపక్క గొప్పలు చెప్పు కుంటున్నారు. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు కూడా చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. తెలుగు రాష్ట్రాల్లో అధికారభాషా సంఘాలను కూడా ఏర్పాటు చేశారు. ఆ సంఘాలకు నామమాత్రపు అధికారాలు తప్ప కనీసం రాష్ట్ర పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాలైనా కట్టబెట్టలేదు. తెలుగు భాష అమలులో జరుగుతున్న నిర్లక్ష్యం సామాన్యులను తీవ్ర ఇక్కట్లకు గురి చేస్తున్నది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్రంలో జరిగే ప్రతి వంద హత్యల్లో అప్పట్లో ఆరున్నర శాతం కేసుల్లోనే శిక్షపడుతున్నది. ఇందుకు ప్రధాన కారణం అభియోగపత్రం (చార్జ్‌షీట్) పకడ్బందీగా దాఖలు చేయకపోవడమే అనే వాస్తవం ఆ సర్వేలో వెలుగుచూసింది. ఆ చార్జ్‌షీట్‌లలో అనేక పొరపాట్లు జరుగుతున్నట్లు గుర్తించారు. ఇందుకు అసలైన కారణాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన, అధ్యయనం 'అప్పా' చేసింది. దాదాపు నాలుగువేల మందికిపైగా కిందిస్థాయి ఉద్యోగులను కలుసుకొని సమాచారాన్ని సేకరించారు. దాదాపు యేటా లక్షాయాభైవేలకుపైగా ఎఫ్ఐఆర్ నమోదు అవుతున్న తరుణంలో ఆంగ్లభాష అంతగా రాని టైపిస్టులతో ఆ అభియోగపత్రాలు తయారు చేయిస్తున్నారు. బాధితులు చెప్తున్న విషయాలను ఆంగ్లంలో తర్జుమా చేయడంలో ముఖ్య అంశాలను సమగ్రంగా ప్రస్తావించలేకపోతున్నారు. బాధితుల్లో తొంభైశాతంపైగా ఆంగ్ల భాష పరిజ్ఞానం లేకపోవడంతో మధ్యవర్తులపై ఆధారపడక తప్పడం లేదు. దీంతో కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారులు టైపిస్టులు కూడా హత్య కేసులకు ఒక నమూనా, అత్యాచారాలకు ఒక నమూనా, దోపిడీలకు మరో నమూనా ఇలా ఒక్కో నమూనా తయారు చేసుకొని కేసులు వచ్చినప్పుడు పేర్లు మార్చి చార్జ్‌షీట్ తయారు చేస్తున్నారే తప్ప కేసుకు సంబంధించిన అన్ని వాస్తవాలు అందులో పొందుపర్చలేకపోతున్నారు. కోర్టు ముందుకు వచ్చినప్పుడు వాస్తవంగా జరిగిన దానికి, చార్జ్‌షీట్‌లో ఉన్నదానికి తేడా ఉండడంతో బాధితులు తడబడుతున్నారు. ఫలితంగా ఎన్నో కేసులు వీగిపోయాయి. ఇది కేవలం ఇంగ్లీష్‌లో అవసరం మేరకు ప్రావీణ్యం లేకపోవడం వల్ల జరుగుతున్న నష్టం. ఇప్పుడు కంప్యూటర్లు వచ్చిన తర్వాత ఈ పేర్లు మార్చే కార్యక్రమం మరింత సులువుగా మారిపోయింది. పొరుగునున్న మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో కిందిస్థాయి అధికారులందరూ తమ ఉత్తరప్రత్యుత్తరాలను స్థానిక భాషల్లోనే జరుపుతున్నారు. ఒక్క పోలీసు శాఖకే సంబంధించి కాదు. అన్నీ ప్రభుత్వ శాఖల్లో ఇలాంటి వైఫల్యాలు కోకొల్లలు. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసినవారు అవుతారు. ఆంగ్లమే కాదు మరో భాష నేర్చుకోవడంలో తప్పు లేదు. కానీ తెలుగుకు అన్యాయం జరగకూడదు. త్రికరణశుద్ధిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగును అమలు చేయాలి. ఆ కోణంలో రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. మాతృభాషగా విశేష స్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్ర తాంబూలం ఇచ్చి ప్రజలను ఇబ్బందిపాలు చేయడం మాత్రం క్షమించరాని నేరం.

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణమహర్షి

దేశం కోసం తమ జీవితాలను అర్పించగల, సర్వత్యాగాలు చేయగల, సర్వసన్నద్ధులైన యువకులు నేడు కావాలి.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### అర్హులకు మాత్రమే నిరుద్యోగ భృతి

తెలంగాణలో నిరుద్యోగులకు వరంలా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల ఖాళీలభర్తీ కోసం నోటిఫికేషన్లను వరుసగా విడుదల చేస్తున్నారు. మరిన్నినోటిఫికేషన్లు రాబోతున్నాయని ప్రకటనలు వస్తున్నాయి. ఇదే సందర్భంలో నిరుద్యోగ భృతిని కూడా నిరుద్యోగ అభ్యర్థులకు వెంటనే అందించే కార్యక్రమం ప్రారంభించాలి. టిఆర్ఎస్ ప్రభుత్వంగతఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామని వాగ్దానం చేసి నాలుగేళ్లు దాటింది. నిరుద్యోగులు భృతి కోసం దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్నారు. మరో పదినెలల్లో తెలంగాణలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. ఇకనైనా లక్షలాదిమంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్న భృతి అందించి వారినిఆర్థికంగా ఆదుకోవాలి. చాలా మంది నిరుద్యోగులుఅరకొర వేతనాలతో ప్రైవేట్‌విద్యాసంస్థల్లో పనిచేస్తున్నారు. కనుక ప్రస్తుతం ఉద్యోగాల ప్రకటనల రాత పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను మాత్రమే నిరుద్యోగ భృతికి అర్హులుగా నిర్ణయించి అమలు చేయాలి.

–జి.అశోక్, గోదూరు, జగిత్యాల

### సెల్‌ఫోన్‌తో ప్రమాదాలు

రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్న అనేక రోడ్డు ప్రమాదాలకు కారణం అధికంగా సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడ, ట్రాఫికు సిగ్నల్ వద్ద కూడా ఫోన్ మాట్లాడినా జరిమాన విధించకపోవడం అలాగే రోడ్ల మీదనడిచే పాదచారులు కూడా సెల్ మాట్లాడుతూ కూడా ప్రమాదాలకు గురవుతూ ఉన్నారు. అధికారులు స్పందించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి మీద చర్యలు తీసుకోవాలి.

–ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఆస్పత్రుల నిర్వహణలో లోపాలు

ప్రభుత్వాలు మారినా, పథకాలు మారినా ప్రభుత్వ ఆస్పత్రుల తీరు మారడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత, మందుల కొరత, వైద్యపరికరాల కొరత, వైద్యుల్లో సమయపాలన లేకపోవడంతో సర్కారీ ఆస్పత్రులనే నమ్ముకున్న పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు ప్రభుత్వ వైద్యం అందక ప్రైవేట్ చికిత్స చేసుకునే ఆర్థికస్తోమత లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇతర దేశాలు అవలంబిస్తున్న విధానాలపై అధ్యయనం చేసి ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణపై ఒక ప్రత్యేక విధానం తీసుకు రావాలి.

–ఎస్. రామారావు, శ్రీకాకుళం జిల్లా

### పకడ్బందీగా టీచర్ల పదోన్నతులు

తెలంగాణ ప్రభుత్వం ఏడున్నర ఏళ్ల తర్వాతనైనా టీచర్ల పదోన్నతులు చేపట్టడంసంతోషం. ఈసారి ప్రభుత్వంటీచర్ల పదోన్నతులను ఎలాంటి అవకతవకలు జరగకుండా పక్కాగా నిబంధనలురూపొందించి అమలు చేయాలి. ఇంతకుముందు ఎవరైతే ప్రమోషన్‌ను నిరాకరించారోవారిని ప్రమోషన్‌ల జాబితా నుంచి తొలగించాలి. గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టుల సీనియారిటీ జాబితాను మార్కులు, ర్యాంకులు కాకుండా జాయినింగ్ తేదీని ప్రామాణికంగా తీసుకొని రూపొందిస్తున్నారు. ఇది అశాస్త్రీయమే కాక ప్రతిభగల ఉపాధ్యాయులకు ప్రమోషన్‌ను నిరాకరించడమే అవుతుంది. ప్రభుత్వం నిర్దేశించిన గడవులో చేరిన డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ స్కూల్ అసిస్టెంట్‌లందరినీ మార్కులు, ర్యాంకులు, పుట్టినతేదీ, జాయినింగ్ తేదీ వీటి ప్రాధాన్యత క్రమంలో సీనియారిటీ జాబితాలు రూపొందించాలి. అప్పుడు అందరికీ న్యాయం జరుగుతుంది.

–శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామజిల్లా

### భారీ ప్రకటనలు అవసరమా?

రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖలో ఖాళీలభర్తీ వివరాలతో రాష్ట్ర ప్రభుత్వం దినపత్రికల్లో ఓ భారీ ప్రకటన ఇచ్చారు. ఇందుకో కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు అవుతుంది. ఇలా అనవసర ప్రకటనలకు గతమూడు సంవత్సరాల్లో వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు! అదే విషయం సమాచార శాఖ ద్వారా ప్రసార మాధ్యమాల తెలియపరిస్తే వాళ్లే వార్త రూపంలో ప్రచురిస్తారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ నిత్య ప్రక్రియ. అందుకు ప్రత్యేకంగా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రకటనలు ఇవ్వడం సమంజసం కాదు. వైద్యఆరోగ్యశాఖల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి నెలల తరబడి వేతనాలు చెల్లించడం లేదు. ఆ వివరాలు మాత్రం గోప్యంగా ఉంచుతారు? మరి ఆ కుటుంబాలు ఎలా బతకాలి? ఇలా వృధాగా ఖర్చుపెట్టే డబ్బు వారి వేతనాల చెల్లింపులకు వినియోగించవచ్చు కదా?

–జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### కాలుష్యాన్ని అరికట్టాలి

తీర ప్రాంతాల్లో ఇష్టానుసారం ఏర్పాటు చేస్తున్న పలు ఫార్మా కంపెనీలు రసాయన వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడం వల్ల మత్స్య సంపద నశించిపోతుంది. పట్టణాల్లో చెత్తాచెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను టన్నుల కొద్దీ ట్రాక్టర్ల ద్వారా తెచ్చి నిత్యం సముద్రాలలో పడివేయడంతో సముద్రజలాలు కాలుష్యం అవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సముద్రజలాల కాలుష్యం అరికట్టాలి.

–ఎన్.శివరాం, నెల్లూరు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వర్గ సిద్ధాంతం..కృష్ణార్పణం!

**సమకాలీన జ్ఞానం సృజన, ఆవిష్కరణ గుణం,సానుకూల దృక్పథం, ఇవికదా ప్రజల జీవితాల్లో ఇప్పుడు విప్లవాన్ని తీసుకొస్తోంది?ఈ యుగ లక్షణాన్ని విస్మరించి, ఇది విప్లవాల యుగం,ఆయుధంగా విప్లవిస్తే విజయం మనదే అని ఊదరగొట్టడంలో అర్థమేమైన కనిపిస్తోందా? నిజంగా ప్రజల్ని ప్రేమించే, వారి పురోభివృద్ధిని ఆకాంక్షించే వారెవరైనా ఈ విషయాన్ని పట్టించుకుని తమతమ పరిధిలో సరైన మార్గదర్శనం చేసినప్పుడే ప్రజల్లో చైతన్యం మరింత వికసిస్తుంది. కొత్తతరాలు భ్రమల నుంచి బయటపడతాయి. అలా బయటపడిన నవతరం హైదరాబాద్ హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ తదితర ప్రాంతంలో దర్శనమిస్తోంది. అసలు ఈ ప్రాంతమంతా ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికాను తలదన్నేలా కనిపిస్తుంది. అంతర్జాతీయ ఐటి కంపెనీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేసుకుని కొత్త పని సంస్కృతిని, సాంకేతికతను విస్తరిస్తున్నాయి. అటు బెంగళూరులోనూ దాదాపు ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో 'వర్గ సిద్ధాంతం' వాసనలు కనిపిస్తున్నాయా? సాంకేతిక సృజన శీలురు, సరికొత్త కలలతో కొత్త ప్రపంచంలో విహరించేవారే కనిపిస్తారు.**



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ప్రపంచ ఆర్థిక వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రీయల్ రెవల్యూషన్ కేంద్రంఏర్పాటు చేయనున్నారు. ఆ వేదిక ఎండి జెర్గన్స్, తెలంగాణ జీవశాస్త్రాల శాఖ డైరెక్టర్ శక్తినాగప్ప ఇటీవల దావోస్‌లో తెలంగాణ ఐటి– పరిశ్రమల శాఖమంత్రి కెటిఆర్ సమక్షంలో ఈ మేరకు ఒక ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇలాంటి కేంద్రాలు ఇప్పటికే ప్రపంచంలో 17చోట్ల పనిచేస్తున్నాయి. ఆరోగ్య పరిరక్షణపై జీవశాస్త్రాల అధ్యయనాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆసరాతో పరిశోధనలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని జినోమ్ వ్యాలీలో ఈ కేంద్రం అధ్యయనం–పరిశోధన శ్వాసగా పనిచేయనున్నది. ఇటు ఐటిరంగం, లాజిస్టిక్స్, అటు ఫార్మా రంగంలోనూ పెద్దఎత్తున పెట్టుబడుల వరద హైదరాబాద్‌ను ముంచెత్తుతోంది. దేశీయ–విదేశీ పెట్టుబడులు భారీ ఎత్తున రావడమంటే అది ఆర్థిక ప్రగతికి చిహ్నమని అందరికి తెలుసు. సరికొత్త టెక్నాలజీతో, కృత్రిమ మేథ ఆసరాతో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్న వర్తమానంలో మరోవైపు మావోయిస్టులు కో–ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ మావోయిస్టు పార్టీస్ అండ్ ఆర్గనైజేషన్స్ ఆఫ్ సౌత్ ఏసియా (కంపోసా)ను మళ్లీ తెరమీదకు తెచ్చారు. ఈసారి అమృత్ అనే కామ్రేడ్ పార్టీ తరపున సమన్వయ కర్తగా ఉంటారని కొంతకాలం క్రితం ఆ పార్టీ ప్రకటించింది. గతంలో ఈ పాత్రను కొంతకాలం కోబడ్‌గాంధీ, చెరుకూరి రాజకుమార్ అలియాస్ ఆజాద్, ముప్పాల లక్ష్మణరావు తదితరులు నిర్వహించారు. తాజాగా అమృత్ (అజ్ఞాత వ్యక్తి) రంగంలోకి వచ్చారు. ఒకప్పుడు ఫిలిప్పీన్స్, నేపాల్, మలేషియా మరికొన్ని దేశాల్లో మావోయిస్టులు క్రియాశీలంగా ఉన్నప్పుడు పరస్పర సహాయ–సహకారం సంఘీభావం కోసం ఈ వేదికకు శ్రీకారం చుట్టినా ఆశించినంత ఫలితమేమీ కనిపించలేదు. పొరుగున ఉన్న నేపాల్‌లో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రచండ మావో మార్గం వీడి అధికార పీఠమెక్కారు. ఫిలిప్పీన్స్‌లో బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన జోస్ మేరియా సిసాన్ ఇటీవల మరణించాడు. అక్కడి పీపుల్స్ ఆర్మీ పూర్తిగా పలచబడింది. కాంబోడియా, కొలంబియా సంగతి సరేసరి. లాటిన్ అమెరికా, ఆగ్నేయాసియా ఎటుచూసినా మావోవాదులు పూర్తిగా చతికిల బడ్డారు. చేతులెత్తేశారు. ఆ దృశ్యం స్పష్టాతిస్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితుల్ని సిద్ధాంత మత్తులో పడి అంచనా వేయడంలో మావోయిస్టులు పూర్తిగా విఫలమయ్యారు. వారి వ్యూహం, ఎత్తుగడలు ఈ విషయాన్ని తెలియచేస్తోంది. ఇప్పటికీ పాత పారిభాషిక పదాలు (జార్గాన్) విశ్లేషణలు వారు వినిపించడం విడ్డూరం. నలభై ఏళ్లకుముందే కమ్యూనిస్టు చైనాలో అనూహ్యమైన మార్పుల్ని అప్పటి నాయకుడు డెంగ్ జియావో పింగ్ ప్రవేశపెట్టాక ఆర్థిక సంస్కరణలు




పెద్ద ఎత్తు చేపట్టాక, మరోపక్క సోవియట్ యూనియన్ కుప్పకూలినాక, భారత మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో మూడు దశాబ్దాల క్రితమే ఆర్థికసరళీకరణ, సంస్కరణలు ప్రారంభమయ్యాక, ఆ ఒరవడి బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో మావో కాలం నాటి విశ్లేషణలు, సూక్తులు, సిద్ధాంతాలు, ఎత్తుగడలు ఎలా చెల్లుబాటవుతాయి? అన్న ప్రశ్న వేసుకోకుండానే భారత మావోయిస్టులు ఇంకా కంపోసా' పునరుద్ధరణ గూర్చి కలలుగనడం అందుకోసం అమృత్ పేరును ప్రకటించడం పసలేని వ్యవహారం తప్ప మరొకటి కాదు. ఒకప్పుడు 'కంపోసా'లో నామ మాత్రంగానైనా ఉన్న పార్టీల సంస్థల,వ్యక్తుల ఇప్పుడున్న పరిస్థితి ఏమిటి? వారి దేశాలు ఆర్థిక సంక్షోభాలు, సమస్యలు సుడిగుండాల్లో చిక్కుకుని సతమతమవుతుంటే వీరెలా విప్లవశక్తులకు ఊపిరి లూదుతారు? ఇలాంటి ప్రయోగాలు గతంలో ఎన్నో జరిగినా అవి గొప్ప ఫలితాలనివ్వలేదు. మఖలో పుట్టి పుబ్బలో మాడిన చందంగానే అయ్యాయి. కాలయాప, ఉన్నకొద్దిపాటి వనరులు, శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం కావడం తప్ప ఒరిగిందేమీలేదు. ఇది నగ్నసత్యం. అయినా ఇంకా ఇంకా ప్రయోగాలు చేస్తామంటే అదెలా ప్రజానుకూల ప్రయత్నమవుతుందని తమని తాము మావోలు ప్రశ్నించుకోవలసిన సందర్భమిది. ఇది బహుళ ధృవ ప్రపంచం. గతంలో మాదిరి ఏకధృవ ప్రపంచ కాన్సెప్ట్ కనుమరుగైంది. దాంతో ఇప్పుడు శత్రువు ఎవరో తేల్చుకోలేని, పోల్చుకోలేని పరిస్థితితో సాయుధ పోరాటం,గెరిల్లాదండు, లాంగ్‌మార్చ్, విముక్తి ప్రాంతాల ఏర్పాటు అన్న వ్యూహం, ఎత్తుగడ నిరర్థకం. ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతున్న సందర్భంలో అలాంటి ఆలోచనలు పూర్తిగా అపరిపక్వమైనవి. నాల్గవ పారిశ్రామిక విప్లవ ఫలితాలు శిఖరాయమానంగా ప్రపంచ ప్రజలకు సామాన్యులకు అందుతున్న విషయం కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నా ఇంకా ఇది అర్ధవలస, అర్ధ భూస్వామ్య, సామ్రాజ్యవాద ధోరణిగల దేశమని విశ్లేషించి, వాస్తవ దూరమైన అంశాలను ప్రజల ముందుపెడితే దానివల్ల జన చైతన్యం వెల్లివిరుస్తోందా? సమకాలీన జ్ఞానం వికసిస్తోందా? సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయా? గొప్ప కాంతి పుంజం ఏదైనా దారి చూపుతుందా? లేదు. కళ్లెదుటి జీవనానికి, సిద్ధాంత కళ్లద్ధాంతాలతో మావోలు చెబుతున్న దానికి పొంతన కుదరక ప్రజలు, కార్యకర్తలు, సానుభూతిపరులు గందరగోళపడుతున్నారు తప్ప అద్భుతమేదీ చోటు చేసుకోవడం లేదు. సమకాలీన జ్ఞానం సృజన, ఆవిష్కరణ గుణం,సానుకూల దృక్పథం, ఇవికదా ప్రజల జీవితాల్లో ఇప్పుడు విప్లవాన్ని తీసుకొస్తోంది?ఈ యుగ లక్షణాన్ని విస్మరించి, ఇది విప్లవాల యుగం,ఆయుధంగా విప్లవిస్తే విజయం మనదే అని ఊదరగొట్టడంలో అర్థమేమైన కనిపిస్తోందా? నిజంగా ప్రజల్ని ప్రేమించే, వారి పురోభివృద్ధిని ఆకాంక్షించే వారెవరైనా ఈ విషయాన్ని పట్టించుకుని తమతమ పరిధిలో సరైన మార్గదర్శనం చేసినప్పుడే ప్రజల్లో చైతన్యం మరింత వికసిస్తుంది. కొత్తతరాలు భ్రమల నుంచి బయటపడతాయి. అలా బయటపడిన నవతరం హైదరాబాద్ హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ తదితర ప్రాంతంలో దర్శనమిస్తోంది. అసలు ఈ ప్రాంతమంతా ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికాను తలదన్నేలా కనిపిస్తుంది. అంతర్జాతీయ ఐటి కంపెనీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేసుకుని కొత్త పని సంస్కృతిని, సాంకేతికతను విస్తరిస్తున్నాయి. అటు బెంగళూరులోనూ దాదాపు ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో 'వర్గ సిద్ధాంతం' వాసనలు కనిపిస్తున్నాయా? సాంకేతిక సృజన శీలురు, సరికొత్త కలలతో కొత్త ప్రపంచంలో విహరించేవారే కనిపిస్తారు. వర్గసిద్ధాంతం అంతటా లుప్తమైన వైనం స్పష్టంగా అగుపిస్తోంది. కర్ణాటక నుంచి తెలంగాణలోకి ప్రవేశించే కృష్ణానదిలో ఆ సిద్ధాంత వాసనలు కొట్టుకుపోయాయి. కృష్ణార్పణం. ●

# ఎన్నికల చుట్టూ పార్టీల కూటములు!

బొల్లిముంత సాంబశివరావు

సాధారణ ఎన్నికలకు ఇంకా 15 నెలలు ఉండగానే పాలక రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల ఎత్తుగడలు, కలసివచ్చే పార్టీలతో కూటమి ఏర్పాటు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. పరస్పర విమర్శలు, వాదోపవాదాలు కొనసాగిస్తున్నాయి. జాతీయ స్థాయిలో,రాష్ట్రాల స్థాయిలో కూటముల కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే ఎన్డీయే కూటమి, యూపిఏ కూటములు ఉండగా వీటికి వ్యతిరేకంగా కెసిఆర్,కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్‌లు కలిసి కూటమి ఏర్పాటు ప్రయత్నాలు తీవ్రతరం చేస్తున్నారు.సిపిఐ, సిపిఐ(యం) పార్టీలు ఇందులో చేరేందుకు సిద్ధమవుతూ, మరోవైపు యూపిఏ భాగస్వామ్య ప్రాంతీయ పార్టీలైన డియంకె, ఆర్‌జేడి, పార్టీలతో ఎన్నికల పొత్తులో కొనసాగుతున్నాయి. ఈ పార్టీల కూటముల రాజకీయ లక్ష్యంఎన్నికల్లో గెలిచి అధికారంలోకి రావడం. అందుకు ఎన్‌డిఏ, యూనిఏ కూటములను ఓడించడం. అంటే అధికారమే వీరి ప్రధానలక్ష్యం. ఆర్థిక విధానాల అమలు గురించి సామ్రాజ్యవాదం, బడా పెట్టుబడిదారుల బహుళజాతి సంస్థల దోపిడీ గురించి దేశ వనరుల వినియోగం గురించి భూసంస్కరణల,పారిశ్రామిక విధానం గురించి ఈ పార్టీలకు ఒకే విధానం ఉంది. ఆచరణలో ఈ పార్టీలన్నీ సామ్రాజ్యవాదుల, బడా పెట్టుబడిదారుల, భూస్వాముల అనుకూల విధానాలనే అనుసరిస్తున్నాయి. మోడీకి వ్యతిరేకంగా జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రస్థాయిలో ప్రాంతీయ పార్టీలై డిఎంకె, టియంసి. సమాజ్‌వాది, ఆర్‌జెడి తదితర పార్టీలు మోడీ విధానాలను వ్యతిరేకిస్తున్నాయి. రాష్ట్రాల హక్కులు హరించబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీలైన ఆమ్‌ఆద్మీ, టి.ఆర్.ఎస్ పార్టీ ఇప్పుడు జాతీయ పార్టీలుగా పరిణామం చెందాయి. ఈ పార్టీలు రాష్ట్రంపై కేంద్రం పెత్తనాన్ని వ్యతిరేకిస్తున్నాయి. కెసిఆర్ నాయకత్వాన బిఆర్‌ఎస్‌పార్టీ రాజ్యాంగాన్ని తిరిగిరాయాలంటున్నది. పరిపాలనా విధానంలో మాత్రం ఈ పార్టీలన్నీ ప్రజావ్యతిరేక విధానాలే అనుసరిస్తున్నాయి. మోడీ విధానాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ జోడోయాత్ర ప్రారంభించారు. మోడీ విధానాలపై విమర్శలు గుప్పిస్తున్నారు.మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలని పిలుపు ఇస్తున్నారు. రాహుల్‌గాంధీ ఈ సందర్భం



గా ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ నాయకత్వాన ఉన్న యూపిఏ ప్రభుత్వం, మతాలను, కులాలను ఉపయోగించలేదా, ప్రజా ఉద్యమాలను, గిరిజన ఉద్యమాలను రక్తపుటేర్లలో ముంచలేదా? ఉద్యమకారులను నిర్బంధించే ప్రమాదకర చట్టాలు చేయలేదా? రాష్ట్రాలకు ఉన్న హక్కులను హరించే విధానాలు అమలు జరపలేదా? కాంగ్రెస్ పాలనలోనే బాబ్రీమసీద్ కూల్చివేయబడలేదా? ప్రభుత్వరంగ సంస్థల్లోకి ప్రైవేట్ పెట్టుబడులను ఆహ్వానించలేదా? బహుళజాతి సంస్థలకు ద్వారాలు బార్లా తెరవలేదా?ప్రపంచ బ్యాంక్, ఐయంఎఫ్ విధానాలను అమలు జరపలేదా? సామ్రాజ్యవాదుల ప్రయోజనాలు కాపాడలేదా? కాంగ్రెస్ అనుసరించిన విధానాలనే మోడీ ప్రభుత్వం మరింతదూకుడుగా అమలు జరుపుతున్నది. అందువలన రాహుల్‌గాంధీ జోడో యాత్ర ప్రజల ప్రయోజనాల కోసం కాదు, యూపిఏ కూటమిని తిరిగి అధికారంలోకి తీసుకురావడం కోసమే. బిజెపిని వ్యతిరేకించే అన్నిపార్టీల లక్ష్యం ఎన్డీయే కూటమిని రానున్న ఎన్నికల్లో ఓడించి, మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించడమైనప్పుడు ఈ పార్టీలన్నీ కలిసి ఎందుకు ఐక్యంగా కార్యాచరణ చేయడం లేదు. కాంగ్రెస్ పార్టీతో ఫ్రంట్ కట్టమని, దాన్ని ఓడిస్తామని బిఆర్‌ఎస్, ఆమ్‌ఆద్మీ, సమాజ్‌వాది పార్టీలు ఎందుకు చెబుతున్నాయి. మోడీ ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకే బిఆర్‌ఎస్ ఏర్పాటయిందని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రచారం చేస్తున్నారు. ఆయన విధానాలు, మోడీ విధానాలకు భిన్నంగా ఉన్నాయా? ఈ అధికార కూటముల్లో సిపిఐ, సిపిఐ(యం) పార్టీలది విచిత్రమైన విధానం.జాతీయ స్థాయిలో ఎన్డీయేకు వ్యతిరేకంగా ఏర్పడే కూటమిలో కాంగ్రెస్ ఉండాలని సిపిఐ అంటుంది. రాహుల్ జోడోయాత్రకు మద్దతు తెలిపి ముగింపు సభలో పాల్గొంటున్నది. మరొకపక్క కాంగ్రెస్‌ను వ్యతిరేకించే బిఆర్‌యస్, ఆమ్‌ఆద్మీ, సమాజ్‌వాది పార్టీలతో కూటమి అంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీకి వ్యతిరేకంగా తాము వ్యతిరేకించే బిజెపితోపొత్తు కోసం ఆరాటపడుతున్న టిడిపి,జనసేనతో ఎన్నికల పొత్తుకు సిద్ధమయ్యాయి. దీన్ని అవకాశవాద రాజకీయమనరా! దేశంలో ఇందిరాగాంధీ సంస్కరణలను సమర్థించడం, ఆంధ్రప్రదేశ్ 1985 టిడిపితో పొత్తు, ఇతర రాష్ట్రాల్లో పొత్తుల వలన సిపిఐ, సిపిఐయం పార్టీలు తమ శ్రేణులను ఎలా కోల్పోయి బలహీనపడింది, పేదలు పార్టీకి దూరమై పాలక పార్టీలవైపు వెళ్లింది చూశాం. అదే తప్పిదాన్ని నేడు కొనసాగిస్తున్నాయి. విశాల ప్రజా ఉద్యమ నిర్మాణం కోసం విప్లవ కమ్యూనిస్టు పార్టీలతో సిపిఐ, సిపిఎం పార్టీలు ముందుకు రావాలి. ●

# రైతు రాజ్యం బిఆర్‌ఎస్‌తో సాధ్యమేనా?

మోటె చిరంజీవి

నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న మాటను నిజం చేస్తూ తెలంగాణ ఉద్యమాన్ని భుజాలు ఎత్తుకొని తెలంగాణ స్వరాష్ట్రం సాధించిన తర్వాత 9ఏళ్ల పాలనలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ,సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న టిఆర్‌ఎస్ పార్టీ బిఆర్‌ఎస్ పార్టీగా అవతరించి ఖమ్మంలో అనుకున్న దానికంటే ఎక్కువ మందితో సభ నిర్వహించి, దేశంలో అధికారంలోకి వస్తే ఏమి చేస్తాం అన్న భావనను దేశ ప్రజలందరికీ తెలిసేలా, దేశం గర్వించేలా చేశారు ముఖ్యమంత్రి కెసిఆర్. బిఆర్‌ఎస్ పార్టీ ఏకైక అజెండా సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కోసం ముందుకువస్తుంది అనే విషయాన్ని చెప్పకనేచెప్పారు. 'ఆప్ కి బార్ కిసాన్ సర్కార్' అనే రణ నినాదంతో కేంద్రంలో ఉన్న అధికార పార్టీపై కోరుకు శంఖారావడం పూరించారు.రైతును రాజు చేయాలన్న సంకల్పంతో, అనేక సంక్షేమ పథకాలను రైతుబంధు, రైతుబీమా వంటి అత్యద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తూ, వాటిని దేశంలో అమలు చేయాలని, కేంద్రం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండకట్టి, రైతులకు, రైతుకుటుంబాలకు ఆపన్నహస్తం అందించారు. రైతు కేంద్రంగా అనేక చారిత్రక ఉద్యమాలు జరిగాయి. ఆంగ్లేయుల పాలనలోనే దేశంలో భూసంస్కరణల కోసం రైతులు ఉద్యమించారు. సిస్తులు చెల్లించని రైతుల నుంచి భూములను లాక్కున్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నినదించారు. దున్నే వాడిదే భూమి అనే నినాదంతో రైతన్నలు 1768 నుంచి 1800 వరకు ఆంగ్లేయులతో పోరాడారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత జై జవాన్, జైకిసాన్ లాంటి ఎన్నో నినాదాలు రాజకీయాల్లో రైతుల ప్రాధాన్యాన్ని చాటిచెప్పాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ విధానాలకు వ్యతిరేకంగా 1994లో దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు సాగాయి. అప్పటి నాయకులు నిరంతరం రైతు సమస్యలను పరిష్కరించడం కోసం అనేక రైతు ఉద్యమాలు చేశారు. మాజీ ఉప ప్రధాని దేవీలాల్ 60వేల కోట్ల పంట రుణాలను రద్దు చేయించడం జరిగింది. మొన్నటికి మొన్న ఇప్పుడున్న కేంద్రప్రభుత్వంపైన కేంద్రం తీసుకువచ్చిన వ్యవసాయ వ్యతిరేక చట్టాలను తొలగించడం కోసం రాకేష్ టికాయత్ లాంటి వారు, అనేక మంది రైతులను కలుపుకొని దేశ రాజధానిని వేదికగా చేసుకొని ఉద్యమాలు చేసి, అనేక పార్టీల మద్దతును కూడగట్టి, చట్టాలను తొలగించడం కోసం కేంద్రం వెనక్కి తీసుకునేలా చేసి విజయం సాధించాడు. అందులో కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి మద్దతు తెలిపింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తొమ్మిదేళ్ల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు సంవత్సరానికి



ఒక్కపంటే తీసేవారు. కానీ ప్రాజెక్టులు నిర్మించి, భూగర్భజలాలు పెంచి సంవత్సరానికి మూడ పంటలు తీస్తున్నారు రైతులు. దిగుబడి పెరిగింది, రాబడి పెరిగింది. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతుబీమా,సబ్సిడీ ద్వారా అందించేటువంటి వివిధ రకాల పనిముట్లు, విత్తనాలు, మొక్కలు ఇలా చాలా రకాలుగా ఇస్తున్న ప్రభుత్వం గొప్పదని కితాబునిస్తున్నారు. అసలైన రైతు రాజ్యం తెలంగాణలో ఉందని అన్ని రాష్ట్రాల రైతులు చూస్తున్నారు. కారణం ఇక్కడ రైతే రాజు, రైతు సంక్షేమ ప్రభుత్వమే నడుస్తుంది. ఏటా కొన్ని వేలకోట్ల ఖర్చుతో వ్యవసాయ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రైతు బాగుకోసం పరితపిస్తుంది బిఆర్‌ఎస్ ప్రభుత్వం. రాష్ట్రం ఏర్పడగానే రైతు సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయరంగంపైన దృష్టి కేంద్రీకరించిన ముఖ్యమంత్రి ఆలోచన దృక్పథంతో విద్యుత్ నుంచి సాగునీటి వరకు ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ సాధ్యంకానీ రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టు, ఎరువులు, విత్తనాల సరఫరా, రైతువేదికలు, కల్లాలు, చేపల పంపిణీ, గొర్రెల పంపిణీ, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపుతున్నారు. రైతుల కోసం ఇన్పుట్ సబ్సిడీతోపాటు, డ్రిప్పు పథకానికి సబ్సిడీ ఇస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారు. ఒకప్పుడు పంట పొలాల దగ్గరికి రైతులు వెళ్లి నీళ్లు కట్టాలంటే కరెంటు ఎప్పుడు పోతుందో తెలియదు. ఎప్పుడొస్తుందో తెలియదు. రాత్రిపూట బాయిల దగ్గరికి, పొలాల దగ్గరికి పోయిన రైతుకు కరెంటు కష్టాలు, దారినపోతుంటే ఏమైతదో తెలియదు. ఇంటికి క్షేమంగా వస్తాడో రాడో తెలియదు. మరి ఇప్పుడు 24గంటల కరెంట్‌తో, రోజు మొత్తంలో ఎప్పుడైనా బాయికాడికి పోయి నీళ్లు కట్టుకునే పరిస్థితి. బోర్లు ఎండిపోయి బీడుపడ్డ పొలాలు, నెర్రలు బారిన పొలాలు, ఇదివరకు కనబడేవి. ఇప్పుడు ఎటు చూసినా పచ్చటి తివాచీ పరిచినట్టు తెలంగాణ నేల కనబడుతుంది. కులవృత్తులు వారిని ప్రోత్సహించేందుకుగాను శ్వేతవిప్లవం, నీలి విప్లవంతో వినూత్న మార్పులు వచ్చాయి. మాంసాన్ని ఉత్పత్తి చేయడానికి కోళ్లపెంపకం, గొర్రెల,మేకల పెంపకాన్ని సైతం ప్రోత్సహిస్తుంది. వ్యవసాయం అంటే పంటలు పండించడమే కాకుండా, పెంపుడు జంతువుల పెంపకంతో పాటు ఆర్థికంగా ఎదగడానికి, అనేక నూతన సంస్కరణలు చేసి అన్ని రకాలుగా తోడ్పాటును అందిస్తున్నారు. అన్నదాతకు ఆసరాగా అన్నితానై పెట్టుబడి సహాయం నుంచి మొదలుకొని, పంట పెట్టడం కోసం విత్తనాలు ఇచ్చి, తక్కువ ధరలో ఎరువులు ఇచ్చి, పంట చేతికి వచ్చినాక రైతు వేదికల ద్వారా, ఐకెపిల ద్వారా పంటలను కొనుగోలు చేస్తూ రైతులకు బంధువు ఆసరా అవుతూ రైతుల కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్న మనోధైర్యాన్ని రైతు గుండెల్లో నింపింది ప్రభుత్వం. ●

# ఈరోడ్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థికి కమల్ మద్దతు



**చెన్నై, జనవరి 26:** వచ్చే నెల 27న తమిళనాడులోని ఈరోడ్ తూర్పు నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికలో డిఎంకెసారథ్యంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయెన్స్ అభ్యర్థిగా కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి ఇవికెఎస్ ఇళంగోవన్ బరిలోకి దిగారు. మక్కల్ నీది మయ్యం చీఫ్ కమలహాసన్ ఆయనకు బేషరతు మద్దతు ప్రకటించారు. ఇళంగోవన్ తనయుడు తిరుమహాన్ ఎవెరా మరణంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికల బరిలోకి దిగుతున్న ఇళంగోవన్ ఇటీవల కమల్‌ను కలిసి మద్దతు కోరారు.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న మహమ్మారి ప్రభావం

## 67.41కోట్లకు పెరిగిన కేసులు - 67.52 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, జనవరి 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఒక్కరోజులోనే 1.26 లక్షలకు పైగా కొత్తగా కరోనాబారిన పడినట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా చిన్న దేశాల్లోనే ఈ తాకిడి మరింత ఎక్కువగా ఉంది. గురువారం నాటికి ప్రపంచదేశాల్లో 67.41 కోట్లమందికి కరోనాసోకి 67.52 లక్షలమందిచనిపోయారు. మరో 43, 755 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలో 64.61 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.12 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24. 45కోట్లమందికికరోనాసోకి వారిలో 20. 02 లక్షలమందిచనిపోయారు. మరో 66 15 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.35 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.31కోట్లమంది కరోనా బారినపడితే వారిలో 15.94 లక్షల మంది చనిపోయారు. మరో 9004 మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 11.79 కోట్లకుపైబడితే మరో 35.63 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.22కోట్లకు పైగా కరోనా బాధితులుండగా వారిలో 15.26 లక్షలమందిచనిపోయారు. మరో 17,216 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 19.67కోట్లకుపైగా నమోదు కాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.76 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.46 లక్షల మంది చనిపోయారు. మరో 10,265 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,27, 863 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,481 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.54,234 మందిపరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.38 కోట్ల కుపైగా కరోనా బాధితులుంటే వారిలో 24,682 మంది చనిపోయారు. రికవరీలు 1.36 కోట్లకు పైగా నమోదు కాగా 1,64,329 మంది మృత్యువుతో పోరాటం చేస్తున్నట్లు ఆరోగ్య సంస్థకు నివేదికలందాయి.

# మేయర్ ఎన్నికపై సుప్రీంను ఆశ్రయించిన ఆప్!

## తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్



**న్యూఢిల్లీ, జనవరి 26:** ఢిల్లీమేయర్‌పదవిపై నెలకొన్న రాజకీయ వివాదంపై ఆప్ మేయర్ అభ్యర్థి షెల్లీ ఒబరాయ్, నేత ముకేష్ గోయల్‌లు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్‌చేసారు. నామినేటెడ్ కౌన్సిలర్లకు ఎలాంటి ఓటుహక్కు ఉండదని వారుప్రకటించారు. అంతేకాకుండా ఆప్ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టుకు కూడా వెళ్లేందుకు నిర్ణయించింది. ఆప్ అభ్యర్థి గురువారమే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మేయర్‌పదవికి నిర్ణీత గడువులోపే ఎన్నికలునిర్వహించాలని ఆదేశించాలనికోరుతూ ఆమె పిటిషన్ దాఖలుచేసారు. శుక్రవారం ఆమెపిటిషన్‌పై విచారణచేస్తారని తేలింది. అంతేకాకుండా ఆమ్ ఆద్మీపార్టీ పది మంది నామినేటెడ్ కౌన్సిలర్లను ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోకుండా చూడాలని కోరింది. మేయర్ ఎన్నికలు రెండోసారి ఈనెలలోనే స్తంభించిపోయాయి. కొత్తగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేషన్‌పరంగా నామినెటడ్ సభ్యుల ఓటింగ్‌పైనే వివాదం నడుస్తోంది. ఆప్ ఖచ్చితమైన మెజార్టీతో గెలిచింది. అయితే ప్రిసైడింగ్ అధికారి వైఖరిని దుయ్యబడుతోంది. బిజెపి అక్రమ విధానాలను అవలంభించి మేయర్ ఎన్నికల్లో గెలవాలనిచూస్తోందని ఇదొక పెద్ద కుట్రగా బిజెపి అమలుచేస్తోందని ఆప్ ప్రభుత్వం ఆరోపించింది. లెఫ్టినెంట్ గవర్నర్ నియమించిన ప్రిసెండింగ్ అధికారి బిజెపి ప్రతినిధి అని ఆప్ ప్రభుత్వం ఆరోపించింది. 15 ఏళ్ల తర్వాత ఢిల్లీమున్సిపాలిటీలో బిజెపి ఘోరపరాజయం చవిచూసింది. మంగళవారం రెండోసారి వాయిదాపడటంతో బిజెపి కౌన్సిలర్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్లకార్డులుచేతబట్టి ఆప్ పార్టీపై దుమ్మెత్తిపోసారు. మేయర్ ఎన్నికల్లో పోటీకి ఆప్ పరారవుతోందంటూ ఎద్దేవాచేసారు. వాయిదా పడిన తర్వాతకూడా ఆప్ సభ్యులు సీట్లలోనే కూర్చుండిపోయారు. పార్టీ వెంటనే హాజరైన వారి సంఖ్యను లెక్కించింది. అంతకుముందు జనవరి 6వ తేదీ కూడా వాయిదాపడింది. ఆప్, బిజెపి అభ్యర్థుల నిరసనలతో వాయిదా అనివార్యం అయింది. 250 వార్డుల్లో ఆప్ 134 వార్డులను గెలుచుకుంది. బిజెపి 104 స్థానాలు గెలిచింది. దేశరాజధాని ఢిల్లీలో బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉన్న అధికారాలతో పాలన కొనసాగిస్తోందన్న ఆరోపణలున్నాయి. రాష్ట్రప్రభుత్వం తన అధికారాలను తాను చూపిస్తోంది. పౌర సమస్యలన్నీ కూడా రాష్ట్రానికే ఉండాలని, కోరిన ఆప్ ఇటీవలే బిజెపినుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంది. అంతేకాకుండా బిజెపినుంచి ఢిల్లీ కౌన్సిల్‌ను సాధించింది. మేయర్‌పదవి అనేది ఏడాదికి ఒకరు చొప2న రొటేషన్ పద్ధతి ఉంటుంది. మొదటి సంవత్సరాన్ని మహిళలకు కేటాయించారు.

పదేళ్లలో నగరానికి ఒక మహిళమేయర్ కావడం ఇదే మొదటిసారి అని ఆప్ వాదిస్తోంది. గత ఏడాది ఢిల్లీపరిధిలోని మూడు మున్సిపల్‌కార్పొరేషన్‌లను రాష్ట్రప్రభుత్వం ఒకే మున్సిపాలిటీగా విలీనంచేసింది.



# మైక్‌టైసన్‌పై అత్యాచార ఆరోపణలు

**వాషింగ్టన్, జనవరి 26:** ప్రపంచ మాజీ హెవీ వెయిట్ ఛాంపియన్ మైక్ టైసన్‌పై మరోసారి అత్యాచారం ఆరోపణలు వచ్చాయి. 1990ల్లో తనపై టైసన్ అత్యాచారం చేశారంటూ ఆరోపిస్తూ ఓ మహిళ న్యూయార్క్ న్యాయస్థానంలో దావా వేశారు. న్యూయార్క్ ఆల్బనీలోని ఓ నైట్ క్లబ్‌లో మైక్ టైసన్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని అప్పటి నుంచి కొన్నేళ్లపాటు తాను శారీరకంగా, మానసికంగా ఎంతగానో వేదనకు గురైనట్లు తెలిపారు. ఇందుకుగాను 5 మిలియన్ డాలర్లు చెల్లించాలని దావాలో పేర్కొన్నారు. అయితే 1990 మొదట్లో తనపై లైంగిక దాడి జరిగిన ఆ మహిళ పేర్కొన్నప్పటికీ ఖచ్చితంగా ఏ రోజు ఆ ఘటన జరిగిందనే విషయాన్ని మాత్రం ఆమె వెల్లడించలేదు. ప్రపంచ హెవీ వెయిట్ ఛాంపియన్‌గా 1987 నుంచి 1990 వరకు కొనసాగిన మైక్ టైసన్ జీవితం రింగు బయట మాత్రం అల్లకల్లోలంగా ఉండేది.

1980 చివర్లో నటి రాబిన్ గీవెన్స్‌ను పెళ్లాడిన ఆయన కొద్దికాలానికే విడాకులు తీసుకున్నాడు. ఆ సమ యంలో టైసన్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన గీవెన్స్ వారి దాంపత్యం హింస, వినాశనంతో కొన సాగిందంటూ విడాకుల పత్రాల్లో పేర్కొ న్నారు. అనంతరం కొద్దికాలానికి ఇండియానా పోలిస్‌లో దేసిరీ వాషింగ్టన్ అనే మోడల్ మైక్ టైసన్ తనపై అత్యాచారానికి పాల్పడినట్లు ఫిర్యాదు చేసింది.

# పేదలకు రూ.20తో వైద్యం

## ఆదర్శంగా నిలుస్తున్న విశ్రాంత సైనిక వైద్యుడు

**భోపాల్, జనవరి 26:** పేదలకు సేవ చేయాలన్న సంకల్పం వెనకడుగు వేయనివ్వలేదు. కుటుంబ సభ్యులు వారిస్తున్నా వినకుండా రూ.2కే వైద్యసేవలు అందించడం మొదలు పెట్టారు. ఇప్పటికీ రూ.20కే వైద్యం చేస్తున్న అతడిని భారత ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. ఆయనే మధ్యప్రదేశ్‌కు చెందిన విశ్రాంత సైనిక వైద్యుడు మునీశ్వర్ చందర్ దావర్. పేద ప్రజలపై ఆయనకున్న ప్రేమ, సేవ చేయాలనే ప్రగాఢ వాంఛ, జీవనయానం ఎందరికో ఆదర్శప్రాయం. దావర్ 1946, జనవరి 16న పాకిస్థాన్‌లోని పంజాబ్‌లో జన్మించారు. స్వాతంత్ర్యం అనంతరం భారత్ నుంచి పాక్ విడిపోయిన తర్వాత ఆయన కూడా ఇండియాకు వచ్చేశారు. 1967లో జబల్‌పూర్‌లో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. ఆ తర్వాత 1971లో భారత్, పాక్ యుద్ధ సమయంలో యేడాదిపాటు సైనిక వైద్యుడిగా సేవలందించారు. ఆయన సర్వీసులో ఉన్నప్పుడే సెలవుల్లో వచ్చి చుట్టుపక్కల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించే వారు. పదవీ విరమణ చేసిన తర్వాత జబల్‌పూర్‌లో ఉంటున్న పేదలకు కేవలం రూ.2 నామమాత్రపు ఫీజుతో వైద్య సేవలు అందించడం మొదలు పెట్టారు. అప్పటి నుంచి నిరంతరాయంగా వేద్య సేవలు అందిస్తూనే ఉన్నారు. ఇప్పుడు కూడా కేవలం రూ.20 మాత్రమే ఫీజు తీసుకోవడం గమనార్హం. ఇంత తక్కువ ఫీజుతో సేవలు అందించడం ఆయన బంధువులు కొందరికి నచ్చలేదు. ఇంకొందరు వద్దని వారించారు. అయినప్పటికీ వారి వాదనను సున్నితంగా తిరస్కరించిన దావర్ తన మనసు చెప్పిన విధంగా ముందుకెళ్లారు. పేద ప్రజలకు తక్కువ ఫీజుతోనే వైద్య సేవలు అందిస్తూ వారి మనసుల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నాడు. పేదవారి పట్ల ఆయనకున్న అభిమానాన్ని, ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం తాజాగా ఆయన్ను పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది. భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించిన తర్వాత ఆయన తన అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. కష్టపడి పని చేస్తే ఖచ్చితంగా గుర్తింపు వస్తుందన్నారు. అయితే కొన్నిసార్లు అది ఆలస్యం కావొచ్చన్న ఆయన ప్రజల ఆశీస్సుల వల్లే ఈ పురస్కారం వరించిందన్నారు. తక్కువ ఫీజు తీసుకుంటుండంపై మా ఇంట్లో చాలా సార్లు చర్చ జరిగింది. కానీ పేద ప్రజలకు సేవ చేయాలన్న నా కోరికను కుటుంబసభ్యులంతా అర్థం చేసుకున్నారు. పేద ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం. అందుకే ఫీజును పెంచలేదు. ఓపికతో కష్టపడి పని చేస్తే విజయం సాధించడం పక్కా. దీని వల్ల ఎంతో గౌరవం దక్కుతుంది అని అంటున్నారు.




# సీతారాముల విగ్రహాలకోసం నేపాల్ నుంచి ప్రత్యేక శిలలు

**అయోధ్య, జనవరి 26:** అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రామమందిరంలో విగ్రహాల రూపకల్పనకు శిలలను నేపాల్ నుంచి రప్పిస్తున్నారు. రాముడు సీత విగ్రహాలను పవిత్ర రామమందిరంలో ఏర్పాటుచేసేందుకు వాటిని అత్యుత్తమంగా తీర్చిదిద్దుతున్నారు. నేపాల్‌లోని గండకి నదివద్ద లభించే ప్రత్యేక ఏక శిలను రప్పించినట్లు అయోధ్య ట్రస్టు వెల్లడించింది. గండకినదిసమీపంలోని ముక్తినాథ్‌ప్రాంతంనుంచి రెండు భారీ ఏకశిలలను అయోధ్యకు పంపించారు. విష్ణుమూర్తిప్రతిరూపాలుగా భావించే ఈ సాలిగ్రామ్ శిలలను పంపించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ విగ్రహాలను వచ్చే ఏడాది మకర సంక్రాంతినాటికి పూర్తిచేస్తారని అయోధ్య ట్రస్టు వెల్లడించింది. నేపాల్‌రాజు జనకమహారాజు తనయగా అయోధ్య రాముడిని వివాహం ఆడినందున రెండు దేశాలమధ్య పరస్పర ఆధ్యాత్మికత, హిందూత్వం కొనసాగుతున్నదని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. నేపాల్‌లోని జనక్‌పూర్‌లో కూడా రామనవమి రోజున భక్తులు వేడుకగా నిర్వహిస్తారు. అలాగే సీతారాముల వివాహాన్ని శుక్లపక్షంలోని ఐదో రోజున నిర్వహిస్తారు. ఈ తేదీ సుమారుగా నవంబరు, డిసెంబరు మాసాల్లోనే ఉంటుందని అంచనా. రామ జన్మ భూమి రామమందిర్‌ట్రస్టు ఇన్‌ఛార్జి ప్రకాష్ గుప్తా మాట్లాడుతూ విఎస్‌ఎస్ జాతీయ కార్యదర్శి రాజేంద్ర సింగ్ పంకజ్ నేపాల్‌లోని ముస్తాంగ్‌జిల్లానుంచి బయలుదేరారని ఈ రెండు పవిత్ర శిలలను తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. శుక్రవారానికి అయోధ్యకు చేరుకుంటారని తెలిపారు. ఈ రెండుశిలలు ఐదునుంచి ఆరు అడుగుల ఎత్తు, నాలుగు అడుగుల వెడల్పుతో ఉంటాయని ఈ రెండింటినుంచే రామ్‌లాల విగ్రహాన్ని తీర్చిదిద్ది ప్రధాన మందిరంలో ఉంచుతారు. రామునితోపాటు సీతాదేవి విగ్రహాన్ని కూడా వెంటవెంటనే ఏర్పాటుచేస్తారు. ఈ రెండు శిలలు 18 టన్నులు ఒకటి మరోటి 12 టన్నుల బరువుతో ఉన్నాయి.

# గర్ల్‌ఫ్రెండ్ కోసం 13 ఖరీదైన బైకుల చోరీ!

**ముంబయి, జనవరి 26:** గర్ల్‌ఫ్రెండ్‌కు దగ్గర కావడం కోసం 19 యేళ్ల ఓ యువకుడు దొంగగా మారిన ఘటన మహారాష్ట్రలో జరిగింది. మొత్తం 13 ఖరీదైన బైకుల్ని తస్కరించిన ఆ యువకుడు థానే జిల్లాలోని కల్యాణ్ ప్రాంతంలో పోలీసులకు చిక్కాడు. బైకులు దొంగిలించిన యువకుడి పేరు శుభంభాస్కర్ పవార్. తాను ఈ దొంగతనాలకు పాల్పడింది తన ప్రేయసిని సంతోష పెట్టడానికేనని పోలీసుల దర్యాప్తులో ఈ యువకుడు చెప్పాడు. ఆ 13 బైకుల విలువ రూ.16 లక్షలకుపైగా ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. లాతూర్, సోలాపూర్, పూణెల్లో ఈ బైకుల్ని చోరీ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో ఆ యువకుడు వెల్లడించాడు.

# మోడీకి షాకిచ్చిన అమెరికా బిబిసి డాక్యుమెంటరీపై యూటర్న్!




**వాషింగ్టన్, జనవరి 26:** ప్రధాని నరేంద్రమోడీ 2002లో గుజరాత్ సిఎంగా ఉన్నప్పుడు జరిగిన అల్లర్లపై బిబిసి రెండు విడియోల డాక్యుమెంటరీ రూపొందించిన విషయం విదితమే. ఇది దురుద్దేశపూర్వకంగా ఉందని కేంద్రం ఈ విడియోలను బ్యాన్ చేసింది. గతవారమే ట్విట్టర్, యూట్యూబ్‌లో ఈ విడియో లింక్స్‌ను బ్లాక్ చేసింది. అయితే అమెరికా విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి తాజాగా దీనిపై స్పందించారు. ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛకు తాము మద్దతు ఇస్తామని, ప్రజాస్వామ్య విలువలను భావప్రకటనా స్వేచ్ఛ, మతం మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. భారత్‌కు కూడా ఇది వర్తిస్తుందని స్పష్టం చేశ్శారు. సోమవారం ఇదే విషయంపై మాట్లాడిన ప్రైస్, మోడీపై బిబిసి రూపొందిచిన డాక్యుమెంటరీ గురించి తనకు తెలియదని, భారత్-అమెరికా బంధం ప్రత్యేకమన్నారు. రెండు దేశాల ప్రజాస్వామ్య విలువలు ఒకేలా ఉంటాయని వ్యాఖ్యానించారు. భారత్‌లో జరిగిన విషయాల గురించి గతంలోనూ తాము మాట్లాడినట్లు పేర్కొన్నారు. కానీ ఒక్క రోజులోనే యూ టర్న్ తీసుకుని బిబిసి డాక్యుమెంటరీని భారత్‌లో నిషేధించడాన్ని పరోక్షంగా తప్పుబట్టారు. 2022లో మోడీ సిఎంగా ఉన్నప్పుడు గుజరాత్‌లో మతపరమైన ఘర్షణలు చెలరేగాయి. కరసేవకులు ప్రయాణించిన రైలుకు దుండగుడు నిప్పుపెట్టిన ఘటనలో 50 మందికిపైగా చనిపోయిన తర్వాత ఈ హింస మొదలైంది. ఈ ఘర్షణల్లో 1000 మందికిపైగా చనిపోయారు. బిజెపి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అయితే ఈ వ్యవహారంలో ప్రత్యేక దర్యాప్తు బృందం మోడీకి 2012లో క్లీన్‌చిట్ ఇచ్చింది. కానీ బిబిసి గుజరాత్ అల్లర్లపై ఇన్వెస్టిగేషన్ చేసి రెండు వీడియోల రూపంలో డాక్యుమెంటరీ రూపొందించి ఇటీవల విడుదల చేసింది. ఇందులో విషయమేమీ లేదని, పూర్తిగా దురుద్దేశపూర్వకంగా ఉందని కేంద్రం ఈ విడియోలను బ్యాన్ చేసింది.

# చైనాను ఇండో పసిఫిక్‌లో అడ్డుకునేందుకే

## క్వాడ్‌లో భారత్ చేరింది : అమెరికా మాజీ విదేశాంగమంత్రి మైక్ పాంపియో

**వాషింగ్టన్, జనవరి 26:** చైనా దురహంకార చర్యల్ని కట్టడి చేయడానికే క్వాడ్ కూటమిలో భారత్ చేరిందని అమెరికా మాజీ విదేశాంగమంత్రి మైక్ పాంపియో అన్నారు. స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించే భారత్..చైనా దుందుడుకు చర్యల కారణంగా తన వైఖరి మార్చుకోవాల్సి వచ్చిందని తన తాజా పుస్తకంనెవర్ గివ్ యాన్ ఇంచ్: ఫైటింగ్ ఫర్ ది అమెరికా ఐ లవ్‌లో పాంపియో పేర్కొన్నారు. ఈ పుస్తకంలో భారత్ గురించి విశ్లేషిస్తూ..సామ్యవాద పునాదులపై ఏర్పడిన దేశంగా పాంపియో అభివర్ణించారు. ప్రచ్ఛన్న యుద్ధ(కోల్డ్ వార్) సమయంలో ఇటు అమెరికా..అటు రష్యా.. ఏ కూటమిలోనూ చేర కుండా భారత్ స్వతంత్ర వైఖరి అవలంబించిందని పాంపి యో పేర్కొన్నారు. ఇప్పటికీ దాదాపు అదే విధానాన్ని భారత్ అనుసరిస్తోందని ఆయన తెలిపారు. ఇండో.. పసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడును అడ్డుకోవడానికే 2017లో క్వాడ్ కూటమి ఏర్పడింది. ఈ కూటమిలో అమెరికా, జపాన్, భారత్, ఆస్ట్రేలియా సభ్య దేశాలుగా ఉన్నాయి. రిపబ్లికన్ పార్టీకి చెందిన పాంపియో 2024 అధ్యక్ష ఎన్నికల్లో బరిలో ఉండే అవకాశమున్నదని అమెరికాలో జోరుగా ప్రచారం సాగుతోంది. భారత్‌ను క్వాడ్‌లోకి తీసుకురావడంలో ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం విజయవంతమైందని పాంపియో గుర్తు చేశారు. గల్వాన్ ఘర్షణ తర్వాత చైనాకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు భారత్‌లో ఊపందుకున్నాయని పాంపియో తన పుస్తకంలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టిక్‌టాక్‌సహా పలు యాప్‌లను భారత్‌లో నిషేధించినట్లు పాంపియో గుర్తు చేశారు.






# ఫేస్‌బుక్‌లోకి ట్రంప్ రీఎంట్రీ

**వాషింగ్టన్, జనవరి 26:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను పునరుద్ధరించినట్లు వాటి మాతృసంస్థ మెటా ప్రకటించింది. ఈ మేరకు బుధవారం తన బ్లాగ్‌లో ఓ పోస్ట్ పెట్టింది. రెండేళ్ల నిషేధం తర్వాత అమెరికా మాజీ అధ్యక్షుడి ఖాతాను యాక్టివేట్ చేసినట్లు వెల్లడించింది. భవిష్యత్తులో వివాదాస్పద పోస్టులు పెడితే మళ్లీ నిషేధం తప్పదని స్పష్టం చేసింది. రెండేళ్ల క్రితం అమెరికా అధ్యక్ష భవనంతో పాటు వాషింగ్టన్ డిసిలోని పలు ప్రభుత్వ భవనాలపై దాడులు జరిగిన విషయం విదితమే. ప్రెసిడెంట్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో పెద్ద సంఖ్యలో నిరసనకారులు ఆందోళనలు చేశారు. ఈ సందర్భంగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి ఈ దాడులకు పాల్పడిన వారికి మద్దతుగా డొనాల్డ్ ట్రంప్ పోస్టులు పెట్టడంతో ఆయనపై మెటా కంపెనీ చర్యలు తీసుకుంది. ట్రంప్‌కు చెందిన ఫేస్‌బుక్, ఇన్‌స్టా ఖాతాలను రెండేళ్లపాటు సస్పెండ్ చేసింది. తాజాగా ఈ గడువు పూర్తవడంతో ట్రంప్ ఖాతాలను పునరుద్ధరించింది. ట్విట్టర్ కూడా ట్రంప్‌పై నిషేధం విధించగా, ఆ కంపెనీ ఎలాన్ మస్క్ చేతుల్లోకి వచ్చాక నిషేధం ఎత్తివేసింది. అధ్యక్ష ఎన్నికల ఖర్చుల కోసం నిధుల సమీకరణకు గతంలో ట్రంప్ ఫేస్‌బుక్‌పైనే ఎక్కువగా ఆధారపడ్డారు. పెద్ద మొత్తంలో నిధులు కూడా ఫేస్‌బుక్ ద్వారానే సమీకరించారు. 2016 నుంచి 2020 మధ్య కాలంలో మిలియన్ల కొద్ది డాలర్లను ఫేస్‌బుక్ ప్రకటనల ద్వారా ట్రంప్ పోగేశారు. ఫేస్‌బుక్‌లోని 34 మిలియన్ల ఫాలోవర్లతో ట్రంప్ నేరుగా మాట్లాడే అవకాశం ఉంది.

రాబోయే ప్రెసిడెంట్ ఎన్నికల్లో మూడోసారి పోటీపడాలని నిర్ణయించుకున్న ట్రంప్‌కు మెటా నిర్ణయం ఉపశమనమేనని రాజకీయ వర్గాల అభిప్రాయం. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్లు తనపై నిషేధం విధించడంతో డొనాల్డ్ ట్రంప్ తనే సొంతంగా ఓ సోషల్ మీడియా యాప్‌ను తయారుచేసుకున్నారు. ట్రూత్ సోషల్ పేరుతో తీసుకొచ్చిన ఈ యాప్ ద్వారా తన అభిమానులు, మద్దతుదారులతో టచ్‌లో ఉంటూ వస్తున్నారు. ట్విట్టర్‌లో తనపై నిషేధాన్ని మస్క్ తొలగించి చాలా రోజులు అవుతున్నా, ఇప్పటి వరకు ట్రంప్ ఒక్క ట్వీట్ కూడా చేయలేదు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 131 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,338

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 131 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,338కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,694మంది కోలుకోగా 1906మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,738కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,088కి చేరగా, 79,88,566 మంది వరకు కోలుకున్నారు. 1,48,420మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,534కి చేరింది. అందులో 67,56,773మంది కోలుకున్నారు. 71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,778 చేరింది. అందులో 40,32,305మంది కోలుకున్నారు. 4 0,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధి తుల సంఖ్య35,94,629కి చేరింది. అందులో 35,56,535 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



# జపాన్ సమీపంలో మునిగిన నౌక 8మంది మృతి, 14మందిని కాపాడిన సహాయక సిబ్బంది

టోక్యో, జనవరి 26: దక్షిణకొరియా..జపాన్ మధ్య జిన్ టియాన్ అనే సరుకు రవాణా నౌక సముద్ర జలాల్లో మునిగిపోయింది. ఈ దుర్ఘటనలో మొత్తం 8మంది చనిపోయినట్లు తెలుస్తోంది. మొదట ఇద్దరు చనిపోగా, ఆరుగురు గల్లంతయ్యారని జపాన్ కోస్ట్‌గార్డ్ తెలిపారు. అయితే, గల్లంతయ్యారని భావించిన ఆరుగురు కూడా చనిపోయారని అధికారులు ఆ తర్వాత వెల్లడించారు. బుధవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. దుర్ఘటన సమయంలో చైనా, మయన్మార్‌లకు చెందిన 22మంది సిబ్బంది నౌకలో ఉన్నారు. వారిలో 14మందిని తీర రక్షక దళాలు కాపాడాయి. ఒడ్డుకు చేరిన వారిలో 9మంది అపస్మారక స్థితిలో ఉండగా..విమానాల్లో జపాన్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. గల్లంతైనవారి కోసం తీర రక్షక నౌకలతోపాటు వాణిజ్య నౌకలు, విమానాలతో గాలిస్తున్నారు. అయితే, సముద్రం అల్లకల్లోలంగా ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు తెలిపారు. 6551 టన్నుల బరువున్న ఈ నౌక కలప దుంగలతో వెళ్తుండగా ప్రమాదవశాత్తు మునిగిపోయింది. ప్రమాదంలో చిక్కుకున్నామంటూ మంగళవారం రాత్రి 11..15 సమయంలో నౌక నుంచి కాల్ వచ్చిందని, ఆ తర్వాత మూడున్నర గంటల అనంతరం నౌక మునిగిపోయి ఉంటుందని తీర రక్షక దళం అధికారి ఒకరు పేర్కొన్నారు.

# హిందూ ఆలయాలపై దాడులకు పాల్పడ్డ దుండగులను శిక్షించాలి

## ఆస్ట్రేలియాలోని భారత హైకమిషన్

**మెల్‌బోర్న్, జనవరి 26:** ఇటీవల ఆస్ట్రేలియాలో మూడు హిందూ ఆలయాలపై జరిగిన దాడుల విషయంలో భారత్ తీవ్రంగా స్పందించింది. హిందూ ఆలయాలపై జరిగిన దాడులు, ఆ దాడులకు పాల్పడిన దుండగులను కీర్తిస్తూ గీసిన గ్రాఫిటీలు ఆందోళన కలిగిస్తున్నాయని కాన్‌బెర్రాలోని భారత రాయబార కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఘటనలు జరిగి రోజులు గడుస్తున్నా దుండగులను పట్టుకోకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. దాడికి పాల్పడినవారిని గుర్తించి కఠిన శిక్షలు విధించాలని. తద్వారా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సూచించింది. జనవరి 12న మెల్‌బోర్న్‌లోని స్వామినారాయణ్ మందిర్, 17న మెల్‌బోర్న్‌లోని కర్రమ్ డౌన్స్‌లోని శ్రీశివ విష్ణు ఆలయం, జనవరి 23న మెల్‌బోర్న్‌లోని ఆల్బర్ట్ పార్క్‌లోని హరే కృష్ణ ఆలయంపై(ఇస్కాన్ టెంపుల్)పై దాడులు జరిగాయి. ఖలిస్థానీ అనుకూల సంస్థలు ఈ దాడులకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఇస్కాన్ టెంపుల్‌పై ఖలిస్తాన్ జిందాబాద్, హిందూయిజమ్ ముర్దాబాద్ అంటూ విద్వేషపూరిత రాతలు రాశారు.

# చత్తీస్‌గఢ్‌లో నిరుద్యోగులకు భృతి

## సిఎం భూపేశ్ భాగెల్

రాయ్‌పూర్, జనవరి 26: నిరుదోయగులకు చత్తీస్‌గఢ్ సిఎం భూపేశ్ భాగెల్ గుడ్‌న్యూస్ చెప్పారు. తమ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రతి నెల భృతి ఇస్తామని ప్రకటించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచే దీన్ని అమలు చేస్తామని వెల్లడించారు. అంటే ఏప్రిల్ నుంచి యువతకు నిరుద్యోగ బృతి అందనుంది. అయితే నిరుద్యోగులకు అందాల్సిన అర్హతలేంటీ? ప్రతి నెల ఎంత ఇస్తారు? ఇలా ఎంత మందికి, ఎన్ని నెలలు ఇస్తారు? అనే విషయాలపై మ్రారం ఆయన స్పష్టత ఇవ్వలేదు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా బస్తర్ జిల్లా జగ్దాల్ పూర్‌లో గురువారం జాతీయ జెండాలను భూపేశ్ భాగెల్ ఆవిష్కరించారు. తర్వాత ఆయన పలు ప్రకటనలు చేశారు. రాయ్‌పూర్ ఎయిర్‌పోర్టు దగ్గరల్లో ఏరోసిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సౌకర్యాలను మెరుగుపరిచేందుకు, విమానాశ్రమ ప్రాంత అభివృద్ధి కోసం, ఉపాధికల్పన కోసం ఏరోసిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్మికులకు గృహ నిర్మాణ సాయం చేస్తామని, మూడేళ్లపాటు రూ.50వేల గ్రాంట్ అందచేస్తామని వివరించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ముఖ్య హామీల్లో నిరుద్యోగ భృతిఒకటి. ఈ యేడాది చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలనేపథ్యంలో నిరుద్యోగ భృతిపై ప్రకటన చేసినట్లు తెలుస్తోంది.



# మోడీపై బిబిసి డాక్యుమెంటరీ ప్రదర్శించిన కేరళ కాంగ్రెస్

**తిరువనంతపురం, జనవరి 26:** దేశవ్యాప్తంగా సోషల్‌మీడియా సంస్థలను హెచ్చరించి ప్రధానిమోడీపై బిబిసి నిర్మించిన డాక్యుమెంటరీని ప్రదర్శించనీయకుండా చేస్తున్నారంటూ విపక్షాలు పెద్ద ఎత్తున చేస్తున్న గగ్గోలుతోపాటు అవసరమైన ప్రాంతాల్లో విపక్షాలు బిబిసి డాక్యుమెంటరీని ప్రదర్శిస్తున్నారు. ఇందులోభాగంగానే కేరళ కాంగ్రెస్ యూనిట్ బిబిసి డాక్యుమెంటరీని భారీ ఎత్తున వీక్షకులమధ్య ప్రదర్శించింది. కేంద్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంటరీని ఒకవిధంగా అభూతకల్పనలని నిషేధించినా విపక్ష కాంగ్రెస్ మాత్రం ప్రసారంచేస్తోంది. రెండు భాగాలుగా రూపొందిన ఈ మోడీ సీరియల్‌ను కేరళ కాంగ్రెస్ కార్యకర్తలందరికీ ప్రసారంచేసారు. మోడీ హయాంలోనే గుజరాత్‌లో 2002లో భారీ ఎత్తున హింస, అల్లర్లు జరిగాయి. భావప్రకటనా స్వేచ్ఛ కోరుకునే కార్యకర్తలు, విపక్ష పార్టీలుకూడా ఈ అరాచకాలను ప్రజలకు తెలియజేయాల్సిందేనని గొంతెత్తి తమ నిరసనను వినిపిస్తున్నారు. కేరళలో కాంగ్రెస్ విపక్షంలో ఉంది. అయితే అధికారంలోని సిపిఎం మాత్రం డాక్యుమెంటరీని నిషేధించడాన్ని వ్యతిరేకించింది. వృద్ధనాయకుడు ఎకె ఆంటోని కుమారుడు అనిల్‌కె ఆంటోని ఇటీవలే పార్టీని వీడారు. బిబిసి డాక్యుమెంటరీ ఒక ప్రమాదకర అంశమని ఆయన పేర్కొన్నారు. అనిల్‌కె ఆంటోని వ్యాఖ్యలను ఎంపి శశిథరూర్ తీవ్రంగా ఖండిస్తూ పరిణతిలేని రాజకీయ వ్యాఖ్యలని కొట్టిపారేసారు. మన జాతీయ భద్రత, సార్వభౌమత్వం ఒక సీరియల్‌తో చెడిపోతాయా అని ఆయన పేర్కొన్నారు. కేరళ రాజధాని తిరువనంతపురంషన్ముంగం బీచ్‌లో ఈ రెండు ఎపిసోడ్‌లను స్క్రీనింగ్‌చేసారు.

# అక్కినేని తొక్కినేని..ఫ్లోలో వచ్చింది అంతే
## కాంట్రవర్సీపై బాలయ్య వివరణ



**హిందూపురం, జనవరి 26 ప్రభాతవార్త :** అక్కినేని తొక్కినేని అనేది ఏదో అలా ఫ్లోలో వచ్చేసింది అంతే నిజానికి అక్కినేనిని తాను బాబాయ్ అని ప్రేమగా పిలిచేవాడినని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వివరణ ఇచ్చారు. రెండు రోజుల క్రితం ఒక ఈవెంట్‌లో బాలయ్య మాట్లాడుతూ అక్కినేని తొక్కినేని అని వ్యాఖ్యలు చేయడం, తదుపరి అక్కినేని ఫ్యామిలీ స్పందించడం, అక్కినేని ఫ్యాన్స్ కూడా ఆందోళనలు చేస్తూ బాలయ్య క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేయడం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఒక రోజు పర్యటన నిమిత్తం శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంకు గురువారం బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి సమేతంగా వచ్చారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన కాంట్రవర్సీ కామెంట్లపై మీడియా అడిగిన ప్రశ్నలకు బాలయ్య స్పందిస్తూ ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క యాసలో మాట్లాడుతుంటారన్నారు.

ఎన్‌టిఆర్‌ను ఎన్‌టిఓడు నాగేశ్వరరావును నాగిగాడు అని అంటారన్నారు. నిజానికి వారి కుటుంబసభ్యుల నుండి అక్కినేని నాగేశ్వరరావుకు సరైన ప్రేమ లభించలేదన్నారు.

తనతో ఆప్యాయంగా వుండేవారని తాను కూడా ప్రేమగా బాబాయ్ అని పిలిచేవాడినని చెప్పుకున్నారు. మొత్త ంమీద తన కాంట్రవర్సీ కామెంట్లను తెరదించే ప్రయత్నం బాలయ్య చేశారు.

# అగ్ర పథాన భారత్ వృద్ధి - ఎన్ని అంతరాలున్నా సురక్షితం
## గణతంత్ర్య దినోత్సవ సభలో విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి26, ప్రభాతవార్త:** స్వాతంత్ర భారత దేశం అభివృద్ధి అగ్రపధాన పయనిస్తోందని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవోపేతంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి తన సందేశంలో దేశ ఔన్నత్యాన్ని వివరించారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న డా॥అంబేద్కర్ చిరస్మరణీయుడన్నారు. ఆయన చూపిన మార్గంలో మనం పయనిస్తున్నామన్నారు. ఈఏడాది దేశం ఎకానమీ ఐదవ అతిపెద్ద దేశంగా ఎదిగిందని, 2025నాటికి 3వ పెద్ద దేశంగా అవతరించబోతుందన్నారు. ప్రపంచంలో కోవిద్ తీవ్రత ఎంత ప్రభావం చూపినా, రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం జరుగుతున్నా అటువంటి ఘటనల్లో మనదేశం చాలా సురక్షితంగా ఉందన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం గల దేశమని దానిని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. అందరం కలిసి సామాజిక రుగ్మతలపై పోరాడాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, విద్య, పారిశ్రామికంగా ఎంతో వృద్ధి సాధిస్తోందన్నారు. ఉద్యోగులు, ప్రజల సంక్షేమంకు వివిధ పథకాలను ద్వారా ప్రభుత్వం రూ.1,91,255 కోట్లను అందజేసిందన్నారు. జిడిపి వృద్ధిలో ఏపి తన మార్కును చూపుతోందని వివ రించారు. ఆచార్య నాగా ర్జున విశ్వ విద్యాలయం వేగంగా వృద్ధి సాధిస్తోందన్నారు. ఉన్నత విద్యలో అగ్రగామిగా ఏఎన్‌యు దూసుకు పోతుం దన్నారు. అవస రానికి అను గణంగా కోర్సు ల రూపకల్పన, ఉపాధి కోర్సు ల ఏర్పాటు చేస ినట్లు వివరించారు. ఇక్కడ ఉద్యోగులకు అన్ని రకాల మౌలిక సదు పాయాలు, విద్యార్థుల సంక్షేమంపై నిరంతరం కార్య క్రమాలు చేస్తున్నామని పేర్కొన్నారు. కొత్తగా ఇన్నోవేటివ్ కేం ద్రాలను ప్రారంభించామని వాటిని సద్వినియోగం చేసుకుని విలువైన పరిశోధనలు చేయాలని సూచించారు. అధ్యాపకులు, ఉద్యో గులు, పరిశోధకులు, విద్యార్థులు కలిసికట్లుగా యూనివర్సిటీ ప్రగతిని ముందుకు తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. రెక్టార్ ఆచార్య మాట్లాడుతూ మతాలు, కులాలు ఉన్నా రాజ్యాంగమే శిరోధార్యన్నామన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఓఎస్‌డి సునీత, ప్రిన్సిపాల్స్ ప్రమీళారాణి, గంగాధర రావు, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, ప్రమీళా రాణి, పాల్‌కుమార్, సిడిసి డీన్ మధుబాబు, నూటా అధ్యక్షుడు డా॥నాగరాజు, వికాస అధ్యక్షుడు టి.అనిల్‌కుమార్, వివిధ విభాగాల డైరెక్టర్లు, కోఆర్డినేటర్లు, అనుబంధ కళాశాలల ప్రతినిధులు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ సంద ర్భంగా నిర్వ హించిన విభాగాల శకటాలు అలరించాయి. వాటి ప్రదర్శనను పరిగణలోకి తీసుకుని అవార్డులు ప్రకటించారు. ఆర్ట్స్ కళాశాల కేటగిరిలో మొదటి బహుమతి పొలిటికల్ సైన్స్, రెండవ బహుమతి ఇంగ్లీష్, మూడవ బహుమతి ఎకనామిక్స్ విభాగాలు నిలిచాయి.



మహిళా అధ్యయన కేంద్రానికి అవార్డు అందజేస్తున్న వీసి రాజశేఖర్

# పేదరిక నిర్మూలనే లక్ష్యంగా అంబేద్కర్ స్ఫూర్తితో అడుగులు ముందుకు వేస్తున్నాం : సిఎం జగన్
## - రాష్ట్రప్రజలకు ముఖ్యమంత్రి గణతంత్ర శుభాకాంక్షలు

**విజయవాడ.జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తోందని ఆం ధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష ్టం చేసారు.పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు నడిపిస్తున్నట్లు వివరించారు. గురువారం ఆయన రా ష్ట్ర ప్రజలకు భారత గణతంత్ర దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు.ట్విటరు వేదికగాను,ప్రత్యేక సమాచార పత్రంలోను అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పేదవారికి సొంత ఇంటిని కల్పిస్తున్నామన్నారు.మహిళా సాధికారత,ప్రతి ఒక్కరికి విద్య,ఉద్యోగ,ఉపాధిని కల్పించేందుకు పథకాలను అమలు చేస్తున్నామన్నారు.,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం ప్రాణవాయువులాంటిదని మహాత్మాగాంధీ గాంధీజీ తెలిపారన్నారు.అది ముమ్మాటికి నిజమన్నారు.మన స్వేచా ్ఛను,రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలన్నారు.రాజ్యాంగం చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు.ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు.రాష్ట్ర విభజన గాయాలు మానాలన్నా,అలాంటి గాయాలు మరల తగలకూడదన్నా, రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు సమన్యాయం జరగాలన్నారు.అందుకే వికేంద్రకరణే సరైనదని నిర్ణయించామన్నారు.పరిపాలనా వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకుని రావడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తుతున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.కచ్చితంగా ప్రభుత ్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను ఏర్పాటు చేస్తామన్నారు.అనుహ్యంగా గ్రామీణ ప్రాంత స్వరూపం మారుతుందనా ్నరు.ప్రజల అవసరతలకు అనుగుణంగా అన్ని సేవలు,సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు.పరిపాలనా వ్యవస్థను ప్రజల వద్దకే తీసుకుని వెళా ్ళమనా ్నరు.ప్రతి రెండువేల జనభా కలిగిన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసామన్నారు.ప్రభుత్వ పథకాలు,అన్ని రకాల సంక్షేమ సేవలను ప్రజల గడపవద్దకే తీసుకుని వెళ్ళామన్నారు.అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు.అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నా మన్నారు. మూడున్నర ఏళ్ళకుపైగా పరిపాలన కాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు.ఏడాది తిరుగక ముందే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు.బ్రిటిష్ సామా ్రజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా భారతదేశం చేసిన అద్భుతమైన పోరాటంలో నాయకత్వం వహించిన మన పూర్వీకులు,నాయకులను గణతంత్రదినోత్స వం సందర్భంగా స ్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.దేశాన్ని ఏడు దశాబ్దాలకుపైగా ప్రగతిపథంలో ముందుకు నడిపే దిశలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఉపకరిస్తోందన్నారు.ఇప్పటికి రాజ్యాంగం మనకు మార్గనిర్దేశనం చేస్తుందన్నారు.పేదరికం లేని ఒక వ్యవస్థను నిర్మించే క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు.పేదలకు నాణ్యమైన ఆహారంతో పాటు వారికి మంచి ఆర్థిక చేయూతతో పాటుగా సొంత ఇంటి సదుపాయాన్ని కల్పిస్తోందన్నారు.పేదల విద్యార్థులకు అత్యున్నత విద్యను అందిస్తోందన్నారు.వైద్యరంగంలో వినూత ్న మార్పులు



చేస్తోందన్నారు.పేదవారికి ఖరీదైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ఆరోగ్యశ్రీ సేవలను విస్తరించిందన్నారు.ఆరోగ్యఆసరా ద్వారా దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు అండగా నిలుస్తోందన్నారు.గ్రామ సచివాలయాల్లో 560లకుపైగా కీలక సేవలు అందుతున్నాయన్నారు.ఇక్కడ అన్ని రంగాలకు చెందిన సేవలు అందించే విధంగా సచివాలయాల ఉద్యోగులను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి 50 ఇళ్ళకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు.ప్రతి చివరి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు.తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిసు ్తన్నామన్నారు.అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షను కానుకలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు.ఎన్నికల ప్రణాళిక(మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు.మేనిఫెస్ ్టను తాము బైబిల్,ఖురాన్,గీతగా గౌరవిస్తామన్నారు. కరోనా విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామ వాలంటీర్లు.ఆశా వర్కర్లు,ఎఎన్ఎంలు కృషి అపూర్వమన్నారు.ఆరోగ్యశ్రీ నెట్ వర్కు ఆస్పత్రులకు గత ప్రభుత్వం చెల్లించాల్సి బకాయిలన్నింటిని చెల్లించామన్నారు.సేవలను విస్తృతం చేసామన్నారు.రూ.1000నుంచి ఆరోగ్యశ్రీ సేవలు వర్తించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు.పొరుగు రాష్ట్రాల ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ సేవలను అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.ఒక అడుగు ముందుకు వేసి,దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య ఆసరా కార్యక్రమం ద్వారా ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా చికిత్స పొంది ఇళ్ళకు వెళ్ళిన రోగులకు రూ.అయిదువేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు.దీర్ఘకాలిక రోగులకు రూ.10వేలు ఇస్తున్నామన్నారు.దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పద్మ పురస్కారాలను అందుకున్న రాష్ట్రంలో వివిధరంగాల్లో నిష్ణాతులైన వారికి సీఎం జగన్ అభినందనలు తెలిపారు.విజయవాడలో జరిగిన గణతంత్ర దినోత్సవాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాల్గొన్న సందర్భంలో రాష్ట్రాభివృద్ధిని వివరించే ప్రత్యేక శకటాలను తిలకించారు.ఉత్సవాలు ఆధ్యంతం ఆయన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించారు.ఈ సందర ్భంగా రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకుంటున్న అధికారులను అభినందించారు.తాడేపల్లిలో సీఎంవోలో అధికారికంగా జరిగిన గణతంత్ర దినోత్సవాల్లో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ ్య జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.

# గాజువాకలో 45వ లలిత జ్యుయెలరీ మార్ట్ ప్రారంభం



## స్వర్ణాభరణాల సేల్స్‌లో దిగ్గజం
## టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త :** పారిశ్రామికవాడ గాజువాకలో స్వర్ణాభరణాల విక్రయ దిగ్గజ సంస్థ లలితా జ్యూయలరీ మార్ట్ తన 45వ షోరూం ప్రారంభించి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గాజువాక మెయిన్‌రోడ్డులో విశాల బహుళంతస్థుల ప్రాంగణంలో ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, మంత్రి గుడివాడ అమర్నాథ్, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ నేపధ్యంలో లలితా జ్యూయలరీ అధిపతి కిరణ్‌కుమార్ పాల్గొని, తొలుత అతిధులకు కిరణ్‌కుమార్ ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా మంత్రి అమర్నాథ్ తొలి అంతస్తును, మేయర్ హరివెంకటకుమారి రెండో అంతస్థును ప్రారంభించారు. అనేక డిజైన్లతో రాశులు పోసిన స్వర్ణ, రజిత ఆభరణాలు కౌంటర్లను మంత్రి అమర్నాథ్, మేయర్ కలిసి ప్రారంభించారు. పారిశ్రామికవాడ గాజువాకలో స్వర్ణాభరణాల విక్రయ దిగ్గజ సంస్థ లలితా జ్యూయలరీ మార్ ్ట ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.

ఈ నేపధ్యంలో టీటీడీ చైర్మన్, మూడు జిల్లాల ఇంచార్ ్జ వై.వి.సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ హైందవ సాంప్రదాయంలో ప్రతి శుభకార్యానికి స్వర్ణం, బంగారు, అభరణాలు అవసరమన్నారు. అన్ని వర్గాల అశాలకనుగుణంగా స్వర్ణాభరణాలు విక్రయిస్తున్నందున రాష్ట్రంలోనే అగ్రగామి సంస్థగా లలితా జ్యూయలరీ నిలుస్తుందన్నారు. అనేక సంస్థలు సెలబ్రిటీలను బ్రాండ్ అంబాసిడర్‌గా పెట్టుకుంటున్న తరుణంలో కిరణ్‌కుమార్ తనదైన శైలిలో తన సంస్థకు తాను బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రాచారాన్ని కొత్త పుంతలు తొక్కించారన్నారు. కిరణ్ వాడిన డబ్బులు ఊరికే రావు అన్న నినాదం అన్ని వర్గాలకు చేరువైందన్నారు. నిజమే మరి డబు ్బలు ఊరికే రావు అన్నది నగ్న సత్యంగా అందరికీ చేరువైందన్నారు. ఈ నినాదాన్ని కిరణ్‌కుమార్ తన దైన శైలిలో విలేకరుల సమావేశంలో చెప్పారు. బంగారం, వెండి ధరలను తెలిపే డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేశారు. తొలిరోజు కొనుగోలు దారులు అధిక సంఖ్యలో కొనుగోళ్ల జరిపారు. అనంతరం లలితా జ్యూయలరీ సంస్థ అధిపతి కిరణ్‌కుమార్ విచ్చేసిన అతిధులను ఘనంగా సత్కరించారు. ఈ నేపధ ్యంలో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తన 50వ షోరూంను సొంతూరు నెల్లూర్లో ఏర్పాటు చేయనున్నట్టు ఆయన వెల్లడించారు. అనంతరం 45వ షోరూం ప్రారంభోత్సవాన్ని పూర్తి చేసుకున్న తరుణంలో 46వ షోరూంను చిత్తూరులో ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. దక్షిణ భారత స్వర్ణాభరణాల ప్రేమికులు చూపుతున ్న ఆదరణ తన అంకితభావం కలిసి లలితను 50వ షోరూంకు చేరువు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ లలితా జ్యూలరీ అన్ని వర్గాల ప్రజలకు చేరువైందని, ప్రతి ఒక్కరరి విశ్వసాన్ని లలితా జ్యూయలరీ చూరగొందన్నారు. అనంతరం గాజువాక బంగారు వర్తకుల సంఘం అధ్యక్షుడు సీతారాం (మణికంఠ జ్యూయలరీస్) కె రాంబాబు, (అంబికా జ్యూయలరీస్)తో పాటు ప్రముఖ వ్యాపార వేత్త కె దివాకర్, భీమా రావు, లక్ష్మణరావు, దామోదర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్ర విజయవంతం కావాలి
## తిరుమలేశుని ప్రార్థించిన నారాలోకేశ్

**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులను అధ్యయం చేస్తూ, రాష్ట్రప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా చేపడుతున్న“యువగళం”పాదయాత్ర విజయవంతం కావాలని ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు టిడిపి జాతీయకార్యదర్శి, ఎమ్మెల్సీ నారాలోకేశ్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నాం చిత్తూరు జిల్లాలో కుప్పం నియోజకవర్గం నుంచి మొదలయ్యే ఈ పాదయాత్ర 400 రోజులు 4వేల కిలోమీటర్లు సాగుతుందన్నారు. ఈ పాదయాత్ర ప్రారంభానికి ముందు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నానన్నారు. గురువారం ఉదయంతెలుగుదేశంపార్టీ నాయకులు చిన్నరాజప్ప, బిటెక్ రవి, అనగాని సత్యప్రసాద్, రామకృష్ణ, ఎంఎస్‌రాజు, రవిచంద్రయాదవ్, అమిలినేని మధు, అనిత, ఎం.సుగుణమ్మ, నరసింహయాదవ్,వట్టికుంట శంకరనారాయణ, సింగంశెట్టి సుబ్బరామయ్య తదితరులుతో కలసి పట్టుపంచ,తెల్లనిచొక్కా, కండువా ధరించి నారాలోకేశ్ ఆలయం వద్దకు చేరుకున్నారు. వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌ద్వారా సామాన్యభక్తుల తరహాలోనే ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన అనంతరం ఆయన ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు,నూతన సంవత్సర క్యాలండర్,డైరీలను బహుకరించారు. ఆలయం వెలుపలకు వచ్చిన లోకేశ్ భక్తులకు రెండు చేతులెత్తి దన్నం పెడుతూ అభివాదం చేశారు. అక్కడ నుంచి జిఎంఆర్ విశ్రాంతి గృహం చేరుకున్నారు. కొంతసమయం విశ్రాంతి తీసుకుని తిరుమలలోని కర్నాటకసత్రాల్లో జరిగిన మాజీమంత్రి కాల్వశ్రీనివాసులు కుమారుడు భరత్ వివాహానికి హాజరయ్యారు. నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నుంచి మధ్యాహ్నాం 3గంటల ప్రాంతంలో తిరుమల నుంచి కుప్పంకు రోడ్డుమార్గంలో పయణమయ్యారు. పోలీసుయంత్రాంం తిరుమలలో లోకేశ్ పర్యటనలో సాధారణ భద్రత కల్పించారు. తిరుమలలో లోకేశ్‌కు రాష్ట్రపంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు సింగంశెట్టి సుబ్బరామయ్య శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు.



# జగ్గయ్యపేటలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు
## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 26, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట ప్రాంతంలో విశేషమైన అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల నిధులు మంజూరయ్యాయని, పనులు కూడా వేగవంతంగా కొనసాగుతున్నాయని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను గురువారం కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు తదితర వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. రూ.14 కోట్లతో పట్టణ ప్రవేశంలోని బైపాస్ రోడ్డువద్దగల డాక్టర్ వైఎస్‌ఆర్ విగ్రహం నుండి చిల్లకల్లు వరకు ఫోర్‌లైన్ రహదారి నిర్మాణం అవుతుందన్నారు. రూ.5 కోట్ల నిధులతో ఊరచెర్వును ఆధునీకరిస్తున్నామని, వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. పనులను ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తిచెయ్యాలని ఆదేశించారు. కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్లు వైఎస్‌ఆర్‌సిపి నాయకులు తన్నీరు నాగేంద్ర, కాశీ కిషోర్, కాటగాని నరసింహారావు, నంబూరి రవి, పింగళి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వసంతపంచమిన సరస్వతిపుత్రులను సన్మానించడం ఆనందం

**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన వసంతపంచమి సందర్భంగా గురువారం తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో కులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి ఆధ్వర్యంలో గణతంత్రదినోత్స వ వేడుకలు జరిగాయి. టిటిడి విద్యాశాఖాధికారి భాస్కర్‌రెడ్డి ,వేదశాస్త్ర పండితులు కాశీపతి, తిరుపతికి చెందిన పంచాంగం లక్ష్మీనరసింహమూర్తిని ,శైవ ఆగమపండితులు సత్యనారాయణశర్మను సన్మానించారు.



# వైభవంగా సరస్వతి అమ్మవారి జన్మదినం
## అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి
## ఇందక్రరణ్‌రెడ్డి, ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** భారతదేశంలోనే రెండవ అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర శ్రీ సరస్వతి అమ్మవారి జన్మదినం సందర్భంగా బాసర ఆలయానికి భక్తులు పోటెత్తారు. వసంత పంచమి, అమ్మవారి జన్మదినం సందర్భంగా భక్తులు లాక్షలాదిగా బాసర ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రతీయేట యాఘశుద్ద పంచమి రోజున అమ్మవారి జన్మదినాన్ని జరుపుకుంటారు. తెల్లవారుజామున 2 గంటల నుంచే పూజలు ఆరంభం కాగా, 3 గంటల నుంచి అక్షరాబ్యాసాలు జరిగాయి. రాత్రి ఒంటి గంటనుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి క్యూకట్టారు. లక్షకు పైగా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ చిన్నారులకు అక్షర శ్రీకార పూజలు జరిపించారు. అక్షరాభ్యాస పూజలతో ఆలయ పరిసరాలు కిక్కిరిసి పోయాయి. వెయ్యిరూపాయల అక్షరాభ్యాస మండపాలు మూడు, రూ.150 మండం ఒకటిలో అక్షరశ్రీకార పూజలు జరిగాయి. మూడు చోట్ల కూడా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటుచేశారు. సరస్వతి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి అల్లోల.. ఉదయం 7 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రతీ సంవత్సరంలాగే ఈయేడాది కూడా భక్తులకు తిప్పలు తప్పలేదు. క్యూలైన్‌లో భక్తులు తమ పిల్లలను తీసుకుని గంటల తరబడి నిల్చున్నారు వసంతపంచమి వేడుక కావడంతో ఆలయానికి తెల్లవారుజామునుంచే భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. తల్లితండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాస పూజలు చేయించడానికి వచ్చారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 2000 మంది చిన్నారులకు అక్షరాభ్యాసపూజలు పూర్తయిందని వెల్లడించారు. సరస్వతీమాత కటాక్షం ఉంటే తమ పిల్లల భవిష్యత్ దేదీప్యమానంగా వెలుగొంతుందన్నారు. బంగారు భవిష్యత్ అవుతుందని తల్లితండ్రుల నమ్మకం అని మంత్రి చెప్పారు. బాసర సరస్వతి అమ్మవారి జన్మదినం సందర్భంగా సరస్వతి అమ్మవారిని దర్శించుకోవడానికి మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. రూములు దొరకక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆలయ అధికారులు ముందస్తుగానే విఐపీలకు గదులు కేటాయించడంతో సాధారణ భక్తులు అసహనం వ్యక్తం చేశారు. ప్రైవేటు లాడ్జీలు ఇదే అదునుగా భావించి గదుల దరలను ఇష్టారీతిన వసూళ్ల చేశారని భక్తులు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో ఆలయాల అభివృద్ధి : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి: సీఎం కేసీఆర్ సారథ్యంలోనే రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. దేశంలోనే తిరుపతి తర్వాత తెలంగాణలో యాదాద్రిని మొదటి స్థానంలో నిలబెట్టారన్నారు. బాసర క్షేత్రానికి రూ.50 కోట్లను కేటాయించి ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ప్రధాన గర్భాలయ విస్తరణ, రాజగోపురాల ఆధునీకరణ, తదితర పనులకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు.



# కన్న కూతురినే కడతేర్చిన కసాయి తల్లి

**పెండ్లిమర్రి, జనవరి 26, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ జిల్లా, పెండ్లిమర్రి మండలం ఎం.కొత్తపేట గ్రామంలో గురువారం తెల్లవారుజాున శీలంశెట్టి శివలక్ష్మి (11)ని కన్నతల్లే హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు సుబ్బరాయుడు, అనురాధలకు 2006లో వివాహం జరిగింది. వీరికి ఒక బాబు శివశంకర్, ఒక పాప శివలక్ష్మీలు సంతానం. శివశంకర్ కడప నందు పవన్ స్కూల్లో చదువుకుంటున్నాడు. శివలక్ష్మి గ్రామంలోనే ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి చదువుతోంది. సుమారు ఆరు సంవత్సరాల నుంచి భార్యాభర్తలు తరచూ గొడవలు పడుతున్నారు. తల్లి అనురాధ గత కొన్ని సంవత్సరాలూ మానసిక రుగ్మతతో బాధపడుతోంది. 3 సంవత్సరాల నుంచి అనురాధ తన భర్తతో గొడవ పడి తన పుట్టినిల్లు అయిన ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామంలో తన తల్లిదండ్రుల దగ్గర ఉంటోంది. సుబ్బరాయుడు తన పిల్లల్ని ఇద్దరినీ పోషించుకుంటూ కొత్తపేట గ్రామంలోనే ఉండేవాడు. 2 నెలల కిందట అనురాధ తన తల్లిదండ్రుల ద్వారా పంచాయతీ చేసుకొని తన భర్త పిల్లల వద్దకు వచ్చింది. గత 2 నెలల నుంచి కూడా తల్లి అనురాధ తరచుగా తన భర్తతో మరియు కూతురితో ప్రతి విషయానికి గొడవ పడుతూ ఉండేది. ఈ నేపథ్యంలో కూతురు తన తల్లిని నీవు లేనప్పుడు మేము సంతోషంగా ఉన్నాము నువ్వు వచ్చి మమ్మల్ని ఎందుకు వేధిస్తున్నావు అని బుధవారం అడిగింది. సుబ్బరాయుడు తన కూతురిని అలా అనద్దని మందలించి సర్దిచెప్పాడు. ఈ విషయం మనసులో పెట్టుకున్న అనురాధ గురువారం తెల్లవారుజామున 4 గంటలకు సుబ్బరాయుడు పని మీద ఇంటి నుంచి ఇడుపులపాయకు వెళ్లగా 5 గంటల సమయంలో అనురాధ ఇంట్లో ఉన్న మచ్చు కత్తిని తీసుకొని తన కూతురిని విచక్షణారహితంగా తలపైన చేతులపైన నరికి హత్య చేసిందన్నారు. భర్త సుబ్బరాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఇన్‌ఛార్జి కడప రూరల్ సీఐ సత్యబాబు విచారణ చేస్తున్నారు. హత్య జరిగిన విషయం తెలిసిన వెంటనే సీఐ సత్యబాబు, ఎస్సై రాజరాజేశ్వర్‌రెడ్డి, క్లూస్ టీం మరియు సిబ్బంది సంఘటనా స్థలానికి సందర్శించి విచారణ చేశారు.

# ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాల బహూకరణ



**జగ్గయ్యపేట, జనవరి 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో గురువారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు ప్రశంశా పత్రాలను చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర బహూకరించారు. తొలుత కమిషనర్ ఇన్‌ఛార్జి ఉలిసి శివకోటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మెప్మా కార్యాలయం వద్ద సచివాలయ అడ్మిన్ ద్వారా చైర్మన్ రాఘవేంద్ర జాతీయ పతాకావిష్కరణ నిర్వర్తింపజేశారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. వేడుకల్లో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, పార్టీ కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజారోగ్యం-కార్మికుల సంక్షేమం పురపాలనలో రెండు కళు -మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రప్రజారోగ్యం-కార్మికుల సంక్షేమం పురపాలనలో రెండు కళ్ళుగా, ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరింపజేయటం లక్ష్యంగా ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను తోడ్పాటుతో కృషిచేస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో లక్ష రూపాయల సాధారణ నిధుల వ్యయంతో ఏర్పాటుచేసిన రేడియం జాకెట్లును పారిశుద్ధ్య కార్మికులకు ఆయన పంపిణీచేశారు. అనంతరం ఊరచెర్వు ఆధునీకరణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. చెరువును సుందరీకరించి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుచేసి ప్రజలకు అందించేందుకు ప్రభుత్వవిప్ ఉదయభాను పట్టుదలతో కృషిచేస్తున్నారని రాఘవేంద్ర అన్నారు. కాగా చైర్మన్ పర్యటనలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కౌన్సిలర్లు వట్టెం మనోహార్, పందుల రోశయ్య, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, తన్నీరు నాగేంద్ర, చిరంజీవి, వేముల విజయ్, కమిషనర్ ఇన్‌ఛార్జి శివకోటేశ్వరరావు, శానిటరీ అధికారి కొండూరి దుర్గాప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# సిఐఎస్ఎఫ్ దళాల్లో మళ్లీ హుషార్



**శ్రీహారికోట (తడ), జనవరి 26 ప్రభాతవార్త:** శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న సిఐఎస్ఎఫ్ దళాలు మళ్లీ హుషారయ్యాయి. ఇటీవల వరుసగా జరిగిన ఆత్మహత్యల సంఘటనలతో నిరుత్సాహానికి గురైన భద్రత దళాలు గురువారం జరిగిన 74 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంఖ్య తక్కువే అయినప్పటికీ షార్‌లోని స్పేస్ సెంట్రల్ స్కూలు ఆవరణలో మూడు బృందాలుగా వీరు చేసిన సైనిక విన్యాసం ఆకట్టుకుంది. సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ రేఖానంబియార్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌కు గౌరవ వందనం చేశారు. డైరెక్టర్‌తో పాటు ఆమె సైనిక వాహనంలో తిరిగారు. దీనికి తగ్గట్లే భారత ప్రభుత్వం ఇండియన్ పోలీస్ మెడల్‌ను రేఖా నంబియార్‌కు ప్రకటించారు. సిఐఎస్ఎఫ్ దళాలలో ఉత్తమ సేవలు అందించిన పలువురికి భారత ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. ఇందులో భాగంగా ఎన్నో కీలక ప్రాంతాల్లో పనిచేసి ప్రస్తుతం షార్‌లో భద్రత బలగాలకు నాయకత్వం వహిస్తున్న రేఖా నంబియార్‌కు ఈ అవార్డు ప్రకటించడంతో సిఐఎస్ఎఫ్ దళాల్లోనూ ఉత్సాహం కనిపించింది. ఆమెతో పాటు ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎంఎన్ లక్ష్మీనరసింహస్వామి కూడా అవార్డుకు ఎంపికయ్యారు. గురువారం నాటి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వీరిద్దరూ ప్రత్యేక ఆకర్షణగా మారారు. పలువురు షార్ అధికారులు వీరిని అభినందించారు.

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

**బొమ్మనహాల్, జనవరి 26 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండల కేంద్రంలోని బొమ్మనహాల్‌లో నివాసం గల అశోక్ (26) ఢిల్లీలో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం నిర్వహించే వారని సంక్రాంతి పండుగకు స్వగ్రామం బొమ్మనహాళ్‌కు వచ్చి వర్క్ ఫ్రం హోం నిర్వహించే వారు. కంపెనీ విధుల్లో పని ఒత్తిడి పెరిగి మనస్తాపానికి గురై గ్రామానికి సమీపంలోగల హెచ్ఎల్‌సి కాలువ రెగ్యులేటర్ వద్ద పొలంలో క్రిమి సంహారక మందు తాగి సెల్ఫీ తీసుకుని స్నేహితులకు వాట్సాప్ పంపించారని సమాచారం. వాట్సాప్ చూసుకున్న స్నేహితులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తమై బళ్లారి నిమ్స్‌కు తరలించారని హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పై విషయమై ఏఎస్ఐ రమణాను కోరగా తండ్రి క్రిష్ణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# మళ్లీ అధికారమే లక్ష్యంగా తెలుగుదేశం దళపతి యువత ఆశాజ్యోతి నారా లోకేష్

## - కుప్పంలో నేడు సుదీర్ఘ పాదయాత్రకు శ్రీకారం !!

**కుప్పం, జనవరి 26 ప్రభాతవార్త** తాత ఇచ్చిన స్ఫూర్తి.. తండ్రి నుంచి నేర్చుకున్న పట్టుదల.. నలభై ఏళ్ల చిన్న వయసులోనే రాష్ట్రంలో 'యువగళం'పేరిట సుదీర్ఘ పాదయాత్రకు నేడు శ్రీకారం చుట్టబోతున్నారు తెలుగుదేశం దళపతి, యువత ఆశాజ్యోతి నారా లోకేష్. తెలుగుదేశం పార్టీని మరలా 2024లో అధికారంలో తేవడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ 'యువసేనాని' జనం మధ్యలోనే నేటినుంచి 400 రోజుల పాటు ఉంటూ 4వేల కిలోమీటర్ల మేర కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు ఈ సుదీర్ఘ పాదయాత్రను కొనసాగించబోతున్నారు. గతంలో రాష్ట్రంలో ఎవరు పాదయాత్రలు చేపట్టినా అనంతరం వారే అధికారంలో రావడం జరిగింది. ఈ నేపథ్యంలో యువనేత నారా లోకేష్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించాలని భావిస్తూ పాదయాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్రంలో ఇదివరకే నారా లోకేష్ పాదయాత్రకు సంబంధించి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంసిద్ధంగా ఉన్నాయి. రోజుకు 10కిలోమీటర్ల మేర పాదయాత్రను నారా లోకేష్ నిర్వహించనున్నారు. తొలుత ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో పాదయాత్ర అనంతరం అనంతపురం జిల్లా చేరుకుంటారు. అనంతపురం నుంచి కర్నూలు, కడప, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, బాపట్ల, కృష్ణ, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో మొత్తం 125 నియోజకవర్గాల్లో నారా లోకేష్ పాదయాత్ర చేపట్టనున్నారు.

యువతే లక్ష్యంగా : రాష్ట్రంలో ఉన్న యువతను ఆకట్టుకునే దిశగా దీంతో పాటు అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యేలా నారా లోకేష్ పాదయాత్రలో వ్యూహరచన చేసుకున్నారు. ప్రధానంగా యువతకు వైకాపా ప్రభుత్వంలో ఉద్యోగాలు రాలేదని తెదేపా అధికారంలో వస్తే యువత'కు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నారా లోకేష్ యువతకు భరోసా కల్పించనున్నారు. మరో పక్క రైతులు, సామాన్య జనంను సైతం కలసి ప్రభుత్వ వైఫల్యాలను వారికి వివరించి వారి అభిప్రాయాలు సైతం తెలుసుకోబోతున్నట్లు సమాచారం. కాగా గతంతో పోల్చితే ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో యువతకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సైతం యువతను ప్రోత్సహించాలని నిర్ణయించారు. వీరంతా నారా లోకేష్ దిశానిర్దేశంలో ఇప్పటికే పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. మరో పక్క పాదయాత్రలో తెలుగుయువత విభాగం, టిఎన్ఎస్ఎఫ్ విభాగాలు నారా లోకేష్ వెంట నడవనున్నాయి.

పార్టీస్థితిగతులపై సైతం దృష్టి : 13నెలలపాటు రాష్ట్రంలో చేపట్టనున్న యువగళం పాదయాత్రతో యువనేత నారా లోకేష్ తాను పర్యటించే నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ స్థితిగతులపై సైతం స్థానిక నేతలతో కలసి చర్చించనున్నారు. దీంతో పాటు పార్టీకి సంబంధించి కీలక దిశానిర్దేశాలు సైతం చేయనున్నారు. ఇప్పటికే పాదయాత్ర విజయవంతానికి అధినేత చంద్రబాబునాయుడు సూచనలు ఇచ్చిన నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీటు ఆశిస్తున్న వారు యువనేత పాదయాత్రను విజయవంతం చేసే బాధ్యతలను తీసుకున్నారు.

# దేశభక్తి త్యాగనిరతి ప్రతి ఒక్కరికి శిరోధార్యం కావాలి

## -టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు.

**జగ్గయ్యపేట, జనవరి 26, ప్రభాతవార్త :** దేశంపట్ల భక్తి, త్యాగనిరతి ప్రతి ఒక్కరికి శిరోధార్యం కావాలని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆకాంక్షించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని బంగారం కొట్ల కూడలి, అన్నక్యాంటీన్‌ల వద్ద గురువారం జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలల్లో రాజగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. మంగళవారం శోభాయమానంగా జరిగాయి. ఈసందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ దేశభక్తి, సేవా నిరతి, త్యాగం, ధార్మిక గుణాలు, క్రమశిక్షణ, వ్యక్తిత్వం దేశ అభ్యున్నతికి సోపానం అవుతాయన్నారు. త్యాగధనులు అందించిన స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగం అమలు ద్వారా పొందిన సార్వభౌమత్వాన్ని ప్రతి ఒక్క పౌరుడు కలిగివున్నాడన్నారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం మహాత్మాగాంధి విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, టిడిపి నాయకులు నూకల కుమారరాజ, మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, గల్లా సంధ్యారాణి, సంగెపు బుజ్జిబాబు, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకట్, కర్ల జోజి, నంబూరి శ్రీను, గెల్లా వైకుంఠరావు, మారేపల్లి శౌరి, చిలుకూరి కార్తీక్, కటికల అనిల్‌కుమార్, కొర్రకూటి సైదులు, మాదినేని పవన్, మచ్చా వాసు తదితరులు పాల్గొన్నారు. బంగారం కొట్ల వద్ద జరిగిన వేడుకలో షరాబు వర్తక సంఘ నాయకులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంపై జనం తిరగబడాలి

## హిందూపురం పర్యటనలో ఎమ్మెల్యే బాలకృష్ణ

**హిందూపురం, జనవరి 26 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలంతా ఏకమై తిరగబడాలని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం వివిధ కార్యక్రమాల్లో విస్తృతంగా బాలయ్య పర్యటించారు. ఈ సందర్భంగా పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో బాలయ్య మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేగా పనిచేసిన మహానేత తన తండ్రి ఎన్‌టి రామారావు ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసి ఎన్నో సంస్థలను ఇక్కడ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం గొప్పదన్నారు. ఈ రోజు సుదినం వసంతపంచమి మహాసరస్వతి కటాక్షం విద్యార్థులందరికి వుండాలన్నారు. అదేవిధంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అన్నారు. అయితే మన రాష్ట్రంలో రాజ్యాంగం అమలు కావడంలేదని జగన్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు కియా కార్ల పరిశ్రమ, అనేక ఉద్యోగ అవకాశాలను కల్పించారన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో జాబ్స్ లేవు, నోటిఫికేషన్లు లేవు, పరిశ్రమలు లేవు, రతనాల రాయలసీమలో జనం వలసబాట పట్టారని ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ఎక్కడా అభివృద్ధి లేదని కనీసం గుంతలు కూడా పూడ్చలేని దుస్థితిలో ప్రభుత్వం వుందన్నారు. మరో కార్యక్రమంలో మాట్లాడుతూ నాకు 60 ఏళ్లు వచ్చాయని ఎవడైనా అంటే వాడికి దబిడిదబిడే అని వార్నింగ్ ఇచ్చారు. అదేవిధంగా సరస్వతి విద్యామందిరంలో విద్యార్థులకు కావాల్సిన పరికరాలు, కస్తూరిబా పాఠశాలల్లో కంప్యూటర్లు, డెస్క్‌టాప్‌లు, మహిళా ప్రభుత్వ కళాశాలకు పెన్సింగ్ ఏర్పాటు, లేపాక్షి మండలం గలిబిపల్లిలో టిడిపి రాజ్యసభ సభ్యుని 30 లక్షల నిధులతో తారురోడ్డు నిర్మాణం పనులను బాలయ్య ప్రారంభించారు. అంతకుమునుపు టిడిపి నేత అంబికా లక్ష్మినారాయణ కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే బాలయ్య సతీసమేతంగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు తారకరత్న కూడా హాజరయ్యారు. కాగా మధ్యాహ్నం నూతనంగా నిర్మించిన శ్రీఉమానర్మదేశ్వర ఆలయానికి వెళ్లి శివలింగ ప్రతిష్ఠాపన వేడుకల్లో పాల్గొన్నారు. సాయంత్రం మెయిన్‌బజార్‌లో రోడ్‌షో ద్వారా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనంపై నిల్చుని ఇదేం ఖర్మ బ్రోచర్‌ను చేతబట్టుకుని ముందుకు వెళుతున్న సమయంలో రెండుమార్లు అదుపుతప్పి పడబోగా కార్యకర్తలు పట్టుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు, జెవి అనిల్‌కుమార్, నాగరాజు, బేవనహళ్లి ఆనంద్, కొల్లకుంట అంజనప్ప, అశ్వర్థరెడ్డి, కౌన్సిలర్లు, కన్వీనర్లు, నాయకులు, ఎన్‌బికె ఫ్యాన్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అలరించిన శకటాలు

**సచివాలయం. జనవరి 26. ప్రభాతవార్త.** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్‌ల సమక్షంలో విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి 13 అలంకృత శకటాలు తమ తమ శాఖల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించాయి. ఉత్తమ శకటాల ఎంపికకై ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, మునిసిపల్ శాఖ విశ్రాంత డిఈ జెట్టి రామకృష్ణ మోహన్‌రావు, ఆంధ్రా లయోలా కళాశాల అధ్యాపకులు డాక్టర్ మొవ్వా శ్రీనివాసరెడ్డి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. గృహ నిర్మాణ శాఖ, డిజిటల్ విద్యాబోధన, గ్రామ, వార్డు సచివాలయాల శకటాలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి.

రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ ఆయా శాఖల మంత్రులు, ఉన్నతాధికారులను అభినందిస్తూ అవార్డులు అందజేశారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ టి.విజయ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో జాయింట్ డైరెక్టర్‌లు పోతుల కిరణ్ కుమార్, శ్రీమతి టి.కస్తూరిబాయ్ మరియు సిబ్బంది పర్యవేక్షించారు.

# అసెంబ్లీ వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన శాసన సభాపతి తమ్మినేని సీతారాం

**సచివాలయం, జనవరి26, ప్రభాతవార్త:** 74వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం వెలగపూడిలోని అసెంబ్లీ భవనం ముందు జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు అనేక అడ్డంకులు, అవరోధాలను అధిగమించి దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందంటే అందుకు కారణం రాజ్యాంగ స్ఫూర్తేనని పేర్కొన్నారు. ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు దేశ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. దేశ సమగ్రత, సమైక్యతలను కాపాడేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో పేదరికం పూర్తిగా పోవాలని పేదవాడు సహాయం కోసం చేయిచాపే పరిస్థితులు లేని విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి బాలకృష్ణమాచార్యులు, రాజకుమార్, జయరాజు, జగన్‌మోహన్‌రావు తదిరత ఉప కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, చీఫ్ మార్షల్ సహా పలువురు ఎస్పిఎఫ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ ఇవోకు ఉత్తమ ప్రతిభ పురస్కారం

## ఘనంగా శ్రీ పంచమి వేడుకలు

## గణతంత్ర దినోత్సవ సంబరాలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 26, ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆజాదీకా అమృత మహోత్సవాల్లో భాగంగా విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన అధికారులకు రాష్ట్రం ప్రభుత్వం ఇచ్చే పురస్కారాలో భాగంగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబను రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధికారిణి, మరికొంత మంది ఆలయ ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగులుగా గుర్తిస్తూ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, డిప్యూటీ పోలీస్ కమీషనర్ విశాల్ గున్ని, చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ ప్రశంసా పత్రాలు పొందినవారిలో ఆలయ వైదిక కమిటీ సభ్యులు కోట ప్రసాద్, ఆర్.శ్రీనివాస శాస్త్రి, ఈఈ లింగం రమాదేవి, ఎఈవో ఎన్.రమేష్, బి.వెంకటరెడ్డి, అబ్జర్వేటర్స్ అమృతరావు, సీనియర్ అసిస్టెంట్ సతీష్, జూనియర్ అసిస్టెట్ భవ్య వున్నారు.

- శ్రీ పంచమి వేడుకలు : శ్రీ దుర్గమల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో గురువారం శ్రీ శుభకృతు నామ సంవత్సర మాఘ శుద్ధ పంచమిన శ్రీ సరస్వతి అమ్మవారి జన్మదినం“శ్రీపంచమి” రోజున వైదిక మండలి అర్చకులు శ్రీ దుర్గమ్మవారిని మరియు ప్రధాన ఉత్సవ మూర్తిని శ్రీ లక్ష్మీ గణపతి మందిరం వద్ద ఉత్సవమూర్తిని సరస్వతి దేవిగా అలంకరించి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పాఠశాల మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు అమ్మవారి ముఖ మండప ఉచిత దర్శనము కల్పించడంతో పాటు ఆలయ ఈవో స్వయముగా పాల్గొని విద్యార్థులకు ఒక కలము, అమ్మవారి ఫోటో, రక్షాకంకణం, కుంకుమ ప్రసాదం విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. - గణతంత్ర దినోత్సవ వేడుకలు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఓంకారం టర్నింగ్ వద్ద ఉదయం 7.30 గంటలకు జెండా వదన కార్యక్రమం నిర్వహించారు. ఈ జెండా వందన కార్యక్రమములో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ స్వయముగా పాల్గొని జెండా వందనం అనంతరం చిన్నారులకు దేవస్థాన సిబ్బందికి, భక్తులకు చాక్లెట్లు, లడ్డు ప్రసాదం పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆలయ వైదిక కమిటీ సభ్యులు, వేద పండితులు, వేద విద్యార్థులు, ఆలయ ఈఈ'లు, అసిస్టెంట్ ఈవో'లు, పోలీసు సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది, సెక్యూరిటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో దేవునికి నైవేద్యం

## సామాన్య భక్తులకు సంతృప్తికర దర్శనం

## గణతంత్ర దినోత్సవంలో టిటిడి ఇఓ ధర్మారెడ్డి



**తిరుపతి,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంగోఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, ఆ దిశగా పంటలు పండించే ఉత్పత్తుల కొనుగోలు చేయడానికి ప్రాధాన్యతనిస్తుందని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. ఇప్పటికే ఏడుకొండల వెంకన్నకు పూర్తిగా ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటల ఆహారపదార్థాలతోనే దేవునికి నైవేద్యం తయారుచేసి నివేదిస్తున్నట్లు చెప్పారు. టిటిడిలో గతంలో లేని విధంగా పలు రకాల సంస్కరణలు అమలుచేసి సామాన్యభక్తులకు మరింత సంతృప్తికరంగా స్వామివారి దర్శనం చేయిస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు అమలుచేసి 6.06లక్షలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించామన్నారు. ఇంకా టిటిడిలో పలు అభివృద్ధి పనులు, విద్య,వైద్యం ప్రాధాన్యతను వివరించారు. ఆగమపండితుల సలహాల మేరకు నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహిస్తున్నామన్నారు. అంతకుముందు టిటిడిపరిపాలన భవనంలో 74వ గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేశారు. భద్రత సిబ్బంది నుంచి గౌరవవందనం స్వీకరించారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కబరచిని 32మంది ఉద్యోగులకు పతకాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్,సిఇ నాగేశ్వరరావు, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి ,ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విశాఖ డెయిరీ చైర్మన్‌గా నియమితులైన ఆడారి ఆనంద్‌కుమార్

**విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త** విశాఖ డెయిరీ బోర్డు డైరెక్టర్ల సమావేశంలో కీర్తిశేషులు స్వర్గయ ఆడారి తులసిరావు జనవరి 4వ స్వర్గీయులయ్యారు. ఆడారి తులసిరావు, విశాఖ డెయిరీ చైర్మన్‌గా గత 36 సంవత్సరాలుగా పనిచేసే 13 జిల్లాలలో గల 2 లక్షల పాడి రైతులకు వారి కుటుంబాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వారి హాయంలో విశాఖ డెయిరి ప్రస్తుతం 8.5 లక్షల పాడి రైతులకు వారి కుటుంబాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వారి హాయాంలో విశాఖ డెయిరీ ప్రస్తుతం 8.5 లక్షలు లీటర్ల పాల విక్రయాలు చేస్తూ, 1500 కోట్ల టర్నోవర్ కలిగి ఉంది ఆయన చేసిన సేవలను, కృషిని స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. బోర్డు మీటింగ్‌లో సీనియర్ బోర్డు డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ విశాఖ డెయిరీ తదుపరి చైర్మన్‌గా ఆడారి ఆనంద్ కుమార్‌ను ప్రతిపాదించిగా, కోళ్ల కాటమయ్య బోర్డు డైరెక్టర్లు ఏకగ్రీవంగా తీర్మానం నుంచి ఆమోదించారు. నూతనంగా నియమితులైనటువంటి ఆడారి ఆనంద్‌కుమార్ చైర్మన్ విశాఖ డెయిరీ వారికి మేనేజింగ్ డైరెక్టర్ అయినటువంటి ఎస్‌వి రమణ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. మరింత ఉన్నత శిఖరానికి తీసుకెళ్తారని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ మేలైన పశుజాతిని పశుదాణా, పశువైద్యాన్ని అందించి పాడి రైతుల వారి అభివృద్ధికి కృషి చేస్తామని పాడి రైతులకు ఆరోగ్య సంక్షేమ పథకాలు సేవలు అందిస్తూ విశాఖ డెయిరీని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని, ఎప్పటిలాగే వినియోగదారులకు స్వచ్ఛమైన పాలు, పాల పదార్థాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు ఆనంద్‌కుమార్‌కి బోర్డు డైరెక్టర్లు మేనేజింగ్ డైరెక్టర్ వారు అధికారులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ బోర్డు డైరెక్టర్లు మేనేజింగ్ అధికారులు పాల్గొన్నారు.


# ప్రజాతంత్ర భారతావనికి వందనం- రైల్వేలో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవం

**గుంతకల్లు రైల్వే, జనవరి 26 ప్రభాతవార్త** భారతదేశం సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా అవతరించిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రంలో ఘనంగా జరియగాయి. స్థానిక రైల్వే క్రీడా మైదానంలో గురువారం జరిగిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆర్‌పిఎఫ్, రైల్వే హై స్కూల్ విద్యార్థులు, భారత స్కౌట్స్ గైడ్స్ కార్యకర్తలు సమర్పించిన కవాతును, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ రైల్వే సిబ్బందికి పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. అలాగే గుంతకల్లు రైల్వే డివిజన్ సాధిస్తున్న ప్రగతిని వివరిస్తూ, ప్రయాణికుల భద్రత, లక్షణాలను దృష్టిలో ఉంచుకుని డివిజన్ అధికారులు, సీనియర్ సబార్డినేటర్లతో నిత్యం రైలు మార్గాలు, సిగ్నలింగ్, రోలింగ్ స్టాక్ వ్యవస్థలపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ, భద్రతా సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-డిసెంబర్‌ల మధ్య గుంతకల్లు రైల్వే డివిజన్ రూ.1,366 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే 43 శాతం అధికం అన్నారు. అదే విధంగా 8.777 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా 616.9 కోట్ల రూపాయలరెవెన్యూను సాధించామన్నారు. రేణిగుంట నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు దూద్‌దురంతో ప్రత్యేక రైలు నిర్వహించడం ద్వారా 4.72 కోట్ల లీటర్ల పాలను దేశ రాజధాని న్యూఢిల్లీకి సరఫరా చేశామని, 25.95 మిలియన్ల ప్రయాణికులను గమ్యస్థానాకలు చేర్చడం ద్వారా 650.9 కోట్ల రూపాల ఆధాయం లభించిందన్నారు. రైలు భద్రత పటిష్ట పరిచే చర్యల్లో భాగంగా 5లెవెల్ క్రాసింగ్ గేట్లను తొలగించి ఆర్‌యుబి, ఆర్‌ఓబిలను నిర్మయించామన్నారు. గుత్తి-ధర్మవరంల మధ్య యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు పనులు తుదిదశకు చేరుకున్నాయన్నారు. ధర్మవరం-పాకాల సెక్షన్‌లో కలికిరి-తుమ్మనగుంటల మధ్య 59.6 కిలోమీటర్ల విద్యుదీకరణ ప్రాజెక్టు పనుల పూర్తి చేయడం ద్వారా గుంతకల్లు రైల్వే డివిజన్, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోనే విద్యుదీకరణ పూర్తి చేసి తొలి డివిజన్‌గా రికార్డు నమోదు చేసిందన్నారు. డివిజన్ పరిధిలో రైలు మార్గాల సామర్థ్యాన్ని పెంచే క్రమంలో వేగ పరిమితిని పెంపుదల చర్యల్లో భాగంగా స్వర్ణ చతుర్భుజి, స్వర్ణ వికర్ణ, రైళ్ల రద్దీ అధికంగా ఉండే ప్రధాన మార్గం అయిన ముంబై-చెన్నై ప్రధాన రైలు మార్గంలో గంటకు 130 కిలోమీటర్ల వేగంతో రైలు తిరిగే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. రేణిగుట నుంచి ధర్మవరం వెళ్లే రైళ్లకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ఇటీవల గుత్తిలో బైపాస్ రైల్వే లైనును ప్రారంభించామని, ప్రయాణికుల సౌకర్యార్థం గుంతకల్లు రైల్వే స్టేషన్లలో మూడు ఎస్కులేటర్లను, రాయచూరులో రెండు లిఫ్ట్ సదుపాయాలను కల్పించామన్నారు.

# శర్వానంద్ నిశ్చితార్థ వేడుక



టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ తాజాగా ఒకేఒక జీవితం మూవీ ద్వారా అడియెన్స్‌ను అలరించి మంచి సక్సెస్ అందుకున్నారు. త్వరలో శ్రీరామ్ ఆదిత్యతో మరో మూవీ చేయనున్నారు. ఇదిలా ఉండగా శర్వానంద్ త్వరలో పెళ్లిపీటలు ఎక్కనున్న సంగతి తెలిసిందే. తాజాగా గురువారం హైదరా బాద్‌లో శర్వానంద్, రక్షితరెడ్డిల ఎంగేజ్మెంట్ ఎంతో గ్రాండ్‌గా జరిగింది.. పలువురు సినీ ప్రముఖులు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి, సురేఖ దంపతులు పాల్గొన్నారు.త్వరలో శర్వానంద్ వివాహ వేడుక తేదీని



ప్రకటించనున్నారు.. తమ అభిమాన హీరో పెళ్లిపీటలు ఎక్కుబోతుండటంతో ఫ్యాన్స్ ఆయనకు సోషల్‌మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు పెడుతున్నారు. కాగా ఈ ఈవెంట్‌కు సంబంధించి హాజరైన సెలబ్రిటీల ఫొటోలు ఇపుడు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.

vaartha.com

# హీరో రక్షిత్ 'ఆపరేషన్ రావణ్'

పలాస 1978 లాంటి పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్‌తో అఖండ విజయం సాధించటమే కాకుండా పలువురు చిత్ర ప్రముఖులు, విమ ర్శకుల ప్రశంసలు అందుకున్నారు. న్యూఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్ గా కొత్త చిత్రం 'ఆపరేషన్ రావణ్'లో యువనటుడు రక్షిత్ అట్లూరి హీరోగా, సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిం చారు.. ఈచిత్రంలో సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్,నటుడు చరణ్‌రాజ్, తమిళ నటుడు విద్యాసాగర్ నటిస్తున్నారు.. ఈచిత్రం తో వెంకట సత్యదర్శకుడిగా పరిచయం





అవుతున్నారు.. నీ ఆలోచనలే నీ శత్రువులు అనే క్యాప్షన్‌తో రక్షిత ఉన్నఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేఘా అండ్ ఓమేఘా విద్యా సంస్థల వైస్‌చైర్‌పర్సన్ మాలతిరెడ్డి లాంచ్ చేశారు.. ఈ టైటిల్ పోస్టర్‌లో ఉత్కంఠంగా హైవే, సిటీ, ఇతర విజువల్స్ ఉండటం చిత్రంపై అంచనాలు కల్గిస్తోంది.. ద్యాన్ అట్లూరి నిర్మాణంలో షూటింగ్ పూర్తిచేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాల్లో నిమగ్నమైన ఈచిత్రం యూనిట్ నుంచి మరిన్ని వివరాలు త్వరలో వెలువడనున్నాయి.

# ఫ్యామిలీ డ్రామా 'సోదర సోదరీమణులారా'


నూతన దర్శకుడు రఘుపతి రెడ్డి రచన, దర్శకత్వంలో కమల్ కామరాజు, అపర్ణాదేవి ప్రధాన పాత్రల్లో 9 ఇఎం ఎంటర్‌టైన్‌మెంట్స్, ఐఆర్ మూవీస్ బ్యానర్లు సంయుక్తంగా విజయ్ కుమార్ పైండ్ల నిర్మిస్తున్న చిత్రం సోదర సోదరీమణులారా.. ఆకట్టుకునే టైటిల్‌తో రూపొందిన ఈచిత్రం ఇటీవల చిత్రీకరణ పూర్తిచేసుకుంది. పక్కా స్క్రిప్టుతో పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో 35రోజుల్లో



తెరకెక్కిన ఈచిత్రం హార్ట్ టచింగ్ ఫ్యామిలీ డ్రామాగా ప్రేక్షకులను అలరించనుంది.. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలుతెలుపుతూ యూనిట్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది.. సిస్టర్స్ అండ్ బ్రదర్స్ టాగ్‌లైన్‌తో కమల్ కామరాజు, అపర్ణాదేవి ఎమోషనల్ లుక్‌తో ఉన్న ఈచిత్రం ఫస్ట్‌లుక్ చూడాగానే ఆకట్టుకుంది.. టైటిల్ పోస్టర్‌తోనే అందరూ అన్వయించుకునే పాత్రలతో రియాలిస్టిక్ డ్రామాగా ఈసినిమా ఉండనుంది అనే ఫీలింగ్ కల్గిస్తోంది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈచిత్రాన్ని సమ్మర్‌లో విడుదల చేయనున్నారు. సిట్యువేషన్ పరంగా వచ్చే 3 పాటలున్న ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

# 'విక్టరీ' వెంకటేష్ 'సైంధవ్' ప్రారంభం

విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్ మార్క్‌మూవీ 'సైంధవ్'. గురువారం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ప్రముఖుల సమక్షంలో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.. హీరో నాని,రానా దగ్గుబాటి, నాగ





చైతన్య, నిర్మాత సురేష్‌బాబు, దిల్ రాజు, కె.రాఘవేంద్ర రావు, నిర్మాతలు మైత్రీ నవీన్, శిరీష్, వైరా మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి, ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల, 14రీల్స్ ప్లస్ గోపీ ఆచంట, దర్శకుడు విమల్‌కృష్ణ, ఫైన్‌స్క్రీన్ నిర్మాత సాహు గారపాటి, ఎస్ఎల్‌వి సినిమాస్ సుధాకర్ చెరుకూరి, బండ్ల గణేష్, సితార నాగవంశీ, డైరెక్టర్ బి.గోపాల్, ఎంఎస్ రాజు, నిర్మాత బెల్లంకొండ సురేష్, జెమినీ కిరణ్, జీసినిమాస్ ప్రసాద్ నిమ్మకాయల, రంజిత్ మూవీస్ దామోదర్ ప్రసాద్, క్లాసిక్ సుధీర్, నిజాం శశి ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. రానా దగ్గుబాటి, నాగచైతన్య, సురేష్‌బాబు స్క్రిప్టును మేకర్స్‌కు అందించారు. కె.రాఘవేంద్రరావు క్లాప్ బోర్డ్ ఇవ్వగా, దిల్‌రాజు కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి సన్నివేశానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. సైంధవ రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.. తాజాగా విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది.. యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లో ఉన్న వీడియో భారీ అంచనాలను నెలకొల్పిం ది..సైంధవ భారీ స్థాయిలో రూపొందనుంది.. ఇది వెంకటేష్ కెరీర్‌లో అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా నిలవనుంది,ఇతర నటీనటుల వివరాలను త్వరలో మేకర్స్ ప్రకటించనున్నారు. అన్ని దక్షిణాది భాషలతో పాటు హిందీలోను విడుదల కానుంది.






**టాలెంటెడ్ యాక్టర్ సుహాస్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రైటర్ పద్మభూషణ్.. నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించిన ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్.. ఛాయ్‌బిస్కెట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్ బ్యానర్లపై అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర, చంద్రు మనోహర్ నిర్మించిన ఈచిత్రాన్ని జి.మనోహర్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన రైటర్‌పద్మభూషణ్ ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఫిబ్రవరి 3న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈనేపథ్యంలో సుహాస్‌తో ఇంటర్వ్యూ విశేషాలు..**

# 'రైటర్ పద్మభూషణ్' అందరికీ కనెక్ట్ అవుతాడు



**ఈచిత్రం ప్రయాణం ఎలా మొదలైంది?**

ప్రశాంత్ కలర్ ఫొటో సినిమాకు సహాయ దర్శకుడు.. తర్వా త ఫ్యామిలీ డ్రామా అనే సినిమా చేశాను.. దానికి ప్రశాంత్ రైటర్.. తను అలా పరిచయం.. కలర్‌ఫొటో తర్వాత ఈ కథ చెప్పాడు.. చాలా ఎక్సయిట్ అయ్యాను.. నిర్మాతలు అనురాగ్, శరత్‌కి చెప్పాం..వారు ఎక్సయిట్ అయి వెంటనే తెరకెక్కించారు.

**అంత ఎక్సయిట్ అయిన పాయింట్ ఏంటి?**

సినిమా అంతా చాలా ఎక్సయిటింగ్‌గా ఉంటుంది. ముఖ్యం గా క్లైమాక్స్‌కు అందరూ కనెక్ట్ అవుతారు.. రైటర్ పద్మభూషణ్ కచ్చితంగా ఎంటర్‌టైన్ చేస్తాడు. ఇందులో అనుమానమే లేదు.

**ఈచిత్రంలో సస్పెన్స్ ట్విస్ట్ ఎలిమెంట్స్ ఉంటాయా?**

ఉంటాయి.. ఫస్టుహాఫ్‌లో రెండు, సెకండాఫ్‌లో మూడు ట్విస్టులు వస్తాయి. క్లైమాక్స్‌లో ఇంకా మంచి ట్విస్ట్ ఉంటుంది. ప్రతి మలుపుని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారు.

**కొత్త దర్శకులతో పనిచేయటం రిస్క్ కదా?**

నేను కొత్తవాడినే కదండీ.. ఛాయ్‌బిస్కెట్‌లో కొత్తవాళ్లు రాసిన స్క్రిప్టులతోనే నాకు పేరు, అవకాశాలు వచ్చాయి.. వాళ్ల కథలు బావుంటాయి.. ప్రేక్షకులకు నచ్చుతాయనే నమ్మకం ఆశతో మేం అంతా ఒక టీంగా ప్రయాణం చేస్తున్నాం.

**చెప్పిన టైం కంటే ముందే సెట్స్‌లో ఉంటారట కదా?**

కొంచెం ముందే వెళ్లిపోతే పనులు సరైన సమయంలో జరుగుతాయి.. హను రాఘవపూడి, శివ నిర్వాణ లాంటి దర్శకులతో పనిచేస్తున్నపుడు అది అలవాటైంది.. వాళ్లు ఉదయం 5 గంటలకే సెట్‌లో ఉంటారు. అలా ఉండటం వలన పనులు ఫాస్ట్‌గా నడుస్తాయి.. ఈసినిమాకు 60 రోజులు అనుకున్నాం.. కానీ 43రోజుల్లోనే పూర్తిచేశామంటే దానికి కారణం ఇదే..

**ఇది మీ మొదటి థియేటర్ రిలీజ్ మూవీ... ఇంకా విడుదల కాకముందే చాలా సినిమాలు లైన్‌లో పెట్టినట్టు ఉన్నారు?**

తర్వాత సినిమా గీతా ఆర్ట్స్ 2లో వస్తోంది. షూటింగ్ పూర్తయింది.. తర్వాత ఆనందరావు అడ్వం చర్స్ అనే మరో సినిమా చేస్తున్నాను.. అన్ని మంచి కథలు.. త్వరగా పర్తిచేసి ప్రేక్షకులకు చూపించాలనే ఎక్సయిట్‌మెంట్ ఉంది.

**ఈ కథకునిర్మాతలను మీరు ఒప్పించారా? లేదా దర్శకుడా?**

కంటెంట్ తనదే కాబట్టి ఆ బాధ్యత తనపైనేఉంటుంది.. అయితే నేను ఒక సోర్స్‌గా మాత్రమే ఉన్నాను.. మా హోం బ్యానర్ కాబట్టి ఒకసారి కథ వినండని చెప్పాను.. ఈ కంటెంట్‌కి ఎవరైనా ఎక్సయిట్ అవుతారు.. చాలా మంచి కంటెంట్.. ట్రైలర్‌లో చెప్పనిది ఒకటి సినిమాలో వస్తుంది. సినిమా చూసిన తర్వాత అది అర్థమవుతుంది.

**మీ కథలను ఎలా జడ్జ్ చేస్తారు?**

దీని కోసం పెద్ద ఆలోచించి లెక్కలు వేసుకోవటం ఉండదు.. కథ వింటున్నపుడు నేను ఎలా ఎంజాయ్ , ఎక్సయిట్ అవుతున్నానో చూస్తాను. డబ్బులు పెట్టే నిర్మాతలకు కూడ అదే ఎక్సయిట్ మెంట్ ఉందో లేదో చూసుకుంటాను.. ఇలా అందరూ ఉత్సాహంగా ఉంటేనే చేయొచ్చనే నమ్మకం వస్తుంది..

**మీరు చేసిన చిత్రాల్లో బాగా నచ్చిన చిత్రాలు?**

కలర్‌ఫొటో, నా కెరీర్‌కి ఒక టర్నింగ్ పాయింట్.ఆ సినిమా చాలా ఇష్టం. అలాగే తెరపై నన్ను నేను చూసుకున్న చిత్రం మిజిలీ.. అలా తెరపై చూసుకోవటంలో ఆ ఆనందమే వేరు

**ఈచిత్రం గురించి ప్రేక్షకులకు ఏం చెబుతారు?**

ప్రేక్షకులు కచ్చితంగా ఎంటర్‌టైన్ అవుతారు. హెవీ హార్ట్ ఫీలింగ్‌తో మంచి చిరునవ్వుతో బయటకు వస్తారు.. మంచి సినిమా చేశారని అభినందిస్తారు. ఇందులో ఎలాంటి అనుమానం లేదు.

# 'దర్శకేంద్రుడు' నిర్మాణంలో 'సర్కారు నౌకరి'

దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు నిర్మాతగా ఆర్‌కె టెలీషో ప్రై.లి. బ్యానర్‌పై గంగనమోని శేఖర్ దర్శకత్వంలో సర్కారు నౌకరి.. అనే నూతన చిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమం సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా నూతన నటి భావనా వళపండల్ హీరోయిన్‌గా ఈచిత్రం ద్వారా వెండితెరకు పరిచయం అవుతున్నారు. జీ స్టూడియోస్ నిర్మాత ప్రసాద్ నిమ్మకాయల, కెమెరా స్విచ్చాన్ చేశారు. మ్యాంగో మీడియా అధినేత,



గాయని సునీత భర్త రామ్ వీరపనేని గౌరవదర్శకత్వం వహించారు.. దర్శకేంద్రుడు కె.రాఘవేంద్ర రావు దేవుడిపటాలపై క్లాప్ ఇచ్చారు. అనంతరం హీరో, హీరోయిన్లపై తీసిన తొలిషాట్‌కు కె.రాఘ వేంద్రరావు దర్శకత్వం వహించగా, గాయని సునీత కెమెరా స్విచ్చాన్ చేశారు.. ఫిబ్రవరి 6 నుంచి నిరవధికంగా షూటింగ్ జరుపుకోనున్న ఈచిత్రంలో ఆకాష్, భావనా వళపండల్ , తనికెళ్లభరణి, సూర్య సాయి శ్రీనివాస్ వడ్లమాని, మణిచందన, రాజేశ్వరరి ముళ్లపూడి, రమ్య పొందూరి , త్రినాధ్ తదతరులు నటిస్తున్నారు.

# సత్యదేవ్ పాన్‌ఇండియా మూవీ 'జీబ్రా'



వెర్సటైల్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ కలిసి ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేస్తున్నారు.. సత్యదేవ్, డాలీ ధనంజయ ఇద్దరికీ ఇది 26వ ప్రాజెక్టు.. కాగా రిపబ్లిక్ డే సందర్భంగా గురువారం ఈచిత్రం టైటిల్‌ను మేకర్స్ ప్రకటించారు.. ఈచిత్రానికి జీబ్రా అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారుచేశారు. టైటిల్ లోగోకు స్పీడోమీటర్ అమర్చబడి ఉంది.. దీనిలో చెస్ ఫీనస్ వైట్ నైట్, బ్లాక్ నైట్ లని కూడ గమనించవచ్చు.. చెస్ ఆటలో నైట్ ఒక తెలివైన మూవ్.. టైటిల్ మాదిరిగానే టైటిల్ పోస్టర్ కూడ ఆకట్టుకునేలా ఉంది.. ఇది తప్పకుండా సినిమాపై ఆసక్తిని కల్గిస్తోంది.. పద్మజ ఫిలింస్ ప్రై.లి. ఓల్డ్ టౌన్ పిక్చర్స్ పతాకాలపై ఎస్ఎన్‌రెడ్డి , బాల సుందరం, దినేషన్ సుందరం నిర్మిస్తున్న ఈచిత్రంలో ప్రియా భవానీశంకర్, జెనిఫర్ పిచనెటో హీరోయిన్లుగా నటిస్తున్నారు. వెటరన్ యాక్టర్ సత్యరాజ్ ఈసినిమాలో కీలకపాత్రలో నటిస్తున్నారు.. సత్య ఆకల, సునీల్ ఇతర ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. టీం 50 రోజుల మొదటి షెడ్యూల్‌ను పూర్తిచేసింది.. మిగిలిన షూటింగ్ హైదరాబాద్, కోల్‌కతా, ముంబై ప్రాంతాల్లో ప్లాన్ చేశారు.. ఈ పాన్‌ఇండియన్ మూవీ కోసం మేకర్స్ మోస్ట్ వాంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్‌ను ప్రాజెక్టులో పనిచేస్తున్నట్టు ప్రకటించారు.. రవి మ్యూజిక్ చిత్రాన్ని మరోస్థాయికి తీసుకెళ్తుందని, అతని మ్యూజిక్ సినిమా పోల్ అని ఎస్ఎన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో బాలసుందరం, సహనిర్మాత సుమన్ ప్రసార బాగే ఉన్నారు. ఈపాన్ ఇండియా మూవీ తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.

# సెన్సేషనల్ రికార్డు సొంతం



బాలీవుడ్ బాద్షా షారుఖ్‌ఖాన్ హీరోగా దీపికా పడుకొనే హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం పఠాన్. .భారీ యాక్షన్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కింది.. ఈచిత్రంలో మరోబాలీవుడ్ నటుడు జాన్ అబ్రహం ఇందులో విలన్‌పాత్రలో నటించారు. యష్ రాజ్ ఫిలింస్ అత్యంత భారీస్థాయిలో నిర్మించింది.. సిద్ధార్థ ఆనంద్ ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. అందరిలో మొదటి నుంచి భారీ అంచనాలు ఏర్పడిన ఈచిత్రం అత్యధికంగా 8వేల స్క్రీన్స్‌లో ప్రపంచ వ్యాప్తంగా సినీ అభిమానులకు చేరువైంది.. ఇక్కడ ఫస్ట్‌డే షో నుంచి సూపర్ డూపర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది.. ఈమూవీ ఈనెల 24 అర్థరాత్రి 12.30కు స్పెషల్ షో అని కూడ అదనంగా ప్రదర్శించనున్నారు.. ఈ స్పెషల్ షోలను పఠాన్ బయ్యర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది..

# గణతంత్ర దినోత్సవ వేడుకలో మహిళలు

**ఈ మట్టి మీద మమకారాన్ని చాటుకొనే అద్భుతమైన క్షణాలవి. దేశభక్తినిగుండెలనిండా నింపుకొని మువ్వన్నెల జెండాని గర్వంగా ఎగరేసే ఆ వేదికపై.. ఈ సారి నారీశక్తి తనని తాను సగర్వంగా చాటుకుంటోంది. ఈ దేశం కోసం మేమున్నాం అంటున్న మహిళాశక్తిలో మన తెలుగమ్మాయీ ఉంది.**



**చిన్ననాటి స్ఫూర్తితో...** చిన్నతనంలో టివిలో చూసిన గణతంత్ర దినోత్సవ వేడుక లనే స్ఫూర్తిగా తీసుకుని నేడు భారత వైమా నికి దళానికి సారథ్యం వహిస్తోంది తెలుగ మ్మాయి. స్క్వాడ్రన్ లీడర్ సింధురెడ్డి. 'అమ్మ సహోద్యోగి భారత వాయుసేనలో ఉండేవారు. అలా అమ్మతో కలిసి బెంగ ళూరులో వైమానికదళం నిర్వహించే ప్రదర్శ నలకు వెళ్లేదాన్ని ఆకాశంలో విమానాల విన్యాసాల చూసి నాకూ గాలిలో అలా విమానాలతో విన్యాసాలు చేయించాలనే ఆశ ఉండేది. ఆ కోరిక నేడిలా తీరుతోంది. వైమానికి దళంలో అడుగుపెట్టాక యుద్ధ హెలికాప్టర్‌లను నడపడం గర్వంగా ఉండేది. ఈ గణతంత్ర దినోత్సవంలో పాల్గొనే అర్హతను సాధించినప్పుడు చిన్నప్పట్నుంచీ నేను చూసిన గణతంత్ర దినోత్సవ వేడుకల వీడియోలు నా కళ్లముందు మెదిలాయి. 144 మంది ఉండే ఈ బృందంలో మరో ముగ్గురు మహిళా ఆఫీసర్లు కూడ ఉన్నారు. వీరందరినీ ముం దుండి నడిపించే అవకాశాన్ని అందుకోవడం ఓ మహిళగా గర్వంగా భావిస్తున్నా. ఢిల్లీలో ఒక డిగ్రీ ఉష్ణోగ్రతలో వేకువజామున 3 గంటలకు రిహార్సల్ చేయడం మామూలు విషయం కాదు. అయితే పరేడ్‌ని నడిపించే బాధ్యత ముందు అవేవీ గుర్తుకు రాలేదు. బెస్ట్ మార్చ్ కంటింజెంట్ ట్రోఫీ తీసుకోవాలనే లక్ష్యంతో కష్టపడ్డా. ఈ రంగంలోకి నేను అడుగు పెట్టేట ప్పటికీ, ఇప్పటికీ పరిస్థితి మారింది. అమ్మాయి లకూ అవకాశం చిక్కుతోంది. వైమానిక దళం లో లింగ వివక్షతకు చోటు లేదు. సమాన అవకాశాలున్నాయి ఏ రంగంలోనైనా స్థానాన్ని సంపాదించగల సత్తా మనలో ఉంది. స్పష్టంగా ఓ లక్ష్యం దిశగా అడుగు లేయ గలిగితే చాలు. అనుకున్నది సాధించగలం.

**శత్రు విమానాల భరతం పడుతూ..** వాయు క్షిపణి వ్యవస్థ గొప్పతనాన్ని చాటుతూ లెఫ్టినెంట్ చేతనాశర్మ నేతృత్వంలో జరగనున్న





ప్రదర్శన మరోసారి మహిళాశక్తిని చాటనుంది. 'శత్రు విమానాలు, డ్రోన్లను పసిగడుతూ, గగనతల రక్షణలో కీలకమైన బాధ్యతలను నిర్వరిస్తున్నా. క్షిపణి దళాలకు నేతృత్వం వహించే అవకాశం అందుకోవడం నా అదృష్టం' అంటున్న శర్మది ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ ఎజిమెంట్ యూనిట్. భోపాల్ నిట్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. చిన్నప్పటి నుంచి దేశరక్షణలో పాలుపంచుకోవాలను ఆశయాన్ని నెరవేర్చుకున్నారీమె.

**14 ఏళ్ల కల ....** 'నేను మహిళా లెఫ్టినెంట్ కమాండర్‌ను కాదు.. మగవారితో సమానంగా విధులు నిర్వహిస్తున్న లెఫ్టినెంట్ కమాండర్‌ను' అనే 29 ఏళ్ల దిశా అమృత్ ఈ గణతంత్ర దినోత్సవాల్లో 144 ముందున్న నౌకాదళ కవాతు బృందానికి నేతృత్వం నేతృత్వం వహిచ్చారు.. 'మాది మంగళూరు. సాయుధ దళాల్లో చేరి దేశసేవకు అంకితమవ్వాలన్నది నాన్న కల. అది తీరలేదు. కానీ ఆయన మాటలు వింటూ పెరిగిన నేను దేశసేవలో అడుగుపెట్టాలకున్నా. సాయుధ దళాల్లో చేరాలనే కలతో ఎన్‌సిసి క్యాడెట్‌గా చేరా. కర్ణాటకలో కంప్యూటర్ సైన్స్ పూర్తిచేశా. ఆ తర్వాత ప్రవేశ పరీక్ష రాసి నావికాదళంలో చేరి. అండమాన్ నికోబార్ నావిక, వైమానికి కార్యకలాపాల అధికారికా బాద్యతలు నిర్వరిస్తున్నా. 2008లో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ రిపబ్లిక్ టీంలో పాల్గొన్నా. అప్పట్నుంచీ నావికాదళానికి నాయకత్వం వహించాలన్నది నా కల. అదిలా 14 ఏళ్లకు నెరవేరుతోంది' అంటున్న దిశాతోపాటు ఈ ప్రదర్శనలో ప్లటూన్ కమాండర్స్‌గా మరో ఇద్దరు మహిళా లెఫ్టినెంట్లూ ఉన్నారు.

**గగుర్పొడిచే విన్యాసాలతో...** ఆయుధాలతో, ద్విచక్రవాహనాలపై విన్యాసాలు చేయడం తనకిష్టమంటారు లెఫ్టినెంట్ డింపుల్ భాటియా. 'డేర్ డెవిల్స్'గా.. సాహసపూరితమైన ప్రదర్శ నలతో మహిళాశక్తిని చాటడమే మా ధ్యేయం. విన్యాసాలు ప్రదర్శించడంలో మా బృందానికి చక్కని అనుభవం ఉంది. ఈ ఏడాదీ అవకాశం దక్కడం మా అదృష్టం' అంటున్న డింపుల్ 2021 బ్యాచ్‌లో చెన్నై ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీ శిక్షణ ముగించుకు న్నారు. శిక్షణ సమయంలో చేసిన సాహసాలకు వెండిపతకాన్ని కూడా అందుకున్నారు.






**ఒంటెలపై కవాతు...** బిఎస్‌ఎఫ్‌కు చెందిన 12 మంది మహిళలు మొదటిసారి ఒంటెలపై కవాతు నిర్వహిస్తున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వీరంతా తమ రాష్ట్రాల సంస్కృతి, కళలు, ప్రతిబింబించేలా జర్దోసీ కళ అద్దిన ప్రత్యేకమైన యూనిఫాంని. మేవాడ్ రాజసం ఉట్టిపడేలా తలపాగాలు ధరిస్తారు. ఈ పెరేడ్ కోసం మూడునెలలు ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు వీరంతా. ❑

# గుండెను మారుస్తూనే ఉంటారు..



నా గుండె ఆగిపోతుందని అనుకున్నప్పుడల్లా గుండె మార్పిడి శస్త్రచికిత్స జరుగుతుంటుంది. మీరు చదివింది నిజమే. ఇప్పటికి రెండు సార్లు అలా మార్చారు. డైలేటెడ్ కార్డియోమయోపతీ అనే వ్యాధితో పుట్టిన నన్ను అమ్మానాన్న చాలా గారబంగా పెంచారు కండరాల్లో రక్తసరఫరాకు ఆటంకం కలిగి, గుండె పూర్తిగా ఆగిపోతుంది. అప్పుడు ఎవరైనా అవయవ దానం చేస్తే బతుకుతుంటా. ఈ రోజు నేనిలా మీ ముందుండటానికి కారణమైన అవయవ దానంపై అందరికీ అవగాహన కలిగించాలన్నదే నా లక్ష్యం. అలాగే దీనికయ్యే ఖర్చునూ పేదలు తట్టుకోలేరు. అటువంటివారికి తిరిగి జీవితాన్ని అందించడం కోసం 2011లో 'లైట్ ఏ లైఫ్' ఛారిటబుల్ ట్రస్టును స్థాపించా. దీని ద్వారా పేద రోగులకు అవయవ దానంతో పాటు ఆర్థికసాయమూ అందేలా కృషి చేస్తున్నా. చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టం. దీంతో గుండెమార్పిడి జరిగిన కొన్ని నెలల్లోనే వైద్య నిపుణుల సలహాతో బ్యాడ్మింటన్, సైక్లింగ్ వంటి క్రీడలను సాధన చేస్తుంటా. ఏటా అవయవ మార్పిడి జరిగేవారు పాల్గొనే వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్‌లోనూ ఉంటా. దేశ విదేశాల్లో పలుపోటీలు, మారథాన్‌లలోనూ పాల్గొని అవయవదానంపైనా.. గుండె మార్పిడి తర్వాత మంచి జీవనశైలితో ఆరోగ్యంగా ఉండొచ్చని అవగహన కలిగిస్తున్నా. మనకు దక్కిన విలువైన ఈ ఒకే ఒక్క జీవితాన్ని ఆపన్నులకు సాయం కోసమై ఉపయోగించాలన్నదే నా ఆశయం. చివరి శ్వాస వరకు పేద రోగులకు ఆర్థిక చేయూత నందించడానికి కృషి మాత్రం ఆపను. ❑

# మెడపై నెక్లెస్‌లా..



ఎక్కువగా ఫోన్ వాడేవాళ్లు.. మ్యూజిక్ ప్రియులు ఆలోచించేది రెండే రెండు. ఇయర్ ఫోన్ ఏది మంచిది ఏ హెడ్‌సెట్ వాడొచ్చు? అందుకే ఇవి.. బడ్జెట్‌లో మెడపై నెక్లెస్‌లా వాలిపోయి చెవుల్లో చక్కగా బదిగిపోతాయి. హెచ్‌డి క్వాలిటీతో.. ఫోన్ మాట్లాడటంతో పాటు హెచ్‌డి స్టీరియో క్వాలిటీతో మ్యూజిక్ వినొచ్చు. తక్కువ బరువుతో మెడకు చుట్టుకుని ట్రెండీగా కనిపిస్తుంది. వినసొంపైన బాస్, ట్రిబుల్ దీంట్లో ప్రత్యేకం. బిల్ట్‌ఇన్‌గా ఏర్పాటు చేసిన మైక్‌తో మీరు మాటలు అవతలి కాలర్‌కి స్పష్టంగా వినిపిస్తాయి. బ్లూటూత్‌తో ఫోన్‌కి కనెక్టుచేసి 30 అడుగులు పరిధిలో వాడుకో వచ్చు. ఒక్కసారి చార్జ్‌చేస్తే 10 గంటలు పనిచేస్తుంది. ఒకేసారి రెండు ఫోన్‌లకు ఇయర్‌ఫోన్‌ని అనుసంధానం చేయొచ్చు (డ్యుయల్ పెయిరింగ్). అవసరం లేనప్పుడు ఇయర్‌ఫోన్‌లు లోపల ఉన్న అయస్కాంతంతోరెండు అతుక్కుంటాయి. దీంతో మెడపై ఎలాంటి అసౌకర్యం కలగదు. ఒకే ఒక్క బటన్‌ని నొక్కితే చాలా. ఫోన్‌తో జతకట్టేస్తుంది. ❑

# గ్లిజరిన్‌తో చర్మసొగసు



చలిగాలుల ప్రభావానికి చర్మం సహజత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. గ్లిజరిన్‌తో ముఖాన్ని మెరిసేలా చేయొచ్చు అంటున్నారు నిపుణులు. చర్మాన్ని గ్లిజరిన్ పొడారకుండా సంరక్షించగలదు. ముందుగా మాఖాన్ని మురికి లేకుండా శుభ్రపరచాలి. ఆ తర్వాత గ్లిజరిన్‌లో ముంచిన దూది ఉండతో ముఖాన్ని మృదువుగా తుడవాలి. కన్ను, నోటి వద్ద కాకుండా మిగతా భాగాన్ని మాత్రం తుడిచి పూర్తిగా ఇంకే మరకు ఆరనిస్తే చాలు. ఇది మాయిశ్చ రూజర్‌గా పనిచేయ డమే కాకుండా చర్మరంధ్రాల నుంచి చలిగాలులకు నీరు ఆవిరవ్వకుండా కాపాడి తేమగా ఉంచుతుంది.

**క్లెన్సర్‌గా....** మూడు చెంచాల పాలకు చెంచా గ్లిజరిన్ కలిపి ముఖానికి రాసి ఆరనిచ్చి రాత్రంతా వదిలేయాలి. ఉదయం చల్లని నీటితో కడిగితే ముఖ చర్మ రంధ్రాల్లో మురికి దూరమవుతుంది. బయటికెళ్లొచ్చిన తర్వాత ముఖంపై పేరుకొన్న దుమ్ము, ధూళిని దూరం చేయడానికి, అలాగే మేకప్‌ను శుభ్రపనరచ దానికీ ఇది ఉపయోగపడుతుంది. అరకప్పు నీటిలో చెంచాన్నర గ్లిజరిన్, మూడు చెంచాల మొక్కజొన్న పిండి కలిపి చిక్కగా అయ్యేవరకు ఉడికించి చల్లార్చాలి. ఈ పేస్టును ముఖానికి రాసి తడీ పొడిగా ఉన్నప్పుడు గోరువెచ్చని నీటితో కడిగితే చాలు. ముఖచర్మంపై మురికి పోయి అద్దంలా మెరుస్తుంది.

**టోనర్‌గా..** ముఖాన్ని శుభ్రపరచిన తర్వాత కప్పు నీటిలో రెండు చెంచాల గ్లిజరిన్ కలిపిన మిశ్రమంతో ముఖాన్ని కడిగితే చాలు. చర్మ రంధ్రాలను మూసుకొనేలా చేసి చర్మాని బిగుతుగా మారుస్తుంది. పావుకప్పు గ్లిజరిన్‌కు కప్పున్నర గులాబీ నీటిని కలిపి ముఖాన్ని కడిగినా చాలు. మంచి టోనర్‌గా మారుతుంది. అలాగే సమపాళ్లలో పెట్రోలియం జెల్లీ, గ్లిజరిన్, విటమిన్ ఈ ఆయిల్ కలిపి స్నానానికి ముందు ముఖానికి అప్లై చేసి పది నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత స్నానం చేస్తే ముఖచర్మం పొడారకుండా మృదువుగా మెరుపులీనుతుంది.

**యాంటీఏజింగ్‌గానూ....** ముఖంపై వచ్చే వృద్ధాప్య ఛాయలు, ముడతలు, గీతలను గ్లిజరిన్ తగ్గించు కోవచ్చు. ఒక గుడ్డు తెల్లసొనను గిన్నెలో వేసి చెంచా చొప్పున తేనె, గ్లిజరిన్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్ర మాన్ని మూఖానికి, మెడకు పుట్టించి 20 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగితే చాలు. ఇలా వారానికి రెండు లేదా మూడుసార్లు చేస్తే ముఖంపై గీతలను దూరం చేయొచ్చు. అలాగే చెంచా ముల్తానీ మట్టికి నాలుగుచెంచాల బాదం పొడి, రెండు చెంచాల గ్లిజరిన్ కలిపిన మిశ్ర మాన్ని ముఖానికి రాసి ఆరనిచ్చి కడిగితే మొటిమల వల్ల వచ్చే మొండి మచ్చలను మాయం చేయొచ్చు. ❑

# బీట్‌రూట్ రైస్ బాల్స్

**కావలసినవి** : 1. బీట్‌రూట్ జ్యూస్-ముప్పావు కప్పు , రైస్ పౌడర్- అర కప్పు జొన్నపిండి-1 టేబుల్ స్పూన్, ఉప్పు-తగినంత

**తయారీ :** ముందుగా బీట్‌రూట్ జ్యూస్‌లో కొద్దిగా ఉప్పు వేసుకుని.. చిన్న మంట మీద మరిగించాలి. అనంతరం రైస్ పౌడర్ వేసి గరిటెతో తిప్పుతూ ఉండాలి. దగ్గర పడే సమయంలో మళ్లీ జొన్నపిండి వేసి తిప్పుతూ ఉండాలి. బాగా దగ్గర పడిన తర్వాత చల్లార్చి.. చేతులకు నూనె రాసుకుని.. చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. వాటిని ఆవిరిపై బాగా ఉడికిచుకుని.. కారంగా కావాలంటే పచ్చిమిర్చి, కొత్తిమీర పసుపు, జీలకర్ర , ఆవాలు, కారం, కొద్దిగా ఉప్పువేసుకుని తాలింపు పెట్టుకోవచ్చు. తీపిగా కావాలంటే కొబ్బరి కోరు, బెల్లంకోరు బాగా కలుపుకుని.. అందులో ఈ ఉండలను వేసుకుని సర్వ్ చేసుకోవచ్చు. ❑



# దీంతో మరకలు మాయం



**వంటచేసే హడావుడిలో..** ఆహార పదార్థాలు చెల్లాచెదురు అవుతాయి. నూనె, పాలూ వంటి ద్రవ పదార్థాలు ఒలుకుతూ ఉంటాయి. ఇలాంటప్పుడు వాటిని క్లాత్‌తో తుడవడం, తిరిగి దాన్ని శుభ్రపరచడం వంటి పనులు ఎక్కువ సమయం తీసుకుంటాయి. పైగా ఓ పట్టాన వాటి తాలూకు వ్యర్థాలూ, జిడ్డూ వదలవు. అయితే ఇప్పుడా బాధ అక్కర్లేదు మైక్రోఫైబర్‌తో తయారు చేసిన కిచెన్ క్లాత్‌లు ఈ సమస్యని తీరుస్తున్నాయి. ఇవి నీటిని ఇట్టే పీల్చుకుంటాయి. జిడ్డుని గ్రహించవు. కాబట్టి వీటిని వినియోగిం చడం చాలా సులువు. ❑

# విద్యాసిద్ధిదాయిని



**మానవ జీవన చైతన్య దిశానిర్దేశం చదువు, సంస్కారజ్ఞానాన్ని ప్రసాదించు చదవుల తల్లి జ్ఞాన సరస్వతి దేవి.**

'శ్రీ' అనే శబ్దం శక్తి స్వరూపాన్ని వివరిస్తుంది. 'విద్' ధాతువునుండి విద్యశబ్దం ఏర్పడుతోంది మరియు దీని ముఖ్యార్థం జ్ఞానముగా చెప్పుకోవచ్చును. జ్ఞానాన్ని పరబ్రహ్మ రూపంగా కూడా చెప్పుకోవచ్చును. శుభ కార్యక్రమానికి ముందుగా వాక్కునకు నమస్కరిస్తారు. ఉచ్చారణా దోషాలు కలుగకుండా ప్రార్థన చేస్తారు ఉద్చారణా దోషాలు లేని వాక్కు అద్భుత ఫలితానిస్తుంది. జ్ఞాన సముపార్జనకు మానసిక ఏకాగ్రత ముఖ్యము మానసిక ఏకాగ్రతకు ధ్యానము ప్రధానము ధ్యానానికి విద్య మైలం. విద్య అంతర్ముఖ, బహిర్ముఖ ఉద్దీపన కలుగచేస్తుంది. సక కళలకు, విద్యకు అధిదేవత శ్రీ సరస్వతీదేవి. గాయత్రీ ఉపాసలో కూడా సరస్వతీదేవి ప్రస్తావన కనబడుతుంది. సరస్వతీదేవిని గాయత్రి మాతగా భావిస్తూ ప్రార్థన చేస్తారు. "సర్వవర్ణే మహాదేవి సన్యావిద్యే సరస్వతి', సరస్వతీ మాహయామి..' సరస్వత్యై నమ.. అంటూ నమస్కరిస్తారు. సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి, విద్యారంభం కరాష్యామి..' అంటూ విద్యా భ్యాసము ప్రారంభిస్తారు. అగ్ని కార్యక్రమాలలో కూడా సరస్వతీ దేవి ప్రార్థన కనిపిస్తుంది. ఋగ్వేదంలో కూడా సరస్వతీదేవి ప్రస్తావన కలదు. ఈ విధంగా సరస్వతీదేవి ప్రస్తావన అన్ని జ్ఞాన సముప్జాన కార్య క్రమాలలో, పితృకార్యములలో, దేవతాపూజా విధానాలలో కనిపిస్తుంది. ఋగ్వేదంలో కూడా సరస్వతీదేవి ప్రస్తావన కలదు. ఈ విధంగా సరస్వతీదేవి ప్రస్తావన అన్ని జ్ఞాన సముపార్జన కార్యక్రమాలలో, పితృకార్యములలో, దేవతాపూజా విధానాలలో కనిపిస్తుంది. సరస్వతీ కటాక్షం లేకుండా ఎటు వంటి జ్ఞాన సముపార్జన జరుగదు. జ్ఞానసముపార్జన లేని జీవితం వ్యర్థమౌతుంది. సరస్వతీదేవి పరమ సాత్విక మూర్తి. ఆమె వీణ ధరించి, పుస్తకం చేబూని, హంస వాహనముపై ధవళవస్త్రాలం కరణలో, నిర్మలంగా, ప్రశాంతంగా దర్శనమి స్తుంది. 'హంస'ను పరబ్రహ్మంగా కీర్తిస్తారు. పద కవితా పితామహుడైన అన్నమాచార్యుడు శ్రీవేకంటేశ్వరుని హంసగా అభివర్ణిడు. హంసకు పాల నుండి నీటిని వేరుపరచే అద్భుతమైన శక్తివుంది. అంటే మంచిని గ్రహించి, చెడును విస్మరించ టం అని దీని అర్థం. 'సరస్వతి' అనే పదం తనను తాను తెలుసుకు శక్తి అని కూడా చెప్ప వచ్చును. ఈ శక్తి జ్ఞానులకు మాత్ర మే సాధ్యం. అటువంటి జ్ఞానానికి, సర్వ కళలకు అధిదేవతైన శ్రీసరస్వతీదేవి మాఘ శుద్ధ పంచమినాడు జన్మించి నట్లుగా చెబుతారు. మాఘమాసం శిశర ఋతువులో వచ్చినప్పటికి, వసంతృతువుకు స్వాగత సన్నాహాలు ప్రారంభ మవుతాయి. ఇదే రోజును శ్రీపంచమిగాను, మదన పంచమిగాను వసంతపంచమి గాను కూడా జరుపుకుం టారు. సరస్వతీదేవిని బ్రహ్మ తనకు తోడుగా ఉండటానికి సృజించాడని, విష్ణువు సృజిం చాడని విష్ణుపురాణంలోను, దుర్గా మాత సృజించినదని దేవీభాగవతంలోను కనబడుతుంది. సరస్వతీదేవికి శారదాదేవి, హంసవాహిని, బుద్ధిరాత్రి, వరదాయని, కౌమారి మొదలగు పేర్లు కలవు. సరస్వతీ పురాణంలో దక్షిణామూర్తి, బ్రహ్మ, విష్ణువు, పరమేశ్వ రుడు, శ్రీరాముడు, గణపతి, కుమారస్వామి, వాల్మీకి, వ్యాసుడు, ఇంద్రుడు, సూర్యుడు, శంకరాచార్యుడు మొదలైనవారు స్తుతించిన స్తోత్రాలు కనబడతాయి. సరస్వతీదేవి కరుణతో విశేషజ్ఞానము, వాక్సుద్ధి, మంత్ర సిద్ధి, జ్ఞానసిద్ధి, ధారణాసిద్ధి, మేధాసిద్ధి కలుగుతుంది.

– డా. దేవులపల్లి పద్మజ



ఆధ్యాత్మికం

# ఆదరణే ఔషధమని గుర్తించండి!

వ్యధ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మా అమ్మను చావు భయం వెంటాడుతున్నది. 55 ఏళ్ళ వయస్సుకే ఆమెలో చనిపోతానన్న భయం కలుగుతున్నది. దీంతో బాగా దిగులుపడి క్షీణించిపోతున్నది. రాత్రి పూట సరిగా నిద్రపట్టడం లేదు. పగలు ఎవరితోనైనా మాట్లాడుతున్నప్పుడు కొంత బాగుంటుంది. ఒంటరిగా వున్న సమయంలో చనిపోతానన్న ఆలోచనలు కలవరపరుస్తుంటాయి. రెండేళ్ళ క్రితం అమ్మ, నాన్న ఇద్దరికి కొవిడ్ వచ్చింది. నెల రోజులు చికిత్స చేసినా నాన్నను బ్రతికించుకోలేక పోయాం. అమ్మ అతి కష్టం మీద కోలుకున్నది. అన్నయ్య అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడు. కొవిడ్ నిబంధనల వల్ల నాన్న చనిపోయినపుడు అన్నయ్య రాలేకపోయారు. తరువాత ఒకసారి వచ్చి ఇక్కడే పదిరోజులు ఉండి అమ్మను ఓదార్చి అవసరానికి సరిపడా డబ్బు ఇచ్చి వెళ్ళారు. ఒంటరిగా ఉంటే మరింత దిగులు పడుతుందని చెప్పి మా ఇంటికి తీసుకొచ్చాం. నేను, నా భర్త ఉద్యోగాలు చేస్తున్నందును ఉదయం వెళ్ళి సాయత్రం వస్తాం. మా పదేళ్ల పాప కూడ ఉదయం స్కూలుకు వెళ్ళి సాయంత్రం వస్తుంది. మా ఇంట్లో అందరం ఉన్నా అమ్మ సాయంత్రం వరకు ఒంటరిగానే ఉంటుంది. మేము ఉన్నది పెద్ద అపార్ట్‌మెంట్ అయినా ఎవరి ఇంట్లో వారు ఉంటారు తప్ప, కలసి కబుర్లు చెప్పుకోవడం తక్కువ. దీంతో దాదాపుగా రోజంతా ఆమె ఒక్కతే ఇంట్లో ఉంటుంది. పల్లెలో ఉన్నా బాగుండేది, నలుగురు కలసి మాట్లాడుకునే వారం అంటూ బాధపడుతున్నది. ఆమె పుట్టింది పల్లెటూరే అయినా ఇప్పుడు అక్కడ మాకు ఎవరూ లేరు. మా అమ్మకు పెళ్లయిన తరువాత అమ్మమ్మ వాళ్ళ ఊరిలో ఉన్న పొలం, ఇల్లు అమ్మేసి పట్టణానికి వచ్చేశారు. ఆమె చనిపోతానన్న భయం వల్ల నీరసించి పోతున్నది. అప్పుడప్పుడు చనిపోతే ఈ మానసిక క్షోభ ఉండదు కదా అంటుంది. అలాగే ఆత్మహత్య చేసుకుంటే మంచిదంటుంది. ఆమె మాటలు విని ఒక్కోసారి మాపాపకూడ ఏడుస్తున్నది. ఇటీవల ఆమెకు నిద్రపట్టి, బాగా ఆకలి వేసేందుకు ఏదైనా మందులు ఇమ్మని డాక్టరు వద్దకు వెళ్ళాం. ఆయన అన్ని పరీక్షలు చేసి శారీరక లోపం ఏదీ లేదని ఆమె అనవసరంగా భయపడి డిప్రెషన్‌కు గురవుతున్నదని చెప్పారు. నాస్నేహితురాలు ఒకామె మాట్లాడుతూ సైకియాట్రిస్టు మందులు ఇస్తారని, సైకాలజిస్టు కౌన్సెలింగ్ ద్వారా తగ్గిస్తారని చెప్పారు. కౌన్సెలింగ్ అంటే మాటలు చెప్పడమే కదా? ఆ మాటలు మేము కూడా చెపుతున్నాం. అయినా ఆమెలో ఎలాంటి మార్పు రాలేదు. ఇప్పుడు ఆమెకు కౌన్సెలింగ్ చేయిస్తే చాలా? లేక చికిత్స తప్పని సరి అంటారా! తెలుపగలరు.

- రమణి, విజయవాడ

**జవాబు:** అమ్మా చాలా సందర్భాల్లో మాటే మంత్రంలా పని చేస్తుంది. ఆదరణ ఔషధంలా బాధల్ని తగ్గిస్తుంది. అయితే సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు హార్మోను లేదా రసాయనాల అసమతుల్యత ఏర్పడినపుడు చికిత్స చేయాల్సి ఉంటుంది. అంటే మాటలకు తగ్గని రుగ్మతలకు మందులు తప్పనిసరి. ఇక మీ అమ్మగారి విషయానికి వస్తే ఆమె సమస్యకు ఒంటరి తనమే ప్రధాన కారణంగా భావించాల్సి వస్తుంది. మీ నాన్న చనిపోవడం ఆమె తీవ్రస్థాయి కొవిడ్ సమస్యను ఎదుర్కొవడం వల్ల ఆమె ఆలోచనల్లో మార్పులు వచ్చాయి. ఒక విధంగా చెప్పాలంటే ఆమె ప్రతికూల ఆలోచనలతో సతమతమవు తున్నది. దీర్ఘకాలిక సమస్యలు, ఒత్తిళ్ళు సహజం గా మనిషిని కృంగదీస్తాయి. దీనినే డిప్రెషన్ అంటాం. డిప్రెషన్ వల్ల కొందరి లో చనిపోతామన్న భయం, ఆత్మహత్య భావనకలుగుతుంది. సాధారణంగా డిప్రెషన్‌కు గురైన వారు నిద్ర, ఆహారాలకు దూరమవుతుంటారు. ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత కోల్పోతుంటారు. వ్యాకులత, ఆందోళనకు గురవుతుంటారు. ఆసక్తి ఉత్సాహం కోల్పోయి, అలసట, నీరసం, నిస్సత్తువకు గురవుతుంటారు. జ్ఞాపక శక్తి కూడా క్షీణిస్తుంటుం టుంది. బరువు తగ్గడం లేదా పెరగడం జరుగుతుంది. కొందరు అతిగా తినడం, కొందరు సరిగా తినకపోవడం జరుగుతుంటుంది. ఆత్మన్యూనత, అపరాధభావం వ్యక్తపరుస్తుంటారు. దీనికి ప్రతికూల భావాలు, పరిసరాలు కారణం కావచ్చు. అలాగే భౌతిక మార్పులు, రసాయనాల అసమతుల్యత లాంటివి మూలాలుగా మారవచ్చు. ఇలాంటి దశలో వారితో మాట్లాడి వారి బాధలు పంచుకుంటే ఉపశమనం పొందుతారు. మీ సమస్యను అర్థం చేసుకున్నాను అన్న మాట అన్నింటికంటే శక్తివంతంగా పని చేస్తుందని పరిశోధనల్లో తేలింది. వారి భావాలను పంచుకుంటే బాధలనుంచి ఉపశమనం పొందుతారు. అర్థం చేసుకోకుండా అనవసరమైన హితోపదేశాలు, సూచనలు చేస్తే వారిలో విసుగు పెరిగే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి మీరు చెప్పేమాటలకు సైకాజిస్టు చేసే కౌన్సెలింగ్‌కు చాల తేడా ఉంటుంది. కాబట్టి ముందు ఆమెకు కౌన్సెలింగ్ చేయించండి. అలాగే ఆమెకు మంచి వ్యాపకం, అభిరుచులను కల్పించండి. రోజు కొద్దిసేపు నలుగురి మధ్య గడిపే అవకాశం కల్పించండి. సమతుల ఆహారం సమకూర్చండి. కుటుంబ సభ్యులు అందరు కలిసి కబుర్లు చెప్పుకుంటూ భోజనం చేయండి. రోజు ఉదయం, సాయంత్రం కనీసం వాకింగ్ చేసేలా చూడండి. యోగ, ధ్యానం అలవరిస్తే మంచిది. వారంలో ఒక రోజైనా బయటికి తీసుకెళ్లండి. తప్పకుండా ఆమె డిప్రెషన్ నుంచి బయట పడుతుంది. ఇవేవీ పనిచేయకుంటే మాత్రం మందులు వాడండి. మీ అమ్మ విషయంలో ఆదరణే ఔషధం అని గుర్తించండి. ❑



వార్త, విజయవాడ, శుక్రవారం, 27 జనవరి 2023

# ఐసిసి టెస్ట్‌కెప్టెన్ ఆఫ్‌ది ఇయర్‌గా బెన్‌స్టోక్స్



**దుబాయి:** ఐసిసి టెస్ట్‌క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ 2022 అవార్డును ఇంగ్లండ్ టెస్ట్‌కెప్టెన్ బెన్‌స్టోక్స్ గెలిచాడు. 2022లో బెన్‌స్టోక్స్ టెస్టుల్లో ఆల్‌రౌండర్ ప్రదర్శనతో సత్తాచాటాడు. గత ఏడాది 15 టెస్టులు ఆడిన స్టోక్స్ 36.25 సగటుతో 870 పరుగులుచేసాడు. అందులోరెండు సెంచరీలు,నాలుగు అర్ధసెంచరీలున్నాయి. బంతితోనను సత్తాచాటిన స్టోక్స్ 26 వికెట్లుతీసాడు. ఫీల్డర్‌గా పదిక్యాచ్‌లు పట్టాడు. గత ఏడాది ఏప్రిల్‌లోజోరూట్‌నుంచి ఇంగ్లండ్ టెస్టుకెప్టెన్ పగ్గాలు అందుకున్న స్టోక్స్ సుదీర్ఘఫార్మట్‌పట్ల ఆలోచన ధోరణినే మార్చేశాడు. ఇప్పటివరకూ స్టోక్స్ 10 టెస్టుల్లో ఇంగ్లండ్‌కు నాయకత్వం వహించగా తొమ్మిది మ్యాచ్‌ల్లో ఆజట్టు గెలుపొందింది. ఆతడి సారథ్యంలోనే ఇంగ్లండ్‌జట్టు తొలిసారిగా పాకిస్థాన్ గడ్డపై టెస్టుసిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేసింది. దీనితో ఐసిసి టెస్ట్‌టీమ్ ఆఫది ఇయర్‌కు సైతం ఆతడినే కెప్టెన్‌గా ఎంపికచేసారు. కెప్టెన్‌గా బెన్‌స్టోక్స్ నియామకానికిముందు ఇంగ్లండ్ చివరి 17 టెస్టుల్లోకేవలం ఒక్క టెస్ట్‌లోనే గెలిచింది. వరుసగా 4 టెస్టుసిరీస్‌ల్లోను ఓటమి చవిచూసింది.



# ఓపెనర్లుగా మళ్లీ ఆ ఇద్దరే!

## నేటినుంచి కివీస్‌తో భారత్ టి20 సిరీస్

**ముంబయి:** కివీస్‌తో వన్డేసిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేసిన టీమిండియా ఇపుడు టి20 సిరీస్‌కు సిద్ధం అవుతోంది. హార్ధిక్ పాండ్యా నేతృత్వంలోని యంగ్ ఇండియా న్యూజిలాండ్‌కు సవాల్ విసురుతోంది. ఈ సిరీస్‌కు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్, షమీ, సిరాజ్ వంటి స్టార్లు అందుబాటులోలేరు. వారికి విశ్రాంతినిచ్చి యువకులను బిసిసిఐ ప్రోత్సహిస్తోంది. కివీస్‌తో టి20 సిరీస్‌కుముందు టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బతగిలింది. యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ గాయంతో జట్టుకు దూరం అయ్యాడు. హైదరాబాద్, మహారాష్ట్ర జట్లమధ్య రంజీమ్యాచ్ సందర్భంగా ఆతని మణికట్టుకు గాయంతో వైదొలిగాడు. ఈ ఏడాది మొదట్లో లంకతో జరిగిన టి20 సిరీస్‌లో గిల్, ఇషాన్‌కిషన్‌లు ఇద్దరూ ఓపెనర్లుగా బరిలోకి వచ్చారు. మరోసారి ఈ ఇద్దరే టీమిండియా ఓపెనర్లుగా బరిలోకి వస్తారని అంచనా. వన్డేల్లో పరుగులవరద పారిస్తున్న గిల్‌ధనాధన్‌ఫార్మాట్‌లో మాత్రం తడబడుతున్నాడు. ఒకవేళ గిల్‌బదులు వేరే ప్రయత్నామ్నాయం వెదికితే పృథ్వీషా ఓపెనర్‌గా బరిలోకి వస్తాడు. లేందంటే బెంచ్‌కేపరిమితం అవుతాడు. మూడోస్థానంలో రాహుల్‌త్రిపాఠి ఆడనున్నాడు.

శ్రీలంకతో మూడో టి20లో త్రిపాఠి మెరుపులు మెరిపించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆతనికి మరో అవకాశం ఇవ్వనున్నారు. నాలుగోస్థానంలో టి20 నెంబర్‌వన్ బ్యాటర్‌సూర్య బరిలోకి దిగుతున్నాడు. వన్డేల్లో తుస్సుమనిపిస్తున్న సూర్యకు టి20ల్లో తిరుగులేదు. తనకు ఇష్టమైన ఫార్మాట్‌లోమరోసారి చెలరేగాలని భావిస్తున్నాడు. ఆల్‌రౌండర్లుగా హార్ధిక్ పాండ్యా, దీపక్ హుడా బరిలోకి వస్తారు. శ్రీలంకతో సిరీస్‌లో ఈ ఇద్దరూ లోయర్ ఆర్డర్‌లో అదరగొట్టారు. హార్ధిక్ సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. కెప్టెన్‌గా ఆతనడిపై అదనపు బాధ్యతలు ఉన్న నేపథ్యంలో ఆటు బంతి ఇటు బ్యాట్‌తోరాణించాలి. ఇక దీపక్‌హుడా సైతం బ్యాట్, బాల్‌రెండింటా రాణించాలి. పృథ్వీషా జట్టులోకివస్తే మరో ఆల్‌రౌండర్ వాషింగ్టన్‌సుందర్ బెంచ్‌కే పరిమితం.లేదంటే ఛాన్స్ వస్తుంది. బౌలింగ్ విభాగంలో కుర్రాళ్లకు మరోసారి పరీక్ష. బుమ్రా, సిరీజ్, షమీ, బువీ వంటిసీనియర్లు లేకపోవడంతో అర్షదీప్‌సింగ్, ఉమ్రాన్ మాలిక్, శివమ్ మావిలు పేస్‌బౌలింగ్ బాధ్యతలు మోస్తారు. ఈముగ్గురూ వికెట్లు తీస్తున్నా పరుగులు ఎక్కువ ఇస్తున్నారు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ తుది జట్టులో చోటు దక్కించుకుంటాడు.కివీస్‌తో వన్డేల్లోకుల్దీప్ అదరగొట్టాడు. టీమిండియా తుదిజట్టులో ఇషాన్ కిషన్, గిల్/పృథ్వీషా, రాహుల్‌త్రిపాఠి, సూర్యకుమార్‌యాదవ్, దీపక్‌హుడా, హార్ధిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, శివమ్‌మావి, కుల్దీప్‌యాదవ్, అర్షదీప్‌సింగ్; ఉమ్రాన్‌మాలిక్‌లుంటారని అంచనా.

# జడేజా కమింగ్ బ్యాక్!




**అహ్మదాబాద్:** మోకాలి గాయం కారణంగా ఆసియాకప్ మధ్యలోనే వైదొలిగిన భారత ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా తిరిగిక్రికెట్‌లో ఆడుగుపెట్టాడు. రంజీట్రోఫీలో భాగంగాతమిళనాడుతో జరుగుతున్న మ్యాచ్‌లో సౌరాష్ట్ర తరపున బరిలోకి దిగిన జడేజా సత్తాచాటాడు. చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియంలోజరుగుతున్న మ్యాచ్‌లో 17.1 ఓవర్లలో 53 పరుగులిచ్చి ఏడువికెట్లుతీసాడు. దీనితో జడేజా ఈజ్‌బ్యాక్ అని అభిమానులు చెపుతున్నారు. సెప్టెంబరుతర్వాత తొలిసారి క్రికెట్‌లోకి వచ్చి, జడేజా తమిళనాడుతోజరుగుతున్న రంజీమ్యాచ్‌మొదటి ఇన్నింగ్స్‌లోపెద్ద ప్రభావం ఇవ్వలేదు. 24 ఓవర్లుబౌలింగ్‌చేసి 48 పరుగులిచ్చిన జడేజా ఒక్క వికెట్‌నే తీసాడు.

సౌరాష్ట్ర బౌలర్లలోయువరాజ్ సింహ్ దోదియా నాలుగువికెట్లు, ధర్మేంద్రసింహ్ జడేజా మూడు వికెట్లుతీస్తే చిరాగ్‌జానీ రెండు వికెట్లుతీసాడు. తమిళనాడు బ్యాటర్లలో ముగ్గురు అర్ధసెంచరీలుచేయడంతో ఆజట్టు 324 పరుగులకు ఆలౌట్ అయింది. బదులుగా సౌరాష్ట్ర 192 పరుగులకే కుప్పకూలింది. చిరాగ్‌జానీ 49 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలవగా నాలుగునెలల తర్వాత బ్యాట్‌పట్టిన జడేజా 15 పరుగులుమాత్రమేచేసి ఔట్ అయ్యాడు.

బౌలింగ్ బ్యాటింగ్‌లోను జడేజా విఫలం కావడంతో గవాస్కర్‌ట్రోఫీఆడటం కష్టమేనని అందరూ భావించారు. రెండో ఇన్నింగ్స్‌లో జడేజా దుమ్ముదులిపాడు. ధర్మేంద్రసింహ్ జడేజాతో కలిసి తమిళనాడును 133 పరుగులకే కుప్పలకూల్చాడు. దీనితో బిసిసిఐని జడేజా మెప్పించాడనే చెప్పాలి. 266 పరుగుల లక్ష్యఛేదనలో జడేజా చెలరేగి తన జట్టును గెలిపిస్తే సౌరాష్ట్ర ఫ్యాన్స్‌తోపాటు టీమిండియా అభిమానులుకూడా ఫుల్‌ఖుషీ అవుతారనడంలో సందేహంలేదు.

# మణికట్టునొప్పితో కివీస్ టి20కి రుతురాజ్ ఔట్



**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో టి20 సిరీస్‌కు ఎంపికైన రుతురాజ్ సిరీస్ ప్రారంభానికి ముందే దూరం అవుతున్నాడు. మణికట్టునొప్పితో రుతురాజ్ ఔట్ అయినట్లు తేలింది. వన్డే సిరీస్‌కుముందు శ్రేయస్ అయ్యర్ గాయపడగా తాజాగా ఈజాబితాలో రుతురాజ్‌గైక్వాడ్ నిలిచాడు. కివీస్‌తో టి20కి ఎంపికైన రుతురాజ్ నొప్పికారణంగా వైదొలిగాడు. ఈ విషయం బిసిసిఐ అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. శుక్రవారం రాంచీ వేదికగా న్యూజిలాండ్ భారత్‌మధ్య తొలి టి20 జరగనున్న సంగతి తెలిసిందే. మహారాష్ట్ర హైదరాబాద్ జట్లమధ్య జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ఆడిన తర్వాత తన మణికట్టు నొప్పిగా ఉన్న అంశాన్ని రుతురాజ్ బిసిసిఐ దృష్టికతెచ్చాడు. దీనితో ఆతడు బెంగళూరులోని నేషనల్‌క్రికెట్ అకాడమీలో రీహాబిలిటేషన్‌కు వెళ్లనున్నాడు. మణికట్టుసమస్య రుతురాజ్‌కు కొత్తేమీ కాదు. కుడిచేతి మణికట్టు సమస్యలతోనే గత ఏడాది శ్రీలంకతో టి20 సిరీస్‌కు దూరంగా ఉన్నాడు. రుతురాజ్‌ఫిట్‌నెస్ కాపాడులేకపోతున్నాడని బిసిసిఐ అసంతృప్తితో ఉంది. కివీస్‌తో జరిగిన వన్డేసిరీస్‌ను 3/0 తేడాతో క్లీన్‌స్వీప్‌చేసిన భారత్‌ఐసిసి వన్డేర్యాంకింగ్‌లో అగ్రస్థానానికి చేరింది. కానీ వన్డేసిరీస్‌ప్రారంభానికిముందే శ్రేయస్ వెన్నుగాయంతో సిరీస్‌నుంచి తప్పుకున్నాడు. గతసెప్టెంబరులో గాయపడిన ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా ఇటీవలే కోలుకున్నాడు. రంజీట్రోఫీలో సౌరాష్ట్ర తరపున ఆడుతున్నాడు. ఫిబ్రవరి ఒకటిన జడేజా ఫిట్‌నెస్ రిపోర్టును ఎన్‌సిఎ బిసిసిఐకి నివేదిస్తుంది. వాటి ఆధారంగానే బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో ఆడించేవిషయమై బోర్డునిర్ణయిస్తుంది.

# ఐసిసి మెన్స్‌క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా బాబర్‌ఆజమ్



**కరాచి:** పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ జాక్‌పాట్‌కొట్టాడు. ఐసిసి వన్డేక్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికైన బాబర్ ఐసిసి మెన్స్ క్రికెటర్ ఆఫది ఇయర్‌గాకూడా వచ్చాడు. 2022కిగాను సర్‌గ్యారీఫీల్డ్‌సోబర్స్ ట్రోఫీని సొంతంచేసుకున్నాడు. గత ఏడాది 44 మ్యాచ్‌లు ఆడిన బాబర్ 54.12సగటుతో2598 పరుగులు చేసాడు. 2022లో బాబర్ ఎనిమిది సెంచరీలు 15 అర్ధశతకాలు చేయడం విశేషం. బాబర్ ఆజమ్ వన్డేక్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికకావడం వరుసగా ఇదిరెండోసారి కావడం విశేషం. ఇంతకుముందు విరాట్‌కోహ్లీమాత్రమే వరుసగా రెండేళ్లపాటు వన్డేక్రికెటర్‌ఆఫ్‌ది ఇయర్‌గా వచ్చాడు. గత ఏడాది అన్ని ఫార్మాట్లలోను కలిపి రెండువేలకుపైగా పరుగులుచేసిన ఏకైక ఆటగాడు బాబర్. చ2022లో 9 వన్డేలు ఆడిన బాబర్ 84.87 స్ట్రైక్‌రేట్‌తో 679 పరుగులుచేసాడు.

2021 జులైనుంచి ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో బాబర్ అగ్రస్థానంలోకొనసాగుతున్నాడు. ఇటీవలే పురుషుల వన్డేజట్టు 2022ను ప్రకటించిన ఐసిసి బాబర్ ఆజమ్‌ను కెప్టెన్‌గా నియమించింది. టి20 ఫార్మాట్‌లో బాబర్ పాక్‌ను ఫైనల్స్‌కు చేర్చాడు. ఫైనల్‌లో ఇంగ్లండ్‌చేతిలో ఓడిన పాక్‌రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఆసియాకప్, టి20 వరల్డ్‌కప్‌ల్లోమాత్రం బాబర్ తన బ్యాట్‌సత్తా చూపించలేకపోయాడు.

# ఏప్రిల్ ఒకటిన ఐపిఎల్ షురూ!




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 ప్రారంభించేందుకు బిసిసిఐ షెడ్యూలుకు తుదిమెరుగులుపెడుతోంది. ఏప్రిల్ ఒకటవ తేదీ లీగ్‌ప్రారంభం అవుతుందన్న అంచనాలున్నాయి. అలాగేమే 28వతేదీ ఆదివారం ఫైనల్‌జరిగే ఛాన్స్ ఉందని చెపుతున్నారు. జూన్ 8న ఓవల్ వేదికగా వరల్డ్ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్ ప్రారంభం కానుండటంతో ఐపిఎల్ ఫైనల్ తేదీని బిసిసిఐ ఓవారంముందుకు జరిపింది. ఐపిఎల్‌ను 74 రోజులపాటునిర్వహించాలని బోర్డుభావించింది. కానీ మెగా లీగ్‌ప్రారంభానికి ముందు మార్చి 22వరకూ ఆస్ట్రేలియాతో నాలుగుటెస్టులుమూడు వన్డేలసిరీస్‌లో భారత్ తలపడుతుంది. దీనితో చివరకు 58 రోజులపాటు ఐపిఎల్‌నిర్వహించాలని బిసిసిఐభావిస్తోంది. ఫిబ్రవరి తొలివారంలో ఐపిఎల్ షెడ్యూలును బిసిసిఐ అధికారికంగాప్రకటించనుంది. ఐపిఎల్ షెడ్యూలుతుది దశచర్చలు కొనసాగుతున్నాయి. వచ్చేనెలతొలివారంలో విడుదలవుతుందని అంచనా. మహిళల ఐపిఎల్ జట్లను ఫైనలైజ్‌చేసాక ఐపిఎల్ కార్యవర్గం భేటీ అవుతుంది. ఈ భేటీలో ఐపిఎల్ షెడ్యూలు ఖరారుచేస్తారు. జూన్‌రెండో వారంలో డబ్ల్యుటిసి ఫైనల్ ఉండటంతో మేనెలాఖరులో ఐపిఎల్‌ను ముగించాలనుకుంటున్నామని లీగ్‌ను ఏప్రిల్‌ఒకటిన ప్రారంభించే యోచనలో ఉన్నట్లు బిసిసిఐ సీనియర్ అధికారి తెలిపారు.

# పట్టణ ప్రజల్లోనే ఎక్కువ టర్మ్ పాలసీలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** టర్మ్ ఇన్సూరెన్స్ విషయంలో మెట్రోలతో పోలిస్తే ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లోని ప్రజలు వివేకాన్ని ప్రదర్శిస్తున్నారు. జైపూర్, పాట్నా, పుణె తదితర పట్టణాల్లో ఎక్కువ మంది ప్రజలు అచ్చమైన బీమా ఉత్పత్తిగా పరిగణించే టర్మ్ ప్లాన్లను తీసుకుంటున్నట్లు మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ నిర్వహించిన 'ఇండియా ప్రొటెక్షన్ క్వొటెంట్ సర్వే'లో తెలిసింది. ఇక్కడ ఏజెంట్ల ద్వారా టర్మ్ ప్లాన్లను ఎక్కువ మంది తీసుకుంటుంటే, అదే సమయంలో ఆన్‌లైన్ ఛానళ్లపైనా గణనీయమైన సంఖ్యలో కొనుగోలు చేస్తున్నట్లు ఈ సర్వే నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా 25 పట్టణాల్లో 3,500 మంది ప్రజల అభిప్రాయాలను ఈ సర్వే కోసం పరిగణనలోకి తీసుకున్నారు. జీవిత బీమా ఉత్పత్తుల పట్ల




విజ్ఞానం పట్టణ ప్రజల్లో 2019లో 39గా ఉంటే, అది తాజా సర్వేలో 57కు పెరిగింది. జీవిత బీమా ఉత్పత్తులను కలిగి ఉన్న వారిలోనూ 8 శాతం వృద్ధి కనిపించింది. 73 శాతానికి చేరింది. టర్మ్ ఇన్సూరెన్స్ విలువను అర్థం చేసుకోవడం మొదలైందని, మరింత మందికి దీన్ని చేరువ చేసేందుకు జీవిత బీమా పరిశ్రమ కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

# నష్టాల కట్టడిపై రంగంలోకి అదానీ

**వాషింగ్టన్, జనవరి 26:** అమెరికా రీసెర్చ్ సంస్థ హిండర్ బర్గ్ అదానీ గ్రూప్ కంపెనీలపై సంచలన రిపోర్ట్ విడుదల చేసిన విషయం విదితమే. ఇది భారత స్టాక్ మార్కెట్లో పెద్ద కుదుపుకు కారణమైంది. దీనివల్ల అదానీ గ్రూప్‌లోని 10కంపెనీలు దాదాపు 5.5 బిలియన్ డాలర్ల విలువను కోల్పోయాయి. తమను సంప్రది వాస్తవాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా అమెరికా సంస్థ రిపోర్టు విడుదల చేసిందని అదానీ గ్రూప్ వెల్లడించింది. ఎలాంటి ఆధారాలు లేని



తప్పుడు ఆరోపణలను వక్రీకరిస్తూ, దురద్దేశంతో ఇచ్చిన రిపోర్టుగా కంపెనీదీనిని కొట్టిపాడేసింది. కంపెనీ తీసుకొస్తున్న రూ.20 వేల కోట్ల ఎఫ్‌పిఒను టార్గెట్ చేసి ఈ రిపోర్ట్ రిలీజ్ చేసినట్లు గ్రూప్ పేర్కొంది. అదానీ షేర్ల పతనం నుంచి హిండెన్‌బర్గ్ ప్రయోజనం పొందుతుందని అదానీ గ్రూప్ ఆరోపించింది. అందుకే ఈ రీసెర్చ్ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ముందుకు సాగుతోంది. దేశీయ మార్కెట్లలో అస్థిరతను సృష్టించి షార్ట్ సెల్ చేయడం ద్వారా హిండెన్‌బర్గ్ లాభపడుతుందని అదానీ గ్రూప్ హెడ్- లీగల్ జతిన్ జలంధ్వాలా ఒకప్రకటనలో పేర్కొన్నారు. అందుకే దీనిపై చట్టపరమైన చర్యలను పరిశీలిస్తున్నట్లు గ్రూప్ పేర్కొంది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తన గేమ్ స్టార్ట్ చేసినట్లు కనిపిస్తోంది. సీజన్డ్ షార్ట్ సెల్లర్ భారత వ్యాపార దిగ్గజాల్లో ఒకటైన అదానీ గ్రూప్ కంపెనీ షేర్లను టార్గెట్ చేసింది. దీనివల్ల మొదటిరోజు అంటే జనవరి 25న అదానీగ్రూప్ కంపెనీలు 1-8శాతం మధ్య నష్టపోయాయి. అమెరికా మార్కెట్లలో కూడా ఇలాంటివి చోటు చేసుకుంటూనే ఉంటాయి. ఫోరెన్సిక్ షార్ట్ సెల్లర్లు అన్ని వేళలా సరైనవారు కాదు. ఇంత భారీగా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అదానీ గ్రూప్‌కు చెందిన అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రూప్ ఎనర్జీ, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదానీ పవర్, అదానీ విల్మార్ షేర్లు భారీగా నష్టపోయాయి. ఈ క్రమంలో మొత్తం గ్రూప్ కంపెనీలు దాదాపు రూ.97 వేల కోట్లు కోల్పోయాయి.

# ఎస్‌ఎపిలోనూ ఉద్యోగుల కోత

**వాషింగ్టన్, జనవరి 26:** భారీ లేఆఫ్‌లతో ప్రపంచ వ్యాప్తంగా ఐటి ఉద్యోగులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్ సహా ఎన్నో టెక్ దిగ్గజాలు భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించాయి. ఆర్థిక మాంద్యం ముందు కొస్తున్న తరుణంలో కఠిన నిర్ణయాలను అమలు చేస్తున్నాయి. తాజాగా ఈ జాబితాలో జర్మన్ సాఫ్ట్‌వేర్ దిగ్గజం ఎస్‌ఎపి కూడా చేరింది.




ఈ యేడాది 3వేల వరకు ఉద్యోగులను తొలగించనున్నామని గురువారం ఆ సంస్థ ప్రకటించింది. కోర్ బిజినెస్ ఏరియాను బలోపేతం చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పింది. ఎస్‌ఎపి తీసుకున్న ఈ నిర్ణయంతో కంపెనీలో పనిచేస్తున్న 2.5శాతం ఉద్యోగులపై ప్రభావం పడనుంది. ఎస్‌ఎపిలో ప్రపంచవ్యాప్తంగా 1,20,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.

# ఒకినావా రూ.220 కోట్ల పెట్టుబడి

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీలో ఉన్న ఒకినావా ఆటో టెక్ కొత్త మోడళ్లు, పవర్‌ట్రైన్ అభివృద్ధికి 220 కోట్ల రూపాయల పెట్టుబడి చేయనున్నట్లు ప్రకటించింది. ఇటలీలో నెల కొల్పిన పరిశోధన, అభివృద్ధి కేంద్రంలో నూతన మోడళ్లను రూపకల్పన చేయనున్నట్లు ప్రకటించింది. జెవి భాగస్వామి అయిన టాసిటాతో కలిసి ఈ ఆర్‌అండ్‌డి ఫెసిలిటీని కంపెనీ ఏర్పాటు చేసింది. ఇటలీ కేంద్రం నుంచి రూపుదిద్దుకున్న తొలి ఎలక్ట్రిక్ క్రూజర్ మోటార్ సైకిల్ ఈ యేడాదే భారత్‌లో అడుగుపెట్టనుంది. అంతర్జాతీయంగా అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను భారత్‌కు తీసుకువచ్చేందుకే ఆర్‌అండ్‌డి సెంటల్ స్థాపించినట్లు తెలిపింది. గడచిన అయిదేళ్లలో 500 కోట్ల రూపాయల పెట్టుబడి చేసినట్లు ఒకినావా ఎండి జితేందర్ శర్మ వెల్లడించారు. తదుపరితరం పవర్‌ట్రైన్‌ను ఇటలీ కేంద్రంలో అభివృద్ధి చేస్తామన్నారు.



# అంచనాలను మించిన టెస్లా లాభం

**డెట్రాయిట్, జనవరి 26:** కార్ల తయారీ సంస్థ టెస్లా డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రికార్డు స్థాయి ఆదాయాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలంతో పోలిస్తే లాభాల్లో 59శాతం వృద్ధి నమోదైంది. ఇతర వాహన తయారీ కంపెనీలతో పోలిస్తే ఈ యేడాది టెస్లాకు సాఫ్ట్‌వేర్ సంబంధిత అదనపు ఆదాయాల కారణంగా భవిష్యత్తులో లాభాలు భారీగా ఉంటాయని అంచనా వేసింది. వార్షిక ప్రాతిపదికన డిసెంబరు త్రైమాసికంలో లాభాలు 59శాతం పెరిగి 3.69బిలియన్ డాలర్లకు చేరాయి. ఒక్కో షేరుపై 1.19 డాలర్ల లాభం వచ్చినట్లు కంపెనీ తెలిసింది. సమీక్షా త్రైమాసికంలో ఆదాయం 24.32 బిలియన్ డాలర్లకు చేరినట్లు కంపెనీ పేర్కొంది. త్రైమాసిక ఫలితాలు అంచనాలను మించాయని వెల్లడించింది. కంపెనీ ఆటోమెటివ్ విభాగం స్థూల లాభాలు మాత్రం 30.6శాతం నుంచి 25.9 శాతానికి తగ్గినట్లు టెస్లా వెల్లడించింది. ప్లాంట్ల మూసివేత, విడిభాగాల సరఫరాలో సమస్యల వంటి సవాళ్లు ఎదురైన త్రైమాసికానికి సంబంధించిన ఫలితాలను ప్రకటిస్తున్నట్లు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ వ్యాఖ్యానించారు. అతిపెద్ద మార్కెట్లయిన అమెరికా, చైనాలో టెస్లా కొన్ని మోడళ్ల ధరలను 20 శాతానికిపైగా తగ్గించింది. గిరాకీ తగ్గడం వల్లే ఈ నిర్ణయం తీసుకుందన్న అంచనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో త్రైమాసిక ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అంచనాలకు భిన్నంగా టెస్లా మెరుగైన




ఫలితాలను ప్రకటించడం ఇన్వెస్టర్లకు ఊరటనిచ్చింది. గత త్రైమాసికంలో 4 లక్షల మంది వినియోగదారులకు పూర్తిస్థాయి సెల్ఫ్ డ్రైవింగ్ సాఫ్ట్‌వేర్‌ను అందించామని టెస్లా పేర్కొంది. ఫలితంగా డిసెంబరు త్రైమాసికంలో 324మిలియన్ డాలర్ల ఆదాయం వచ్చినట్లు తెలిపింది. ఈ యేడాది 18లక్షల వాహనాలను ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపింది. మరోవైపు ఆర్థిక అస్థిర పరిస్థితుల నేపథ్యంలో వ్యయ నియంత్రణ ప్రణాళికను మరింత వేగంగా అమలుచేసేందుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించింది.

# వాణిజ్యం

## 4వేల ఐబిఎం ఉద్యోగులు ఇంటికి..

**వాషింగ్టన్, జనవరి 26:** పురాతన యుఎస్ టెక్ దిగ్గజం ఐబిఎం కంపెనీ వార్షిక నగదు లక్ష్యాలను చేరుకోవడంలో ఫెయిల్ అయింది. తాజాగా నాలుగో త్రైమాసికంలో కంపెనీ ఫలితాలు తారుమారు కావడంతో ఐబిఎం కార్పొరేషన్ సంచలన నిర్ణయం తీసుకుంది. లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైన కంపెనీ 3,900 తొలగింపులను ప్రకటించింది. క్లయింట్-ఫేసింగ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం నియామకానికి కట్టుబడి ఉన్నట్లు కంపెనీ



చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జేమ్స్ కవనాగ్ వెల్లడించారు. కంపెనీ ప్రకటన తర్వాత స్టాక్ కూడా దాదాపు రెండు శాతం మేర నష్టపోయింది. తొలగింపుల వల్ల జనవరి-మార్చి త్రైమాసికంలో సుమారు 300 మిలియన్ డాలర్ల అదనపు ఖర్చులు వస్తాయని కంపెనీ భావిస్తోంది. వాట్సన్ హెల్త్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ కింద్రిల్ వ్యాపారాన్ని విక్రయిస్తున్నట్లు వెల్లడించింది. ఇన్వెస్టర్లు కూడా కంపెనీ ఖర్చులను భారీగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని ఆశిస్తున్నారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. బిగ్ టెక్ నుంచి వాల్‌స్ట్రీట్ బ్యాంకింగ్ మేజర్ల వరకు అమెరికా కంపెనీల రథసారథులు మాంద్యంలో మెరుగ్గా ముందుకు సాగాలని చూస్తున్నారు. కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ సేవలపై మరింత జాగ్రత్తగా ఖర్చు చేయడం కూడా పెరిగింది. ఇలాంటి కారణాలతో టెక్ దిగ్గజం ఐబిఎం సాఫ్ట్‌వేర్, కన్సల్టింగ్ వ్యాపారంలో వృద్ధి నాలుగో త్రైమాసికంలో మందగించింది. అయితే క్లౌడ్ సర్వీసెస్ సెగ్మెంట్‌లో ఐబిఎం గతేడాది కంటే రెండు రెట్లు ఎక్కువ బిజినెస్ చేస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.